



# వృదయం







హైదరాబాద్ | మంగళవారం, డిసెంబర్ 9, 2025 | CIRCULATED SINCE 25 YEARS TELUGU DAILY Estd. 1999 | సంపుటి : 26 | సంచిక : 273 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal www.voodayam.com Followus on Social Media: /voodayam


## ఇది తెలంగాణ ప్రజాపత్రం

### క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి కథ

- త్రీ ట్రిలియన్ సంఖ్య కాదు... తెలంగాణ రూపాన్ని మార్చే శక్తి
- 2047 కు నెట్ జీరో మా లక్ష్యం
- ఆతిథ్యంతోనే తెలంగాణకు గుర్తింపు
- గ్లోబల్ సమ్మిట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

తెలంగాణ విజన్ డాక్యుమెంట్ అనేది మూసివేసిన గదుల్లో రాసిన పత్రం కాదు, ప్రముఖుల సలహాలు, నిపుణుల చర్చలు, పౌరుల అభిప్రాయాలతో కింది నుంచి పైకి వచ్చిన ప్రజాస్వామ్య ప్రక్రియ, అందుకే ఇది ప్రభుత్వపు పత్రం మాత్రమే కాదు,ఇది తెలంగాణ ప్రజల పత్రం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా ఉందనీ, 2047 నాటికి నెట్ జీరో సాధించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధి, పర్యావరణం ఒకదానికొకటి విరుద్ధం కాదు, ఇకపై ఇవి పరస్పర సహకారాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్ పేటలో సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో డిప్యూటీ సీఎం ప్రసంగిస్తూ.. తెలంగాణ రాష్ట్రం గురించి చర్చ వచ్చినప్పుడు చాలా విషయాలు చెబుతారు, కానీ ముఖ్యంగా మేము అతిథులను ఎలా గౌరవిస్తామన్నదే మా అసలు మిగతా 12లో...



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

తెలంగాణను అన్ని రంగాల్లో సమున్నతంగా అభివృద్ధి చెందించేందుకు వీలుగా విజన్ డాక్యుమెంట్ -2047ను రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అనేక సవాళ్లు, అప్పులు, రుణ భారాలున్న ప్రస్తుత తరుణంలో ఆ డాక్యుమెంట్‌లోని లక్ష్యాలను సాధించటం కష్టంతో కూడుకున్న పని అయినా.. అసాధ్యమైతే కాదని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రైజింగ్ అనేది ఒక నిరంతర ప్రక్రియని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకుంటామని తెలిపారు. తమ ప్రభుత్వంతో కలిసి రావాలని ఈ సందర్భంగా సీఎం పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో తెలంగాణను నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం చైనాలోని గ్వాంగ్‌డాంగ్ తరహా నమూనాను అనుసరిస్తామని వెల్లడించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్ పేటలో రెండురోజులపాటు నిర్వహించతలపెట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు స్వాగతోపన్యాసం చేసిన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ... దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారని గుర్తు చేశారు. అదే తరహాలో తాము కూడా తెలంగాణ భవిష్యత్తు... మిగతా 12లో...

# గ్లోబల్ ఫ్యూచర్ తెలంగాణ

## మా విజన్ కష్టమే.. కానీ అసాధ్యమైతే కాదు

**తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- మీ సహకారం అవసరం.. మాతో కలిసి రండి
- సేవ, తయారీ, వ్యవసాయ రంగాల్లో సమున్నత అభివృద్ధే లక్ష్యం
- ఇందుకోసం చైనాలోని గ్వాంగ్‌డాంగ్ నమూనాను అనుసరిస్తాం
- ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





### తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యం

- రాష్ట్ర పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యం
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- గ్లోబల్ సమ్మిట్‌లో పర్యాటక శాఖ స్టాల్ ప్రారంభించిన మంత్రి

### వికసిత్ భారత్ దిశగా తెలంగాణ అడుగులు



- నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది
- మహిళా రైతులను, సంఘాలను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నాం
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరణ

### కేంద్రం పారదర్శకత వల్లే పెట్టుబడులు



- భారీగా పెరిగిన విదేశీ పెట్టుబడులు
- సెల్‌ఫోన్ల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం రెండో స్థానం
- గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్‌గా భారత్
- కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి






## ఎకానమీ క్లాస్ టికెట్ల ధరలపై పరిమితి

- ప్రయాణికులకు ఊరట
- ఎయిర్ ఇండియా

**వుదయం, ఢిల్లీ :**



'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా నేటినుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా నేడు పోస్టు చేసింది.''డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం'' అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.

## నేను భూమి పుత్రుడను అని చెప్పే వందేమాతరం

**భారతీయుల శక్తిని తెలియజేసిన గేయం.. వందేమాతరం: మోడీ**

**వుదయం, ఢిల్లీ :**

దిల్లీ: 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆ గేయంపై ప్రత్యేక చర్చకు పార్లమెంట్ వేదికైంది. లోక్‌సభలో సోమవారం ప్రధాని మోదీ ఆ చర్చను ప్రారంభించారు. మొత్తంగా ఈ చర్చ కోసం దిగువ సభలో 10 గంటల సమయాన్ని కేటాయించారు. విపక్ష కాంగ్రెస్ తరఫున 'వందేమాతరం' పై లోక్‌సభలో పార్టీ ఉప నేత గౌరవ్ గొగొయ్, ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా తదితరులు మాట్లాడనున్నారు. ఈసందర్భంగా ప్రధాని మోదీ చర్చను ప్రారంభిస్తూ.. ''వందేమాతరం 150వ చారిత్రక ఘట్టానికి మనం సాక్షులుగా నిలిచాం. ఈ చర్చ సభ నిబద్ధతను తెలియజేయడంతో పాటు.. మనం సద్వినియోగం చేసుకొంటే భావితరాలకు కూడా ఉపయోగపడుతుందని చెబుతోంది. దేశం సర్దార్ పటేల్, బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను జరుపుకొంటోంది. వందేమాతరం రాసిన వేళ భారత్ బానిసత్వంలో ఉంది. దానికి 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారు. ఏ వందేమాతరం భారత్‌కు స్వేచ్ఛావాయువులు ఇచ్చేందుకు ఉపయోగపడిందో.. దాని 100 ఏళ్ల సమయంలో చీకటికాలం నడిచింది. 1947లో ఇదే గేయం మనకు స్వాతంత్ర్యం ఇప్పించింది. ఈ చర్చలో అధికార, ప్రతిపక్షాలు లేవు. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో దీన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదు. వేదకాలం నుంచి ఈ భూమి నా తల్లి, నేను భూమి పుత్రుడను అని చెబుతుంది. కొన్నాళ్లక్రితం వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలు మొదలైన సమయంలో నేను మాట్లాడుతూ వేల ఏళ్ల సంస్కృతి, స్వాతంత్ర్యం ప్రతిబింబించిందన్నాను. బ్రిటిష్ వారు భారతీయుల్లో ఆత్మన్యూనత నింపేశారని పేర్కొన్నారు.



### గ్రామకంఠ భూములను ప్రైవేటీకరించొద్దు

- తక్షణమే లీజు ఒప్పందాన్ని రద్దు చేయాలి
- సీపీఐ (ఎం) డిమాండ్

12

### డాక్టర్ వీఎన్వీకే శాస్త్రి మరణం గిరిజనోద్యమానికి తీరనిలోటు

తెలంగాణ గిరిజన సంఘం నివాళి

12

### గురుకుల ఉపాధ్యాయులను మనుషులుగా గుర్తించాలి


- సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి
- టీఎస్‌యూటీఎఫ్

12

# అపర శ్రీ శుకుడు రాజన్న శాస్త్రి

కోటి రతనాల వీణ తెలంగాణ లోని కరీంనగర్ జిల్లా గోదావరి తీరం శ్రీలక్ష్మీనర సింహ దివ్య పుణ్యక్షేత్రం. ధర్మపురిలో వేద పురాణ జ్యోతిష, సంగీత, సాహిత్య కళా రంగాలకు చెందిన పండితులు, విద్వాంసులు, ఆధ్యాత్మిక వేత్తలు జన్మించి అఖండ కీర్తి ప్రతిష్టలు గడించారు. జీవితాంతం భాగవత చింతన తోనే గడుపుతూ 5 దశాబ్దాలుగా పలు వేదికలపై అద్భుత ప్రవచనాలు చేసిన మహాను భావుడు, కర్మ యోగి గుండి రాజన్న శాస్త్రి. ఆబాల గోపాలాన్ని పరవశింపజేసే శాస్త్రి ప్రవ చనాలకు దేశవిదేశీయులు సైతం అభిమాను లయ్యారు. అపరశుక, వాల్మీకి, వ్యాసునిగా ప్రసిద్ధిగాంచిన ఆయన పాలరాతి విగ్రహాన్ని ధర్మపురిలో నెలకొల్పారంటే శాస్త్రి గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

గుండి లక్ష్మీనరసింహ ఘనాపాటీ, లక్ష్మీ నర్సమ్మ దంపతులకు 9,12.1898లో జన్మించిన శాస్త్రి గుండి పాపయ్యశర్మకు దత్త పుత్రుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో ప్రాథమిక విద్య, సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం వొఝుల హన్మంతయ్య సిద్ధాంతి వద్ద లీలావతి గణితం, లౌకిక విద్యలు, తండ్రి వద్ద వేదాధ్య యనం మంథెన గట్టు కృష్ణమూర్తి వద్ద వేదాంగాలు, ఉపనిషత్తులు, ప్రస్తాన త్రయం, శాస్త్రాధ్యయనం, ఇతిహాస పురాణాదులలో శిక్షణ పొందారు. భార్య పేరు గుండమ్మ, ఆయనకు నలుగురు కుమారులు ఒక కుమార్తె కలిగారు. భాగవత, శ్రీవైష్ణవ సంప్రదాయానిక నుగుణంగా ముకుందుడు, రఘురాముడు, అచ్యుతుడు, గోవిందుడు, హరిప్రియ అని నామకర ణాలు చేశారు. మూర్తీభవించిన భాగవతంగా పేరొందిన నవయో గీంద్ర భిక్షుగీత, ఉద్దవ బోధనలు, రుక్మిణీ కల్యాణం గోపికాగీతాలు, కుంతి, భీష్మ, ధృవ, ప్రహ్లద, గజేంద్ర బ్రహ్మస్తవరములు, ఇతిహాసాలు, మృదుమధురంగా ప్రవచించేవారు. ఇప్పటికీ ఆయనను అందరూ అవతార పురుషుడుగా, దైవాంశ సంభూతు డుగా, వ్యాసుడే భువిపైకి రాజన్న పేరుతో వచ్చాడని భావిస్తారు. ఆయన కులమతాలకతీతంగా కలిసిపో వడం, ధర్మపురిలో వారసంత నిర్వహణకు ప్రేరణ, బాల బాలికలను చేరదీసి సంస్కృతం మాట్లాడించడం, వితం



తువులకు విద్య అవసరమని భావించి వారిని చదివించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.

భూస్వాములు, దొరలు వస్తే వారిని తన ప్రవ చనాలతో దాతలుగా మార్చేవారు. భాగవ తంలో 18వేల శ్లోకాలు కంఠతా చదువుతూ అర్ధతాత్పర్యాదులను వివరించ గలిగే అసా ధారణ ధారణ శక్తి కలవారు. శాస్త్రి పాలరాతి విగ్ర హాన్ని గోదావరి నది వద్ద శ్రీరామ ఆలయ సమీపంలో తాడూరి బాలకృష్ణ మహోపాధ్యాయుడు తన సొంత స్థలంలో ఆవిష్క రింప జేశారు. గుంటూరు వాసులు సంగా వెంకటనారాయ శర్మ ఆదిలక్ష్మీ దంపతులు, పెద్దపల్లి, కరీంనగర్ లో జరిగిన ప్రవచనాల్లో శాస్త్రి ప్రవచనాలను 2005లో శాస్త్రి కుమారుడు రామచంద్రుడు టేపులను సీడీలు, క్యాసెట్లుగా రూపొందించారు. ఇందులో ఉప్పుల రాధాకృష్ణ కృషి చాలా ఉంది. పలుమార్లు కాశీలో కూడా ప్రవచనం చేసిన శాస్త్రిచే కరీంనగర్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళంపల్లి ముర హరిశర్మ భాగవత సప్తాహం చేయించారు. శాస్త్రి ప్రవచనాలను 50 మంది లబ్ద ప్రతిష్టులు, శాస్త్రి బంధువులు రాసిన అభిప్రా యాలు, వ్యాసాలతో మనుమడు విష్ణుప్రసాద్ సతీమణి డాక్టర్ వారిజా రాణి సంపాదకురాలిగా, మరో మనుమడు గుండి విష్ణుప్రసాద్ ప్రేరణతో ఎం. శేషాచలం అండ్ కంపని "ఎమెస్కో" ఓ పుస్తకం ప్రచు రించింది. ఇంకా ఎందరిదో కృషి ఫలితంగా ఈ మహా నీయుని చరిత్ర వెలుగు చూసింది. 30 మే 1975లో 82వ యేట శాస్త్రి బ్రహ్మలీనులైనారు.

### శాస్త్రి ప్రతిభకు నిదర్శనాలు

1968లో జర్మనీ యువతి శాస్త్రిని సత్కరించి ప్రవచనా లను ఇంగ్లీషులో తర్జుమా చేయించుకొని సంస్కృతం నేర్చుకొంది. ఇంగ్లాండ్ ఎంపీ హ్యాస్ బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి ప్రవచానాన్ని విని భారత దేశ ధార్మిక ప్రవృత్తి గొప్పదని కొనియాడారు. ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు శంకుస్థాపన చేయగా వేలాది ఉభయ భాషా పండితులకు కల్పతరువై విరాజి ల్లుతోంది. ప్రాక్పశ్చిమ ఉత్తర దక్షిణ యాత్రలను సంపూర్ణంగా కాలినడకన పూర్తి చేశారు. జిల్లాకు ఒకప్పటి ముస్లిం కలెక్టర్‌కు ఉర్దూ పారశీక భాషల్లో భాగవత శ్లోకాలు అర్థతాత్పర్యాదులతో వివరించారు.మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత మాజీ ముఖ్యమంత్రులు బూర్గుల రామృష్ణా రావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య, కెవీ కేశవులు, కవిసామ్రాట్ విశ్వనాథ, జువ్వాడి గౌతంరావు, జువాడి చొక్కారావు, తెన్నేటి విశ్వనాథం, కాసుగంటి నారాయణరావు, [illegible]ధాని, జువ్వాడి రత్నాకర్ రావు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, వానమమాలై వరదాచార్యులు, మల్లాది, మార్కండేయ శాస్త్రి, వేమూరి లక్ష్మీ నరహరి శాస్త్ర, వంటివారు ఆయన పురాణానికి శ్రోతలుగా పలు సందర్భాలలో శాస్త్రి స్వగృ హానికి ఎతెంచి పురాణ శ్రవణం చేసి, పలు సందేహాలు నివృత్తి చేసుకున్నా రంటే గొప్పతనం కాక మరేమిటి. కరపాత్ర స్వామీజీ, శృంగేరీ, కంచి, కామకోటీ, పుష్పగిరి పీఠాధిపుతులు, మధ్వ పీఠాధిపతులు, తలపాక మహారాజు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వంటి వారు ధర్మపురిని సందర్శించినపుడు శాస్త్రి ప్రవచనాలు విని అభినందించి సన్మానించారు. కరీంనగర్ కాంగ్రెస్ కురు వృద్దులు మాజీ ఎంపీ, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు ఇల్లు కట్టిస్తానన్నా, కాసుగంటి నారాయణరావు కొండగట్టు పై 200 ఎకరాల భూమిని రాసిస్తానన్నా, మానకొం డూర్ సర్పంచ్ సదాశివరావు తన భూమినంతా దానం చేస్తానన్నా, నాయకులు రాష్ట్రపతి పురస్కార మిప్పిస్తా మన్నా సున్నితంగా తిరస్కరించిన ఉదాత్తుడు రాజన్న శాస్త్రి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్‌లో ఏఐ ఆధారిత సేవలు

**లైబ్రరీలు మన సమాజంలో జ్ఞానాన్ని సేకరించి, పంచే ముఖ్యమైన సంస్థలు. సాంప్రదాయిక లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ ద్వారా పుస్తకాలు, జర్నల్స్ మరియు ఇతర సమాచార సాధనాలను కనుగొనడం సాధ్యమైంది. కానీ ఆధునిక కాలంలో, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఈ సెర్చ్ సిస్టమ్స్‌ను మరింత సమర్థవంతంగా మార్చుతోంది. ఏఐ బేస్డ్ సర్వీస్ ద్వారా లైబ్రరీలు వినియోగదారులకు వేగవంతమైన, ఖచ్చిత మైన మరియు వ్యక్తిగతీకరించిన సెర్చ్ అనుభవాన్ని అందిస్తున్నాయి.**

### నేపథ్యం, పరిణామం:



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

సాంప్రదాయిక లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ కీవర్డ్ బేస్డ్ సెర్చ్‌పై ఆధార పడేవి. ఉదాహరణకు, ఒక పుస్తకం పేరు లేదా రచయిత పేరు ఎంటర్ చేస్తే, సంబంధిత ఫలితాలు వచ్చేవి. కానీ ఇది సరైన కీవర్డ్స్ లేకపోతే పరిమితమైన ఫలితాలను ఇచ్చేది. ఏఐ సాంకేతికత ప్రవేశంతో, ఈ సిస్టమ్స్ మెషిన్ లర్నింగ్ (మెషిన్ లర్నింగ్) మరియు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్) వంటి సాధనాలను ఉపయోగించి మరింత జ్ఞానవం తంగా మారాయి. ఏఐ ద్వారా సెర్చ్ క్వెరీలను అర్థం చేసుకో వడం, సందర్భాన్ని గుర్తించడం మరియు సూచనలు ఇవ్వడం సాధ్యమవుతుంది.కొలంబియా యూనివర్సిటీ లైబ్రరీలలో, సీఎల్ఐఓ (క్లియో) అనే సెర్చ్ సిస్టమ్‌ను ఏఐతో అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఇది వినియోగదారుల సెర్చ్ ప్యాటర్న్స్‌ను విశ్లేషించి, మెరుగైన ఫలితాలను అందిస్తుంది.ఇలాంటి పరిణామాలు 2020ల నుంచి వేగంగా జరుగుతున్నాయి. ఏఐ బేస్డ్ లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్‌లో ప్రధానంగా సెమాంటిక్ సెర్చ్ (సెమాంటిక్ సెర్చ్) ఉపయోగించబడుతుంది. ఇది కీవర్డ్స్ కాకుండా, క్వెరీ యొక్క అర్థాన్ని అర్థం చేసుకుంటుంది. ఉదాహరణకు, "క్లైమేట్ చేంజ్ ప్రభావాలు" అని సెర్చ్ చేస్తే, సంబంధిత పేపర్స్, సమ్మరీలు, అలాగే సంబంధించిన డేటా ఎక్స్‌ట్రాక్షన్ ను సంపూర్ణంగా అందిస్తుంది.

### మరికొన్ని ఫీచర్లు:

దైనా రీసెర్చ్ రిపోర్ట్ ను కానీ, ఏదైనా వ్యాసాన్ని,లేదా ఒక పుస్తకాన్ని గానీ ఏఐ టూల్స్ తో ఆ పేపర్స్‌ను సమ్మరైజ్ చేసి, కీ పాయింట్స్ కావాలీ అంటే అందిస్తాయు. డేటా ఎక్స్‌ట్రాక్షన్: పేపర్స్ నుంచి నిర్దిష్ట డేటాను బయటకు తీస్తాయి. అలాగే చాట్ ఫీచర్ వినియోగదారులతో చాట్ చేసి, మరిన్ని సూచనలు ఇస్తాయి. ఇబ్స్‌కో (ఇబ్స్‌కో) వంటి కంపెనీలు ఏఐను లైబ్రరీ రిసెర్చ్‌లో పరీక్షిస్తున్నాయి, కొత్త ఫీచర్ కు ప్రముఖ ఉదాహరణలు , టూల్స్‌లు లైబ్రరీ డేటాబేసెస్ ఏఐను ఇంటిగ్రేట్ చేశాయి

### ఎలిసిట్:

ఇది 125 మిలియన్ పేపర్స్‌ను సెర్చ్ చేసి, సమ్మరైజ్ చేస్తుంది. 2 మిలియన్లకు పైగా వినియోగదారులు ఉపయోగిస్తున్నారు.యూనివర్సిటీ ఆఫ్ శాన్ ఫ్రాన్సిస్కో లైబ్రరీ ఏఐ–అసిస్టెడ్ రిసెర్చ్ టూల్స్‌ను డేటాబేసెస్‌లో జోడించారు, సెర్చ్ మరియు సమ్మరైజేషన్ కోసం."టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ లైబ్రరీ" అకాడమిక్ లిటరేచర్ రిసెర్చ్ కోసం ఏఐ టూల్స్ అందుబాటులోకి ఎథికల్ కన్‌సిడరేషన్స్‌తో సహా తెచ్చాయి.వన్‌సెర్చ్ రిసెర్చ్ అసిస్టెంట్:
జెనరేటివ్ ఏఐతో లైబ్రరీ మెటీరియల్స్ సెర్చ్‌లో సహాయపడుతుంది. ఇంకా, టెంపుల్ యూనివర్సిటీ గైడ్స్‌లో సెమాంటిక్ సెర్చ్ మరియు టెక్స్ట్ సమ్మరైజేషన్ వంటి ఏఐ ఫీచర్లు ఉన్న టూల్స్ జాబితా ఉంది.దీనితోప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ఏఐ బేస్డ్ సర్వీస్ ద్వారా లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ చాలా ప్రయోజనాలను అందిస్తాయి:వేగం, ఖచ్చితత్వం సందర్భాన్ని అర్థం చేసుకుని, సంబంధిత ఫలితాలను త్వరగా ఇస్తాయి.అలాగే వ్యక్తిగతీకరణ కు ప్రాధాన్యత ఇస్తుంది . వినియోగదారుల ప్రవర్తనను విశ్లేషించి, సూచనలు కూడా వేగంగా అందిస్తాయి.

### ఎథికల్ రిసెర్చ్:

సమ్మరీలు, డేటా ఎక్స్‌ట్రాక్షన్ ద్వారా సమయం ఆదా చేస్తాయి. అక్సెసిబిలిటీ –విద్యార్థులు, రిసెర్చర్లు, ఇతర సాధారణ వినియోగ దారులకు సులభంగా అందుబాటులో ఉంటాయి.

### సవాళ్లు -ఎథికల్ కన్‌సిడరేషన్స్:

అయితే, ఏఐ ఇంటిగ్రేషన్‌లో కొన్ని సవాళ్లు ఉన్నాయి. ఉదాహరణకు, డేటా ప్రైవసీ, బయాస్ (బయాస్) మరియు ఖచ్చితత్వం సమస్యలు. కొన్ని సిస్టమ్స్ సరైన ఫలితాలు ఇవ్వకపోవడం లేదా మెషిన్ లర్నింగ్ ప్యాటర్న్స్‌పై ఆధారపడి తప్పుడు సమాచారం ఇవ్వడం జరుగుతుంది. లైబ్రరీయన్స్ గైడ్స్‌లో ఏఐను అకాడమిక్ సెర్చ్ టూల్స్‌లో ఉపయోగించేటప్పుడు ఎథికల్ అస్పెక్ట్స్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు.

### భవిష్యత్ దృక్పథం:

భవిష్యత్తులో, ఏఐ లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్ మరింత అడ్వాన్స్‌డ్ అవుతాయి. జెనరేటివ్ ఏఐతో కలిపి, వర్చువల్ అసిస్టెంట్స్ మరియు రియల్–టైమ్ అనాలిసిస్ వంటివి వస్తాయి. ఇబ్స్‌కో వంటి కంపెనీలు ఇప్పటికే బీటా టెస్టింగ్ చేస్తున్నాయి. ఇది అకాడమిక్ రిసెర్చ్‌ను మార్చి, జ్ఞానాన్ని మరింత అందుబాటులోకి తెస్తుంది.చివరిగా, ఏఐ బేస్డ్ సర్వీస్ లైబ్రరీ సెర్చ్ సిస్టమ్స్‌ను విప్లవాత్మకంగా మారుస్తోంది. ఇది వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది, కానీ ఎథికల్ బాధ్యతలను మరవకూడదు. ఈ సాంకేతికతను సరైన రీతిలో ఉపయోగిస్తే, జ్ఞాన వ్యాప్తి మరింత సులభమవుతుంది.

# దీర్ఘ రాజకీయ అనుభవ శాలి వి.బి.రాజు



*నిజాం రాష్ట్ర రైల్వే, రోడ్డు రవాణా సంస్థల కార్మిక సంఘాలకు, అఖిలభారత ఏర్‌వేస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌కి ఆయన అధ్యక్షులుగా ఎన్ని కైనాడు. 1950 జూన్ 12న వెల్లోడీ మంత్రివర్గంలో కార్మిక పునరావాస శాఖ మంత్రిగా పని చేశాడు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలో సికిందరా బాదు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికైనాడు. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో పని చేశాడు. 1950లో నీలం సంజీవ రెడ్డి మంత్రివర్గంలో ప్రణాళికా మంత్రిగా, దామోదరం సంజీ వయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాలలో కూడా వివిధ మంత్రిత్వ శాఖల పదవులు నిర్వహించాడు.*

వల్లూరి బసవరాజు అంటే చాలా మందికి తెలియక పోవచ్చు కాని, వి.బి.రాజుగానే పాతతరం సీనియర్ నాయ కునిగా, సుపరిచితుడే. నెహ్రూ, పటేల్, లాల్ బహదూర్ తదితర కాంగ్రెస్ అగ్రనేతలతో నేరుగా సంబంధాలు కలిగి ఉన్న నేత. అయన ప్రసిద్ధులైన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ప్రాంతంలో నైజాం పాలనకు వ్యతిరేకంగా, ఆంధ్రోద్యమ కారుడు, పత్రిక నిర్వాహకుడు, రచయిత, రాజకీయ నాయకుడు. హేతువాది. ఆయన పలువురు ముఖ్య మంత్రుల ప్రభుత్వాలలో పని చేశాడు. రెండు సార్లు రాజ్యసభ సభ్యులుగా, రాజ్యసభ ప్యానల్ ఛైర్మన్ గా ఉన్నాడు. ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమా వేశాల్లో భారత ప్రతినిధిగా పాల్గొ న్నాడు. గోల్కొండ పత్రికలో పలు రచనలు చేశాడు. డైలీ న్యూస్ పత్రికను స్వీయ సంపాదకత్వంలో వెలువరించాడు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ రూపకర్త. తెలంగాణ సమస్యపై ప్రధాని ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు సూచించ డానికై తెలంగాణ ప్రజాసమితి 1971 జనవరి 3న పధ్నాలుగు మంది సభ్యులతో మియమింప బడిన ఉప సంఘంలో, మర్రి చెన్నారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి, ఎస్.బి. గిరి, మదన్ మోహన్, జి. వెంకటస్వామి, జె. ఈశ్వరీ బాయి తది తరులతో బి.బి.రాజు క్రియా శీలక పాత్ర పోషించాడు. వాస్తవా నికి దశాబ్దాల క్రితం తెలుగువారి చరిత్రను ప్రభావితం చేసిన అగ్ర నేతలలో ఆయన ఒకరు, స్వయం కృషిలో ఒక గొప్ప నాయకుడుగా ఎదిగాడు. ఇంజనీరుగా వృత్తి కొనసాగిస్తూ, హైదరాబాద్ లో కార్మిక ఉద్యమానికి పునాదులు వేశాడు. హైదరాబాద్ విముక్తి పోరాటానికి, ఆంధ్రోద్య మానికి ఆకర్షితుడై, స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి వంటి అగ్ర నాయకులతో కలిసి పని చేశాడు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమ య్యాక పెల్లోడీ నాయకత్వాన మొదటి మంత్రివర్గం ఏర్పడి నప్పుడు రాజు అందులో స్థానం పొందాడు.

వల్లూరి బసవరాజు 1914లో బాపట్లలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించాడు. 1934లో మద్రాసు గిండిలోని ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పొందాడు. చదువు పూర్తయిన తర్వాత 19యేళ్ల వయసులో హైదరాబాద్ లో ఇంజనీరుగా స్థిరపడ్డాడు. హైదరా బాద్ లో స్థిరపడిన మొదటి ఏడాదే, 1934 లోనే ఖమ్మంలో జరిగిన మూడవ నైజాం రాష్ట్ర ఆంధ్ర మహా సభలలో ఒక సందర్శకునిగా పాల్గొన్నాడు. నిజాం పాలనలో రాజకీయా భిప్రాయాలను వ్యక్తం చేయటానికి గాని, కనీసం సంఘ సంస్కరణలను చర్చించడానికి గాని సంస్థాన ప్రభుత్వం అనుమతి ఇచ్చేవారు కారు. అక్కడ సురవరం ప్రతాప రెడ్డితో ఏర్పడిన సాన్నిహిత్యం వి.బి.రాజుకు తెలంగాణ ప్రజలకు సంబంధించిన కీలకమైన అనేక ముఖ్య విషయాలపై అభి ప్రాయాలు ఏర్పరచు కొనటానికి అవకాశం కలిగించింది. 1936లో షాద్ నగర్‌లో 5వ ఆంధ్ర మహాసభ సభాస్థలి నిర్మాణ బాధ్యత తీసుకున్నాడు. 1937లో శ్రీకృష్ణ దేవరా యాంధ్ర భాషా నిలయానికి సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షు లుగా, వి.బి.రాజు కార్యదర్శిగా పని చేశారు. శ్రీకృష్ణ దేవ రాయాంధ్ర భాషా నిలయం సాహితీ వేత్తలకు జాతీయ వాదులకు, తెలుగు భాషా ప్రేమికులందరికీ ఆరోజుల్లో ప్రధాన కేంద్రంగా ఉండేది. సురవరం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వెలువడే గోలకొండ పత్రికలో ఆయన తెలంగాణ ప్రాంతాభివృద్ధికోసం పలు రచనలు చేశాడు.

నిజాం రాష్ట్ర రైల్వే, రోడ్డు రవాణా సంస్థల కార్మిక సంఘాలకు, అఖిలభారత ఏర్‌వేస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌కి ఆయన అధ్యక్షులుగా ఎన్ని కైనాడు. 1950 జూన్ 12న వెల్లోడీ మంత్రివర్గంలో కార్మిక పునరావాస శాఖ మంత్రిగా పని చేశాడు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలో సికిందరా బాదు నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్ని కైనాడు. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో పని చేశాడు. 1950లో నీలం సంజీవ రెడ్డి మంత్రివర్గంలో ప్రణాళికా మంత్రిగా, దామోదరం సంజీ వయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాలలో కూడా వివిధ మంత్రిత్వ శాఖల పదవులు నిర్వహించాడు. ప్రణాళిక శాఖ మంత్రిగా ఆంధ్ర ప్రదేశ్‌లో పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడటానికి కారకుడైనాడు. మంత్రి వర్గం నుండి బయటకు వచ్చాక ఆయన ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ చైర్మన్‌గా నియమింప బడినాడు. రెండేళ్ళ పదవీ కాలంలో మొదటి సారిగా రాష్ట్రంలో రాత్రి బస్ సర్వీసును పరిచయం చేసింది వి.బి. రాజే కావడం విశేషం.1967లో పెద్దఎత్తున లేచిన తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో వి.బి.రాజు తన మంత్రి పదవి త్యజించాడు. 1970నుండి రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి కార్యదర్శిగా కూడా పని చేశాడు. రాజు 1986 డిసెంబరు తొమ్మిదో తేదీన మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
9440595494.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన పూర్వాపరాలు



డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సువర్ణాక్షరాలతో లిఖించ బడిన దినం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాఫల్య సాకార ప్రక్రియకు శ్రీకారం చుట్టిన దినం. ఇది ప్రత్యేక చారిత్రక సందర్భం. 2009 నవంబర్ 29న భారాస అధినేత, తాజా మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసిఆర్ ఆమరణ దీక్ష సందర్భం, క్రమాను గత సంఘటనల క్రమాన్ని మననం చేసుకునే ప్రయత్నం.

తెరాస అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమై, మానసిక సన్నద్ధం కోసం నవంబర్ 26వ తేదీ సాయంత్రం కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీర తిలకం దిద్దారు. కేసిఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్ పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసిఆర్ దీక్షను అడ్డు కోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీం నగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసిఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలు దేరకుండా హౌజ్ అరెస్టు చేస్తారని.. మార్గ మధ్యలో అదుపు లోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి.

ఆనాటి అర్ధరాత్రి ఏమి జరగనుందో అని 28వ తేదీ రాత్రి కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం పెరిగింది. దీక్షను అడ్డు కోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసిఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టు ముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది.

29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే మీడియా ప్రతి నిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధ మయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్దిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసిఆర్ ను వెంబడించారు. కేసిఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు కాన్వాయ్‌ను అనుసరించకుండా అల్గునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్గునూరు ఛౌరస్తా వద్ద వాహనాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



అరెస్టుకు నిరసనగా అల్గునూరు ఛౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసిఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కెసిఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసిఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు.

జైల్లోనే గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్‌లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్.. కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో... తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా, కాకతీయ, శాత వాహన యునివర్సిటీలలో విద్యార్థుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు వెనకంజ వేయలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు అందరిలో రక్తం వేడెక్కింది. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే. బంద్ లతో బస్సులు, రైళ్లు, రాక పోకలు స్తంభించాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు కనిపించాయి.

అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజా ప్రతినిధులు రాజీనామాలతో ఒక్కట య్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమ కారుల్లో మరింత ఉద్రేకాన్ని ర గిల్చింది. చివరగా అన్ని వ ర్గాల పోరాటంతో కొంత ఆలస్య మైనా తెలంగాణ వాదుల చిరకాల స్వప్నం సాక్షాత్క రించింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.

* కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన యునివర్సిటీలలో విద్యార్థుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు వెనకంజ వేయలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు అందరిలో రక్తం వేడెక్కింది. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే. బంద్ లతో బస్సులు, రైళ్లు, రాక పోకలు స్తంభించాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్షప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయో త్సవాలు కనిపించాయి.

అరెస్టుకు నిరసనగా అల్గునూరు చౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసీఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కేసీఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. కేసీఆర్‌కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు.

# వ్యూహాత్మక భాగస్వామ్యం



అమెరికా బెదిరింపుల నేపథ్యంలో వెనిజులా, టర్కీలు తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. 2026లో వెనిజులా– టర్కీ జాయింట్ కమిషన్ సమావేశం సందర్భంగా వెనిజులాను సందర్శించాలని అధ్యక్షుడు ఎర్డోగన్‌కు అధికారిక ఆహ్వానం పంపారు. వెనిజులా అధ్యక్షుడు మదురో ఆదివారం టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కరేబియన్ తీరంలో సైనిక మోహరింపు, శాంతి, వెనిజులా సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే లక్ష్యంతో అమెరికా చేపట్టిన చర్యలపై టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టం, ప్రజల స్వీయ నిర్ణయాధికారానికి తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిని పునరుద్ఘాటించారు.యుద్ధోన్మాద ప్రకటనలు, సైనిక ఆదేశాలతో సహా అమెరికా ఇటీవలి బెదిరింపులు చట్టవిరుద్ధమైనవి, అసమానవమైనవి, అనవసరసమైనవి , మితిమీరినవని మదురో పేర్కొన్నారు. బాహ్య ఒత్తిడి ఉన్నప్పటికీ, ముఖ్యంగా క్రిస్మస్ సీజన్‌లో తమ దేశం రాజకీయ స్థిరత్వం, స్థిరమైన ఆర్థిక వ ృద్ధి, వరుసగా 18 త్రైమాసికాల విస్తరణ , జాతీయ ఐక్యత వాతావరణంతో ముందుకు వెళుతోందని మదురో హామీ ఇచ్చారు. ఇటీవల టర్కీ, వెనిజులాలో జరిగిన ఉత్సవాల్లో ఇరు దేశాల మధ్య ఆర్థిక, సాంస్క ృతిక, సోదరసంబంధాలను పెంచాయని అన్నారు. స్వల్పకాలంలో వాణిజ్యాన్ని మూడు బిలియన్ డాలర్లకు పెంచాలనే ఉమ్మడి లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు పర్యాటకులు, వ్యాపారవేత్తలు , పెట్టుబడిదారుల ప్రవాహానికి కీలకమైన టర్కీ ఎయిర్‌లైన్స్ నిర్వహించే ప్రత్యక్ష కారకాస్– ఇస్తాంబుల్ ఎయిర్ కనెక్షన్‌ను వెంటనే పున:స్థాపించనున్నామని అన్నారు.

## నిర్బంధ సైనిక సేవ వద్దు

దేశ సైనిక సర్వీసులను ప్రక్షాళన చేయాలన్న ఛాన్సలర్ ఫ్రెడ్రిచ్ మెర్జ్ యోచనను నిరసిస్తూ జర్మనీలోని పలు నగరాలలో వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. బలవంతపు సైనిక సమీకరణకు ప్రభుత్వం పునాది వేస్తోందని నిరసనకారులు ఆరోపించారు. మిలిటరీ సర్వీసుల చట్టంలో మార్పులు చేసేందుకు జర్మనీ పార్లమెంట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. సైనిక నియామకా లను పెంచేందుకు, ఒకవేళ వాలంటీర్ల సంఖ్య తగ్గిన పక్షంలో యువతను నిర్బందంగా సైన్యంలో చేర్చుకునేందుకు ఈ చట్ట సవరణలు వీలు కల్పిస్తున్నాయి. అయితే ప్రభుత్వ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ బెర్లిన్, హాంబర్గ్, మ్యూనిచ్, కొలోగ్న్ సహా జర్మనీలోని సుమారు 90 నగరాలలో భారీ ర్యాలీలు జరిగాయి. ప్రదర్శకులు యుద్ధ వ్యతిరేక నినాదాలు చేస్తూ 'నిర్బంధ సైన్యానికి నో', 'మేము ఫిరంగి దళంలో చేరం', 'మేము లేకుండానే యుద్ధం చేయండి' అని రాసి ఉన్న బ్యానర్లను ప్రద ర్శించారు. ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల్ని వారు 'మరణ నియామకాలు'గా అభివర్ణించారు. ఆయుధాలకు బదులు విద్యను, సంక్షేమాన్ని అందించాలని కోరారు. ప్రదర్శనలో భాగస్వామి అయిన ఓ మహిళ విలేకరులతో మాట్లాడుతూ తన ఇద్దరు టీనేజ్ కుమారులను బలవంతంగా సైన్యంలోకి లాగుతారేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా తన ప్రాణాలను తీసుకో వాలని ఆమె వేడుకున్నారు. సైనిక బలగాలను పెంచుకొని రష్యాపై యుద్ధానికి జర్మనీ సమా యత్తమవుతోందని నిరసనకారులు అనుమా నాలు వ్యక్తం చేశారు. ఈ చట్ట సవరణతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదని వారు తెలిపారు.

## కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రేమాయణం



కెనడా ప్రధానిగా దిగిపోయిన తర్వాత కూడా జస్టిన్ ట్రూడో వార్తల్లో నిలుస్తున్నారు. అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో ఆయన ప్రేమలో పడిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. ఇక వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు మీడియా, సోషల్ మీడియా అంతా కోడై కూసింది. ఈ నేపథ్యంలో జస్టిన్ ట్రూడో ప్రేమాయణంపై ఓ క్లారిటీ వచ్చింది. తాజాగా కేటీ పెర్రీ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ట్రూడోతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేశారు. తామిద్దరం ప్రేమించుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే తన మొదటి భార్యతో 2023లో విడాకులు తీసుకున్న జస్టిన్ ట్రూడో.. ఇప్పుడు రెండో ఇన్నింగ్స్ మొదలు పెట్టనున్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా, ఇటీవల జస్టిన్ ట్రూడో, కేటీ పెర్రీ జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ దేశ మాజీ ప్రధాని ఫ్యుమియో కిషిదాతో సమావేశమై ఆయన ఇచ్చిన విందులో పాల్గొన్నారు. దీన్ని కిషిదా తన ఎక్స్ అకౌంట్ వేదికగా తెలియజేశారు. ట్రూడో తన భాగస్వామి పెర్రీతో కలిసి జపాన్‌ను సందర్శించారని.. తమతో కలిసి భోజనం చేశారని కిషిదా రాసుకొచ్చారు. దీన్ని జస్టిన్ ట్రూడో కూడా రీపోస్టు చేశారు. దీంతో జస్టిన్ ట్రూడో ప్రేమాయణంపై గాసిప్‌లు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో ఉత్కంఠకు తెరదించుతూ కేటీ పెర్రి తమ రిలేషన్ గురించి ప్రకటించారు. జపాన్‌లో ట్రూడోతో దిగిన ఫొటోను పోస్ట్ చేసి.. ఒటోక్యో టైమ్స్ ఆన్ టూర్ అండ్ మోర్'' అంటూ దీనికి క్యాప్షన్ ఇచ్చారు.

## ఆయుధాలతో సహా 12 మంది మావోయిస్టులు సరెండర్



చత్తీస్‌గఢ్: కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో భద్రతా బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ఉధృతంగా కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని దండకారణ్యాలను జల్లెడ పడుతున్నారు. అత్యాధునిక డ్రోన్లు, అదనపు బలగాల సాయంతో ఇటీవల వరుసగా ఎన్‌కౌంటర్ల పర్వం కొనసాగుతోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాల పునరావాసం, జన జీవన స్రవంతిలోకి వచ్చి పోరాటం చేస్తామనే ఆలోచనతో అగ్రనేతలు లొంగబాట్లు మావోయిస్టు పార్టీని బలహీనం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇవాళ ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని ఖైరాగఢ్ జిల్లా బకర్‌కట్టా థానా పరిధిలోని కుమ్హీ గ్రామంలో కీలక పరిణామం చోటచేసుకుంది. సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 12 మంది ఆయుధానలతో సహా ఛత్తీస్‌గఢ్ పోలీసులు, భద్రతా బలగాల ఎదుట లొంగిపోయారు. వారిలో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ రామ్‌ధేర్ మజ్జీ, డివిజన్ కమిటీ సభ్యులు చందు ఉసేండి, లలిత, జానకీ, ప్రేమ్, ఏరియా కమిటీ సభ్యులు రామ్‌సింగ్ దాదా, సుకేశ్ పొట్టం, ప్లటూన్ పార్టీ మెంబర్లు లక్ష్మి , శీలా, సాగర్, కవత, యోగిత ఉన్నారు. ఈ మేరకు వారి నుంచి 03 ఎకె 47 గన్స్, 03 ఇన్సాస్ గన్స్, 02 ఎస్ఎల్ఆర్ గన్స్, 02 303 రైఫిళ్లు, కార్బైడ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టులలో కొందరిపై రూ.5 లక్షల రివార్డు కూడా ఉంది.

## బెనిన్‌లో సైనిక తిరుగుబాటు

పశ్చిమ ఆఫ్రికా దేశం బెనిన్‌లో సైనిక తిరుగుబాటు సంభవించింది. అధ్యక్షుడు ప్యాట్రిస్ టాలోన్, అన్ని ప్రభుత్వ సంస్థలను తొలగిస్తున్నట్టు సైన్యం ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభుత్వ టీవీ ఛానెల్‌లో ఆదివారం ప్రకటించింది. లెఫ్టినెంట్ కల్నల్ పాస్కల్ టిగ్రిని సైనిక కమిటీ అధ్యక్షుడిగా నియమితులైనట్టు తెలిపింది. 1960లో బెనిన్ ఫ్రాన్స్ నుంచి స్వాతంత్ర్యం పొంది. ఈ స్వాతంత్ర్యం పొందిన తొలి దశాబ్దాల్లో అనేక సైనిక తిరుగుబాట్లను చవిచూసింది. అయితే 1991లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బెనిన్‌గా పేరు మార్చుకున్న తరువాత దేశంలో రాజకీయంగా స్థిరంగా ఉంది. ప్రస్తుత అధ్యక్షులు టాలోన్ 2016 నుంచి అధికారంలో ఉన్నారు. వచ్చే ఏప్రిల్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల వరకూ ఆయన పదవిలో కొనసాగనున్నారు. గత నెలలోనే అధ్యక్షుడి పదవీ కాలాన్ని ఐదు నుంచి ఏడు ఏండ్లకు చట్టసభ పొడిగించింది. అలాగే ఒక వ్యక్తి రెండు సార్లు కంటే ఎక్కువసార్లు అధ్యక్ష పదవీలో ఉండకుండా నిరోధించింది. కాగా, గతవారమే మరో పశ్చిమ ఆఫ్రికా దేశం గినియా–బిస్సావులోనూ సైనిక తిరుగుబాటు జరిగింది. అధ్యక్షుడు ఉమారో ఎంబాలోను పదవీచ్యుతుడ్ని చేసింది.

## అమెరికాలో అగ్నిప్రమాద దుర్ఘటనలో తెలుగు విద్యార్థి అన్వేష్ రెడ్డి బలయ్యాడు

అమెరికాలోని అలబామా రాష్ట్రానికి చెందిన బర్మింగ్‌హామ్ నగరంలో ఇటీవల జరిగిన భయంకర అగ్నిప్రమాదం తెలుగు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇద్దరు తెలుగు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు, వారిలో తాడేపల్లిగూడేని అన్వేష్ రెడ్డి ప్రధానంగా ఉన్నాడు. అగ్నిప్రమాదం ఒక విద్యార్థి నివాస భవనంలో ఏర్పడి, వేగంగా వ్యాపించడంతో ఆ రాత్రి మొత్తం భయప్రదంగా మారింది. స్థానిక అగ్నిమాపక సిబ్బంది త్వరగా చేరుకుని రక్షణ పనులు చేపట్టినప్పటికీ, తీవ్రంగా గాయపడిన అన్వేష్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ రోజు చివరికి మరణించాడు. ఈ ఘటన తెలుగు విద్యార్థుల సురక్షితంగా ఉండాలనే అంశాన్ని మరింత తీవ్రంగా ముందుంచింది. తాడేపల్లిగూడేని అన్వేష్ రెడ్డి తన కలలను సాకారం చేసుకోవాలని అమెరికాకు వచ్చిన యువకుడు. అతను తెలుగు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతం నుంచి ఎదుగుదల చెంది, ఉన్నత విద్య కోసం విదేశాలకు రావడం గట్టి నిర్ణయం. బర్మింగ్‌హామ్‌లోని ఒక ప్రముఖ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కోర్సు చదువుతున్న అతను, తన కుటుంబానికి గర్వకారణంగా మారాడు. అగ్నిప్రమాద సమయంలో అతను తన రూమ్‌మేట్‌తో కలిసి భవనంలో ఉండగా, మొదటి మూర్ఛలు విస్తరించినప్పుడు రక్షణకు ప్రయత్నించాడు. అయితే, తీవ్ర దుమ్ము మరియు వేడి ప్రభావంతో అతను తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించబడ్డాడు. అక్కడి వైద్యులు అత్యవసర చికిత్సలు అందించినా, అతని పరిస్థితి మెరుగుపడలేదు, దీంతో అతని కలలు అధృవమయ్యాయి. అన్వేష్ రెడ్డి కుటుంబం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో నివసిస్తుంది, వారికి ఈ వార్త తెలిసిన వెంటనే మొత్తం ప్రాంతం దుఃఖ సముద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు అమెరికాకు వెళ్లి, అతని అంత్యక్రియలు ఎలా జరుగుతాయో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానిక తెలుగు సంఘాలు మరియు విద్యార్థి సంస్థలు కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు మానసిక మద్దతు అందించాలని ప్రకటించాయి.

## త్వరలో గాజా కాల్పుల విరమణ రెండో దశ



కాల్పుల విరమణ ఒప్పందం రెండో దశ త్వరలోనే ప్రారంభం కానుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. హమాస్ ఇంకో బందీ మృత దేహాన్ని అప్పగించాల్సి ఉంది. అది పూర్తయితే రెండో దశ ప్రారంభమవుతుంది. ఈ దశలో హమాస్ నిరాయుధీకరణ, గాజా నిస్సైనికీకరణ, అంతర్జాతీయ దళాల మోహరింపు, పాలస్తీనా ప్రభుత్వాన్ని నడిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అంతర్జాతీయ బోర్డు ఏర్పాటు.. తదితర అంశాలు ఉన్నాయి. నెతన్యాహు ఆదివారం ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిచ్ మెర్జ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నెతన్యాహు మాట్లాడుతూ.. ''ఒప్పందంలో తొలి దశ పూర్తయినా, రెండో దశ అసాధ్యమని చాలా మంది అంటున్నారు. ఈ సందర్భంగా ఒకటి చెప్పదలచుకున్నా. ఒప్పందంలో మూడో దశ కూడా ఉంది. అందులో భాగంగా గాజా నుంచి తీవ్రవాదం దూరం చేయాలి. అది కూడా అసాధ్యమని చాలా మంది అంటున్నారు. కానీ జర్మనీలో జరిగింది. జపాన్‌లో సాధ్యమైంది. గల్ఫ్ దేశాల్లో కూడా జరిగింది. గాజాలో కూడా జరుగుతుంది. అయితే అందుకు హమాస్‌ను నాశనం చేయాలి'' అని పేర్కొన్నారు.

## బ్రెజిల్‌లో తప్పిన పెనుప్రమాదం

బ్రెజిల్‌లో ఘోర ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో రన్‌వేపై బయల్దేరేందుకు సిద్ధంగా ఉన్న ఓ విమానంలో మంటలు వ్యాపించాయి. సావ్‌పౌలోలోని గ్వారుల్హోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకున్న ఈ ప్రమాద వివరాలిలా ఉన్నాయి. లాటమ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ 320 విమానం 169 మంది ప్రయాణికులు, సిబ్బందితో టేకాఫ్ అయ్యేందుకు రన్‌వేపై సిద్ధంగా ఉంది. ఆ సమయంలో విమానం క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది.. వెంటనే అందులోని ప్రయాణికులను కిందకు దించారు. క్షణాల్లోనే విమానం నుంచి పెద్దఎత్తున మంటలు, పొగ వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## ఎయిర్‌లైన్స్ రూ.610 కోట్లు రీఫండ్ చేసింది



న్యూఢిల్లీ: విమాన సర్వీసుల రద్దు, ఆలస్యం వల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యాన్ని తీరుస్తూ, ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో భారీ మొత్తంలో రీఫండ్ ప్రకటించింది.విమానయాన శాఖ ప్రకారం, ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ.610 కోట్లను ప్రయాణికుల ఖాతాల్లో జమ చేసింది. గతంలో తరచుగా విమానాలు రద్దవడం, ఆలస్యం కావడం వంటి సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డ నేపథ్యంలో, ఇండిగో తన సేవలను మెరుగుపరచడానికి, ప్రయాణికులకు నష్టపరిహారం చెల్లించడానికి ఈ భారీ మొత్తాన్ని విడుదల చేసింది. ఈ చర్య ద్వారా సంస్థ ప్రయాణికుల నమ్మకాన్ని తిరిగి పొందగలదని భావిస్తోంది. ఇప్పటివరకు నెలకొన్న ప్రతికూల పరిస్థితులను సరిచేసి, రద్దైన విమాన సర్వీసులను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఇండిగో వేగంగా ప్రయత్నిస్తోంది. సంస్థ తెలిపిన ప్రకారం, ప్రస్తుతం దాదాపు 95% విమాన సర్వీసులు సాధారణ స్థితికి వచ్చాయి. ఈ పునరుద్ధరణతో ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఇండిగో యాజమాన్యం ప్రకారం, డిసెంబర్ 10 నుండి 15 మధ్యకాలంలో తమ విమాన సర్వీసులు పూర్తిగా సాధారణ స్థితిలో ఉంటాయి, ప్రయాణాల్లో ఎలాంటి అంతరాయాలు ఎదురవవు.ఈ చర్యలు ముఖ్యంగా రాబోయే పండుగల సీజన్ (క్రిస్మస్, న్యూ ఇయర్)లో ప్రయాణికులకు ఊరటగా ఉంటాయి. వేల కోట్ల రీఫండ్ చెల్లించడం, సర్వీసులను పునరుద్ధరించడం ద్వారా ఇండిగో తన వినియోగదారుల పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి ప్రదర్శించింది. డిసెంబర్ మధ్య నాటికి పూర్తి స్థాయిలో సేవలు అందించడం ద్వారా రద్దీ సీజన్‌లో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సౌకర్యవంతంగా ప్రయాణించగలరు.

## పనిగంటలు ముగిసిన తర్వాత నో కాల్స్.. ఈ మెయిల్స్

న్యూఢిల్లీ : ఆఫీసు పనివేళలు దాటిన తర్వాత ఉద్యోగులకు ఫోన్ కాల్స్ చేయడం, ఈ మెయిల్స్ పంపడం వంటి పనులు చేయకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన ప్రయివేటు బిల్లును శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఏ అంశం పైన అయినా ప్రభుత్వ చట్టం అవసరమని భావించే లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఎవరైనా ప్రయివేటు బిల్లును ప్రవేశపెట్టవచ్చు. అయితే ప్రతిపాదిత చట్టంపై ప్రభుత్వం స్పందించిన తర్వాత అలాంటి బిల్లులను చాలా వరకూ ఉపసంహరించుకుంటారు. తాజాగా ఎన్సీపీ సభ్యురాలు సుప్రియా సూలే 'రైట్ టు డిస్‌కనెక్ట్' బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఉద్యోగుల సంక్షేమం కోసం ఓ సంస్థను ఏర్పాటు చేయాలని ఆమె ఆ బిల్లులో కోరారు. ఆఫీసు పనివేళలు ముగిసిన తర్వాత, సెలవు దినాలలో పనికి సంబంధించిన కాల్స్, ఈ మెయిల్స్‌కు ఉద్యోగులు స్పందించనక్కరలేదని ఈ బిల్లు చెబుతోంది. ఇదే తరహా బిల్లును ఆస్ట్రేలియా గత సంవత్సరం ఆమోదించింది. మన దేశంలో కూడా పనిని, కుటుంబ జీవితాన్ని సమతూకం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని పలు సంస్థలు సూచిస్తున్నాయి. పూనేకు చెందిన 26 సంవత్సరాల యువ ఉద్యోగిఅన్నా సెబాస్టియన్ పెరయిల్ గత సంవత్సరం జూలైలో తీవ్రమైన పని ఒత్తిడిని భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. దీనిపై ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఆస్ట్రేలియాలో గత ఏడాది ఆమోదించిన చట్టం ప్రకారం పనిగంటలు ముగిసిన తర్వాత ఉద్యోగులు కాల్స్, ఈ మెయిల్స్‌ను నిరాకరించవచ్చు.

## కాంగ్రెస్‌లో కుర్చీ కోసం తుదీ నిర్ణయం ఇంకా దూరం



బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి విషయంలో కీలక నాయకులు సిద్ధరామయ్య మరియు ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ మధ్య అంతర్గత పోరు ఇంకా పూర్తి స్థాయిలో సౌమ్మగించలేదు అని తాజా పరిస్థితులు సూచిస్తున్నాయి. గత వారం రోజులుగా అధిష్ఠానం ఈ ఇద్దరితో పలు చర్చలు జరిపి, వివాదాన్ని తాత్కాలికంగా చల్లార్చిందని భావించబడింది. అయితే, డీకే శివకుమార్ ఇటీవల తన సహచరులతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో చేసిన వ్యాఖ్యలు ఈ విభేదాలు లోతుగా కొనసాగుతున్నాయని స్పష్టంగా చూపిస్తున్నాయి.ముఖ్యమంత్రి పదవి పంపకాలపై కాంగ్రెస్‌లో వినిపిస్తున్న గుసగుసల మధ్య, డీకే శివకుమార్ తన సహచరులకు వ్యూహాత్మక సందేశం ఇచ్చారు. 'దేవుడు అవకాశాలను మాత్రమే ఇస్తాడు, వాటిని మనం ఎలా వినియోగిస్తామో అదే ముఖ్యం,' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఆయన రాజకీయ ఆశయాన్ని మరియు ప్రధాన మంత్రి పదవి కోసం సిద్ధంగా ఉన్న అవకాశాన్ని సూచిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అదనంగా, 'మార్పుకు సిద్ధంగా ఉండండి' అని సూచించడం ద్వారా, సమీప భవిష్యత్తులో ముఖ్యమంత్రి పీఠంలో మార్పు లేదా అధికార పంపిణీ జరగడానికి అవకాశాలు ఉన్నాయని పరోక్ష సంకేతం ఇచ్చారు.గతంలో సిద్ధరామయ్య మరియు డీకే శివకుమార్ వర్గాల మధ్య తీవ్ర విభేదాల కారణంగా, అధిష్ఠానం జోక్యం చేసుకుని మొదట సిద్ధరామయ్యకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం, తరువాత డీకే శివకుమార్‌కు అధికార బదిలీ చేయడం అనే అంతర్గత ఒప్పందానికి వచ్చినట్టు ఊహాగానాలు వచ్చాయి. అయితే, ఇద్దరు నేతలు బహిరంగంగా దీన్ని ధృవీకరించలేదు. ఇప్పుడు డీకే శివకుమార్ 'మార్పు'పై పరోక్షంగా సూచించడం ద్వారా, కాంగ్రెస్ అధిష్ఠానం మరియు సిద్ధరామయ్యపై ఒత్తిడిని పెంచే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ అంతర్గత పోరు కారణంగా కర్ణాటక రాజకీయాలు మరోసారి ఉత్కంఠభరితంగా మారాయి.

## పుదుచ్చేరి సభలో కేవలం లోకల్స్‌కు మాత్రమే ప్రవేశం



పుదుచ్చేరి: నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ దళపతికి పోలీసులు మరోసారి షాక్ ఇచ్చారు. పుదుచ్చెరిలో మంగళవారం జరగనున్న రాజకీయ సభకు పోలీసులు ఆంక్షలు విధించారు.సెప్టెంబర్ 27న కరూరులో జరిగిన సభలో ఘర్షణలు చోటు చేసుకోవడంతో, పోలీసులు ఈసారి కఠిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఉప్పాలలోని న్యూ పోర్ట్ ఎక్స్‌పో గ్రౌండ్లో జరగనున్న సభకు పుదుచ్చెరిలో నివాసం ఉన్న ప్రజలకు మాత్రమే ప్రవేశానుమతి ఇచ్చారు. తమిళనాడులోని ఎవరు వచ్చినా ప్రవేశం కుదరదని పోలీసులు స్పష్టం చేశారు.సభను ఉదయం 12:30 గంటలలోపు ముగించాల్సిన ఆదేశాలను పోలీసులు విడుదల చేశారు. సభలో కేవలం 5,000 మందికి మాత్రమే అనుమతి ఉంది. టివికె పార్టీ ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ పాస్ ఉన్నవారికి మాత్రమే వేదికలో ప్రవేశం కల్పిస్తారు. పాస్ లేని వారు ప్రవేశించలేరు. ప్రజలను నియంత్రించడానికి 500 మంది సామర్థ్యంతో వేర్వేరు ఎన్–క్లోజర్లు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. అలాగే, పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు సభలో ప్రవేశించరాదు. కరూర్ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చూడడం ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు.సభ ప్రాంగణంలో తాగునీరు, మరుగుదొడ్లు, అంబులెన్సులు, మెడికల్ టీమ్‌లు, ఫైర్ ఇంజిన్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు వంటి అన్ని భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని పోలీసులు స్పష్టం చేశారు. పార్కింగ్ కోసం పొండి మారినా, స్టేడియం వెనుక ప్రాంతం, ఓల్డ్ పోర్ట్ ఏరియా అనే మూడు ప్రాంతాలను మాత్రమే కేటాయించారు. %**ఖ% కార్యకర్తలు రోడ్లపై వాహనాలను నిలుపుకోవడం పూర్తిగా నిషేధించబడింది.

## బెంగళూరులో మరో కొత్త క్రికెట్ స్టేడియం



బెంగళూరు: ఐపీఎల్ మ్యాచ్‌లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం నుంచి తరలించే ప్రసక్తే లేదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఇది బెంగళూరు, కర్ణాటక ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఆయన అన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నేను కూడా క్రికెట్ అభిమానినే. చిన్నస్వామి స్టేడియం నుంచి ఐపీఎల్ మ్యాచ్‌లను తరలించడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం. స్టేడియం ప్రతిష్ఠను కాపాడతాం అని డీకే శివకుమార్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా, బెంగళూరులో ప్రత్యామ్నాయంగా మరో కొత్త క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. కిందటి సీజన్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు టైటిల్ గెలిచిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవాలు తీవ్ర విషాదం నింపిన సంగతి తెలిసిందే. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు. 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో, 2026 సీజన్ లో ఐపీఎల్ మ్యాచ్ లు చిన్నస్వామి స్టేడియంలో జరగకపోవచ్చు అని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.మరోవైపు, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో యాజమాన్యం మారితే, జట్టు హోం గ్రౌండ్‌పై ఏమైనా ప్రభావం పడుతుందేమోనన్న ఊహాగానాలు కూడా మొదలయ్యాయి.

## ట్రంప్ సంధి కుదిర్చినా.. మళ్లీకంబోడియా– థాయ్‌లాండ్ మధ్య సైనిక ఘర్షణ



థాయిలాండ్–కంబోడియా సరిహద్దు మళ్లీ సైనిక ఘర్షణ తో భగ్గుమంది. సోమవారం కంబోడియా దళాల దాడిలో ఓ థాయ్ సైనికుడు మృతి చెందడంతో ఈ ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి. థాయ్ వైమానిక దళం భారీగా దాడులు చేపట్టింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబులు కురిపించింది. థాయ్‌లాండ్ సైనిక ప్రతినిధి మేజర్ జనరల్ వింథాయ్ సువారే మాట్లాడుతూ సోమవారం తెల్లవారుజామున ఈ ఘర్షణ మొదలైనట్లు తెలిపారు. కంబోడియా దళాలు కాల్పులు మొదలుపెట్టినట్లు వెల్లడించారు. తమ దళాలకు చెందిన ఒక సైనికుడు ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు గాయపడినట్లు పేర్కొన్నారు. ఈ వాదనను కంబోడియా రక్షణ మంత్రిత్వశాఖ తోసిపుచ్చింది. థాయ్ దళాలే తొలుత ప్రహ్ విహియార్ ప్రావిన్స్‌లో కాల్పులు జరిపినట్లు పేర్కొంది. ఈ ఏడాది కౌలాలంపుర్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో థాయ్‌లాండ్–కంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇది గడిచిన కొన్ని నెలలకే పరిస్థితి మళ్లీ యథాస్థితికి రావడం గమనార్హం. ట్రంప్ ఆపినట్లు చెప్పుకొనే 8 యుద్ధాల్లో థాయ్–కంబోడియా ఘర్షణ ఒకటి.

## మళ్లీ భగ్గుమన్న కిలోవేయ అగ్నిపర్వతం

అమెరికాకు చెందిన హవాయి ద్వీపంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటైన కిలోవేయ మరోసారి భగ్గుమంది. అగ్నిపర్వతం నుంచి లావా పెద్దఎత్తున ఉబికివచ్చి వంద అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతోంది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం అగ్నిపర్వతం బద్దలైనట్టు అధికారులు తెలిపారు. హవాయి జాతీయ ఉద్యానవనం లోపలున్న కాల్డెరా (తాత్కాలికంగా ఏర్పడే పెద్ద గొయ్యి)లోనే లావా నిలిచిపోయిందన్నారు.




# అవకాశం ఇవ్వండి.. ఆరెందాను అభివృద్ధి చేసి చూపిస్తా

- కత్తెర గుర్తుకు ఓటెయ్యండి.... కంటికి రెప్పల ప్రజల్ని కాపాడుకుంటా
- ఏ నోటా విన్న రామస్వామి గెలుపు మాట



ప్రజలే రామస్వామి తరుపున ప్రచారం చేస్తున్న దృశ్యం..

**మంథని,(ఉదయం ప్రతినిధి) :**

తొలిసారిగా ప్రజా సేవకు అంకితం అవుదామని ఉద్దేశంతో ప్రజా జీవితంలోకి అడుగుపెడుతున్నానని ఆశీర్వదించాలని జాడి రామస్వామి కోరుతున్నారు. మంథని మండలం ఆరెందా గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థులు రామస్వామి బరిలో ఉన్నారు. కత్తెర గుర్తుకు ఓటెయ్యాలని, ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన తెలుపుతున్నారు. గ్రామంలో నిరుపేద ప్రజలకు అందుబాటులో ఉంటానని, అవకాశం కల్పించాలని ఆయన కోరుతున్నారు. ఆరెందా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. వాడవాడనా ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ప్రజలంతా ఆయన తరపున ప్రచారం చేయడం విశేషం. ఈసారి ఎన్నికల్లో రామస్వామి గెలుపు పక్క అని ప్రజలే ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. ఆరెందా గ్రామంలో ఏ నోటా విన్న రామస్వామి గెలుపు మాటే వినిపిస్తుంది. ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటేస్తే కష్టాలని తీరుస్తానని ఆయన మాటిస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తానని, రోడ్లను, మురికి కాల్వలను మరమ్మత్తు చేయించి అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మహిళల, యువత అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తానని ఆయన తెలిపారు. పరిపాలకునిగా కాకుండా సేవకునిగా అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. అవసరమైనప్పుడు వైద్య శిబిరాలని ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందిస్తానని హామీ ఇస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకవెళ్తానని ఆయన వరాల జల్లు కురిపిస్తున్నారు.

# ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లదే బాధ్యత
- డిసెంబర్ 9న రెండో విడత, డిసెంబర్ 12న మూడో విడత పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, డిసెంబర్(ఉదయం ప్రతినిధి) :**

ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డిసెంబర్ 9న రెండవ విడత ఎన్నికల సిబ్బందికి, డిసెంబర్ 12 న మూడవ విడత ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్గించాలని, ఆ సమయంలో రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న జరిగిన మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ మొత్తం సుమారు 68 వరకు వచ్చాయని తెలిపారు. ప్రతి మండల ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో రిటర్నింగ్ అధికారులు సిద్దంగా



ఉండాలని, ఫారం 14, ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ తో వచ్చిన సిబ్బంది వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించి, వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే సమయంలో బ్యాలెట్ పేపర్ వెనకాల సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ, నిబంధనల పై రిటర్నింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని లేని పక్షంలో సిబ్బంది నుంచి సరైన పద్ధతిలో పని తీసుకోవడం సాధ్యం కాదని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం

- ఊర్కొండపేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సాలేహ బేగం
- వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాపనిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు

**ఊర్కొండ న్యూస్ ,8(ఉదయం ప్రతినిధి);**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊర్కొండ పేట గ్రామ పంచాయతీ అభివృద్ధి తన లక్ష్మమని కాంగ్రెస్ (Congress) పార్టీ అభ్యర్థి సాలేహా బేగం అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటిటీ ప్రచారం నిర్వహించారు. ఊర్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ--- గ్రామాభివృద్ధే లక్ష్యమని, ప్రజలు ఇచ్చే విశ్వాసం, మద్దతుతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం . గ్రామ ప్రజలతో కలిసి గ్రామాభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.గ్రామాభివృద్ధి దిశగా చేసిన ప్రణాళికలను అమలు చేయడానికి ప్రజల ఆశీర్వాదం అవసరమని కోరారు. యువతలో ఉన్న ఉత్సాహం, గ్రామాభివృద్ధిపై ఉన్న అభిరుచి ఎన్నికల రంగంలోకి తీసుకువచ్చిందని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కష్టపడి పని చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటును కేటాయించిన గుర్తుపై వేసి ఆశీర్వదిస్తారని కోరారు . ఈ కార్యక్రమంలో . ఊరుకొండ పేట గ్రామ వార్డు అభ్యర్థులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మందు.. విందు..ఇక ఎన్నికల దావత్ షురూ

- గ్రామాలలో గెలుపు లక్ష్యంగా ఆశావహుల ఆఫర్
- డబ్బు మద్యం పంచె ఏర్పాట్లు నిమగ్నమైన అభ్యర్థులు
- తమ్ముడు మర్చిపోవద్దు మనకే ఓటు ఈ గల్లి చూసుకో

**సూర్యాపేట ,డిసెంబర్ 08 (ఉదయం జిల్లా ప్రతినిధి ):**

పల్లెను అభివృద్ధి పథంలో నడపడానికి పల్లెకు ప్రథమ పౌరుడు ఉండాలని ఉద్దేశంతో రాజ్యాంగం 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించింది తమ యొక్క ఓటు ద్వారా పల్లెను అభివృద్ధి చేసే విధంగా వారు తమ ప్రథమ పౌరుని ఎన్నుకోవాలని ఓటు హక్కు కల్పించింది. కానీ నేడు పల్లె పదవికి బేరాలు నడుస్తున్నాయి. వేలం పాటల నడుస్తున్నాయి. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఓటర్లను ఆకర్షించడానికి పలు రకాల దావతులు ఆఫర్లను ఎరవేసి ఓట్లు దండుకోవాలని ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు అంటే సుక్క ముక్క అనే ట్రెండు మారిపోయింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓట్లను జర మచ్చిక చేసుకోవడానికి రక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాలలో కుల పెద్దలు నలుగురిని ప్రభాతం చేసే కార్యకర్తలను మద్యంతో దావతులు శురు చేశారు. మాంసం డబ్బు మద్యం పంచడానికి పెద్ద గ్రౌండ్ వరకు చేసుకుంటున్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ఎన్నికల విజయం సాధించాలని తాపత్రయంతో 10 20 మందికి ఒక్కొక్క టీం తయారు చేసి దావతులు ఇస్తున్నారు. మద్యం మాంసం ఆశ చూపి ఓటర్లను ఆకర్షింప చేసుకుంటున్నారు.

కుల సంఘాలకు బంపర్ ఆఫర్లు ఆశావాహులు తమ గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్ని వదులుకోకుండా ఆయా రాజకీయ పార్టీల్లోను ఆశావాహులు కుల సంఘాల ఓట్లను ఆధారంగా చేసుకొని మాంసము డబ్బు మద్యం పంచ ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికలలో సర్పంచ్ నన్ను గెలిపిస్తే సంఘానికి అది చేస్తా బిల్డింగ్ కడతా కుల భవనాలు ఏర్పాటు చేస్తానని రకరకాల ఆఫర్లు ఇస్తున్నారు. ఇక మిగిలింది రెండు రోజుల్లో



దావత్ షురూ పంచాయతీ ఎన్నికలు పూర్తికావడానికి ఇక రెండు రోజులు గడువు ఉండడంతో ఈ రెండు రోజుల్లో ఓటర్లను మభ్యపెట్టి దావతులు ఇస్తే మనమే గెలుస్తామని గల్లీకొకరిని ఇన్చార్జిని నియమించుకుంటున్నారు. తమ్ముడు నువ్వు ఈ గల్లీలో చూసుకో తమ్మి నువ్వు ఈ గల్లీలో చూసుకో అని గల్లీకి ఒకరు నియమించుకుంటున్నారు. గ్రామంలో ఎన్నికలు ఫుల్ జోష్ గా కనిపిస్తున్నాయి. రెండు రోజులు దాటితే కానీ ఎవరు ఎత్తుగడ పనిచేస్తుందో వేచి చూడాల్సిందే.

# సర్పంచ్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



**ధన్వాడ, డిసెంబర్ 8 ( ఉదయం ప్రతినిధి);**

ధన్వాడ మండల కేంద్ర పరిధిలోని రామకృష్ణయ్య పల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కవిత తిరుపతి నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నిచర్ రెడ్డి కుంభం శివకుమార్ రెడ్డి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం కార్యకర్తలు వాడి మెంబర్లు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులు చెప్తూ ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటెయ్యండి

- ఆదర్శవంతమైన పాలన అందిస్తా
- ఎన్నికల్లో లక్కాకుల సత్యనారాయణ గెలుపు ఖాయం

**మంథని:(ఉదయం ప్రతినిధి);**



మంథని మండలం మల్లేపల్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా లక్కాకుల సత్యనారాయణ బరిలో ఉన్నారు. గ్రామస్తులు ఈసారి లక్కాకుల సత్యనారాయణ సర్పంచిగా గెలిపించుకుంటామని ఆయన తరపున ప్రజలే ప్రచారమే చేస్తున్నారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ఆయన తెలిపారు. బ్యాటు గుర్తుకు ఓటెయ్యండి, బాధ్యతాయుతమైన పరిపాలన ప్రజలకు అందజేస్తానని ఆయన వివరించారు. గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అయన వివరించారు. లక్కాకుల సత్యనారాయణ ప్రచార యాత్రలో ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారు. లక్కాకుల సత్యనారాయణ మద్దతుగా ప్రజలే ఇంటింటా ప్రచారాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. గడపగడప తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ ఆయన స్థానిక సంస్థల బరిలో నిలిచారు. ఖచ్చితంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచి ప్రజాసేవకు ముందు ఉంటానని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఆశీర్వదించి, అవకాశం కల్పించాలని సేవకునిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. కష్టపడే వారిని ప్రజలు గుర్తించాలని, ప్రజల కోసం పనిచేసే వారు ఎవరో ప్రజలే తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. ఎన్నికల్లో బ్యాట్ ప్రభంజనం కొనసాగుతుందని ప్రజలే బహిరంగంలో చెప్పడం కోసం మెరుపు. ఈసారి ఖచ్చితంగా లక్కాకుల సత్యనారాయణ గెలవడం ఖాయమని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు.

# పేరువంచ గ్రామ అభివృద్ధే లక్ష్యం



- సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ రావు (వాసు)
- ఇచ్చిన హామీలు అమలు చేస్తాను.

**కల్లూరు, డిసెంబర్ 8 (ఉదయం ప్రతినిధి);**

కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కొండపల్లి శ్రీనివాసరావు (వాసు) మద్దతుదారులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి శుక్రవారం అట్టహసంగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆదరించి తనను గెలిపిస్తే తన సొంత నిధులతో గ్రామస్తులకు గ్రామ అభివృద్ధి చేస్తానని, పేదింటి ఆడబిడ్డలకు రూ. 25వేలు పెళ్ళికానుక, పేదింటి వారి గృహప్రవేశాలకు రూ.10వేలు, పేదింటి ఆడబిడ్డల కాన్పుకు రూ.10వేలు, వ్యవసాయ మహిళ కూలీలకు ఉచిత భీమా సౌకర్యం, అనారోగ్యం తో వారికి రూ.5 వేలు, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ తోఫా, క్రిస్టమస్ పండుగకు ప్రతి చర్చికి ఆర్థిక ఆర్థిక సహాయం చేస్తానని, గ్రామంలో వినాయక చవితి దసరా నవరాత్రుల సందర్భంగా గణేష్ మరియు అమ్మ వారి విగ్రహాలను ఉచితంగా అందజేస్తానని, గ్రామంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తానని, దైవ సాక్షిగా ప్రమాణం చేసి వంద రూపాయల బాండ్ పేపర్ పై హామీగా రాసి ఇచ్చినట్టు తెలిపారు . అదేవిధంగా ప్రభుత్వం పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేటట్లు గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# గ్రామ పోరు.. బెల్టు షాపుల్లో మద్యం జోరు..!

- మద్యం షాపులకు దీటుగా చిల్లర దుకాణాల్లో మద్యం అమ్మకాలు
- గ్రామాలలో అడ్డగోలుగా మద్యం బెల్టు దుకాణాల నిర్వహణ
- వెక్కిరింతల పాలవుతున్న ఎన్నికల కోడ్
- ఎన్నికలవేళ అదును చూసి అధిక ధరలకు విక్రయాలు
- బెల్ట్ షాపులపై కన్నెత్తని ఎక్సైజ్ శాఖ
- బెల్టును అదుపు చేస్తేనే ప్రశాంతంగా ఎన్నికలు

**సూర్యాపేట, డిసెంబర్ 08(ఉదయం జిల్లా ప్రతినిధి ):**

సూర్యాపేట జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా జరుగుతున్న సందర్భంగా అన్ని మండలాలు గ్రామాలలో ఒకవైపు ఎన్నికల కోడ్ ఉండగా మరోవైపు బెల్టు షాపులు అడ్డాగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా మద్యం ఏరులై పారుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి కోడు అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న యాదేచ్ఛగా బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు బహిరంగంగానే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల కోడ్ వెక్కిరింతల పాలవుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోరు అధికార కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్నట్టుగా హోరాహోరీగా పల్లె పోరు జోరు మీద



ఉన్నది. ఎన్నికల సీజన్ కావడంతో మందుబాబులను రాజకీయ నేతలు మద్యం విందులతో లొంగదీసుకుంటున్నారు. గతంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే బెల్టు దుకాణాలపై ఉక్కు పాదం మోపే అధికారులు ఈసారి కనీసం కన్నెత్తి చూడటం లేదని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీల నేతలకు ఎక్సైజ్ శాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో గల నాలుగు సర్కిల్ ఎక్సైజ్ స్టేషన్లో తనిఖీలు తూతూ మంత్రంగానే సాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దుకాణదారులు బెల్టు షాపులకు విచ్చలవిడిగా మద్యం అమ్ముకుంటూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారని తెలుస్తుంది. మద్యం దుకాణదారులు కూడా వీటిని ప్రోత్సహిస్తూనే అమ్మకాలు పెంచుకుంటున్నారు. వీటికి అనుమతులు లేకున్నా ఎన్నికల కోడ్ ఉన్న వేల అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోరు అధికారులకు ముడుపులు అందాలన్న ఆలోచనతో బెల్టు దుకాణాలను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణ బహిరంగంగానే ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఎన్నికల కోడ్ వెక్కిరింతల పాలవుతున్నది. ఏదేమైనా గ్రామాలలో అధికారులు బెల్టు తీస్తేనే ఎన్నికలు ప్రశాంతంగా ముగుస్తాయని ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా యర్ర సత్యనారాయణ

- లింగపాలెం అభివృద్ధే లక్ష్యంగా

**వేంసూర్ ,డిసెంబర్ 8 (ఉదయం ప్రతినిధి);**



వేంసూరు మండల పరిధిలోని లింగపాలెంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యర్ర సత్యనారాయణ వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి వేంసూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ వేశారు. తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేస్తారని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చేస్తానని తెలిపారు.

# బ్యాట్ గుర్తుకు ఓటెయ్యండి

- బాధ్యతాయుతమైన పాలన అందిస్తా
- గెలుపు బాటలో జంజర్ల లింగన్న...
- సూరయ్య పల్లి ఎన్నికల్లో లింగన్న దే గెలుపు ఖాయం అంటున్న గ్రామస్తులు

**మంథని: (ఉదయం జిల్లా ప్రతినిధి ):**



మంథని మండలం సూరయ్య పల్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా జంజర్ల లింగన్న బరిలో ఉన్నారు. గ్రామస్తులు ఈసారి జంజర్ల లింగన్ననే సర్పంచిగా గెలిపించుకుంటామని ఆయన తరపున ప్రచారమే చేస్తున్నారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ఆయన తెలిపారు. బ్యాటు గుర్తుకు ఓటెయ్యండి, బాధ్యతాయుతమైన పరిపాలన ప్రజలకు అందజేస్తానని ఆయన వివరించారు. గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అయన వివరించారు. లింగన్న ప్రచార యాత్రలో ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారు. లింగన్నకు మద్దతుగా ప్రజలే ఇంటింటా ప్రచారాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. గడపగడప తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ లింగన్న స్థానిక సంస్థల బరిలో నిలిచారు. ఖచ్చితంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచి ప్రజాసేవకు ముందు ఉంటానని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఆశీర్వదించి, అవకాశం కల్పించాలని సేవకునిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. కష్టపడే వారిని ప్రజలు గుర్తించాలని, ప్రజల కోసం పనిచేసే వారు ఎవరో ప్రజలే తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. ఎన్నికల్లో బ్యాట్ ప్రభంజనం కొనసాగుతుందని ప్రజలే బహిరంగంలో చెప్పడం కోసం మెరుపు. ఈసారి ఖచ్చితంగా లింగన్న గెలవడం ఖాయమని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు.

# రైతులను దోసుకుంటున్న ఐకెపి సెంటర్ నిర్వాహకులు రైస్ మిల్లర్ల యాజమానులు

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్.

**భూపాలపల్లి ,డిసెంబర్ 8 (ఉదయం ప్రతినిధి);**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో పత్రికా ముఖంగా పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.... టేకుమట్ల చిట్యాల మొగుళ్లపల్లి రేగొండ మండలాల కేంద్రాలలో నిర్వహిస్తున్న ఐకెపి సెంటర్ నిర్వాహకులు మ్యాచరు తరుగు పేరుతో ఒక బస్తాకు నాలుగు కిలోల నుండి 5 కిలోల వడ్లను దౌర్జన్యంగా రైతులను బెదిరిస్తూ తీస్తున్నారని సదరు రైస్ మిల్లర్ల ఓనర్లతో కుమ్మక్కైన ఐ కె పినిర్వాహకులు రైతులను మోసం చేస్తూ వస్తున్నారని ముఖ్యంగా టేకుమట్ల చిట్యాల మండలాలలోని రైస్ మిల్లర్ల యాజమానులు చెప్పిందే వేదంగా ఐకెపి సెంటర్ నిర్వాహకులు నడుచుకుంటున్నారని జిల్లా వ్యవసాయ సంబంధిత అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడము వారి అక్రమాలకు అడ్డులేకుండా పోతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పంట గిట్టుబాటు ధర బోనస్ లు వారు తీసే తరుగులోనే పోతుందని రైతులు ఎవరైనా ప్రశ్నిస్తే ఐకెపి సెంటర్ నిర్వాహకులు మ్యాచరుకు రావట్లేదని రైతులను ఇబ్బందుల గురి చేస్తూ వస్తున్నారని ఇట్టి విషయంపై జిల్లా సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని అదేవిధంగా సిసిఐ పత్తి కొనుగోళ్ల విషయంలో కూడ ఇదే ధోరణి అవలంబిస్తున్న సంబంధిత నిర్వాహకులపై వెంటనే ప్రభుత్వం జిల్లా అధికారిక యంత్రంగా స్పందించాలని లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం వ్యవసాయ సంబంధిత డైరెక్టర్ కి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సాక్షాధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం



- ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతా.
- మారేపల్లి కవిత మల్లేష్

**భూపాలపల్లి, డిసెంబర్ 8 (ఉదయం ప్రతినిధి_.**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా మారేపల్లి కవిత మల్లేష్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నాం గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నారు సోమవారం ప్రతి ఇంటికి తిరుగుతూ కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపియండి సోమనపల్లి గ్రామ ప్రచార అభివృద్ధికి సేవ కుడిలా పనిచేస్తానని గ్రామ ప్రజలను కోరడం జరిగింది అని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యంగా ముందుకు వెళతానని గ్రామ ప్రజలకు తెలుపుతూ ప్రచారంలో ముందుకు సాగిపోతున్నారు. ఈ కార్యక్రమంలోరమణ కుమార్ హరీష్ రాజు అంబాల అశ్వద్ధామ జమునమారపల్లి రాజు అనిల్ రమణ కుమార్ హరీష్ రాజు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 08 (ఉదయం జిల్లా ప్రతినిధి):**



బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ అధికారులకు ఆదేశించారు భూపాలపల్లి జిల్లా పోలీస్ కా ర్యా ల యం లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 6 గురి అర్జీదారులను స్వీకరించారు. వారి సమస్యలను వివరంగా తెలుసుకొని, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే ద్వారా పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వినతులను నమోదు చేసి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించేలా సూచనలు జారీ చేశామని పేర్కొన్నారు.బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యతగా పనిచేస్తున్నట్లు స్పష్టంచేశారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

**రాయపర్తి ,డిసెంబర్ 8(ఉదయం ప్రతినిధి):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లోప్రజలు తమ ఓటుతో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని మద్దతు ఇవ్వాలని సత్య నిష్ఠతో పనిచేసే నాయకులను గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కోరారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు జాటోత్ సరూప,కుస కవిత, కుందూరు ఉమా,నేతవత్ హరిణి, శీల హేమలత, సంకినేని సారయ్య,చెడుపాకయా కమ్మ,గూగులోతుజగన్,బద్దంసుగుణ,కనుకుంట్ల మంజుల,చిర్ర వేణు మద్దతుగా ప్రచారంలో గ్రామాలను సందర్శిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ముఖ్యంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కృషిని ప్రస్తావిస్తూ రైతు భరోసా రైతు భీమా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాల ప్రజల జీవితా



ల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు.అభ్యర్థులు ప్రజల మద్దతు పొందడానికి ఈ పథకాలు ఇంటింటికి చేర్చి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హామ్య నాయక్, కృష్ణమాచార్యులు , ఇంతల వీరారెడ్డి, కుందూరు గోపాల్ రెడ్డి, విక్రం రెడ్డి, ఎనగందుల మురళి, మాచర్ల ప్రభాకర్, చెవ్వ కాసినాద, మండల యూత్ నాయకులు పిరని ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శిలు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి

- డివిజన్ వెలమ పరపతి సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్ రావు.

**ఖానాపురం, డిసెంబర్ 8 (ఉదయం ప్రతినిధి):**

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన డివిజన్ వెలమ పరపతి సంఘం సభ్యుడు కోమండ్ల రామారావు భార్య కోమండ్ల సుమశ్రీ(34) గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని డివిజన్ వెలమ పరపతి సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెలమ పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి సంపత్ రావు, కార్యదర్శి



తక్కలపల్లి ప్రవీణ్ రావు, కార్యవర్గ సభ్యుడు పల్లెల్ల సోమేశ్వర్ రావు, సభ్యులు వీరమనేని సాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాడుతా

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

జయశంకర్ భూపాలపల్లి (మంథని),డిసెంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి):





నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాడుతానని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు సోమవారం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన సెంటిలియోన్, టీ వర్క్ కంపెనీల ఆఫీస్‌లను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసి రెండేళ్లు పూర్తి చేసుకున్నరని అన్నారు. రెండేళ్ల కాలంలో మంథనికి కేవలం రెండు సంస్థలు తీసుకువచ్చి గొప్పలు చెప్పుకున్నారని, రెండు సంస్థల్లో కేవలం 22మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీసీ ఎస్సీ, మైనార్టీ కులంలో పుట్టకపోయినా బ్రాహ్మణుడిగా పుట్టినా ఈ వర్గాల ప్రజలు మీ కుటుంబానికి 40ఏండ్లుగా అధికారం ఇస్తున్నారని అన్నారు రాజ్యాంగం ప్రకారం దేశంలో పదేండ్లు రిజర్వేషన్‌లు ఉండాలని, ఎక్కువైతే మరో పదేండ్లు ఉండాలని, అందరూ సమానంగా బతుకాలని, సమానంగా ఎదుగాలని రాసిపెట్టిన అంశం మీకు తెలుసో తెలియదో సమాధానంచెప్పాలన్నారు. 78ఏండ్ల స్వతంత్ర్యంలో 50ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని ఏలితే 40ఏండ్లుగా మంథని నియోజకవర్గాన్ని దుద్దిళ్ల కుటుంబం ఏలుతాందని అన్నారు. నేను లేనప్పుడు మా తమ్ముడు స్థానికంగా ఉండి కేసుల పెట్టంచడు కానీ నౌకర్లు ఇప్పస్తడు, అన్నం పెడుతాడని ఎమ్మెల్యే చెప్పాడని ఆరోపించారు అయితే మీ తమ్ముడి పేరు మీద ఆన్‌లైన్‌లో చూస్తే ఆరు కంపెనీలు కనిపిస్తున్నాయని, మరి అందులో నుంచి ఒక్క కంపెనీని కూడా ఇక్కడకు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యే మంథనికి తీసుకువచ్చిన సెంటిలియోన్ కంపెనీ ద్వారా 17మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. వారికి రూ.12నుంచి 15వేల జీతాలు ఇస్తున్నట్లు మాకు సమాచారం ఉందన్నారు.మీ కుటుంబానికి 40ఏండ్లుగా అధికారం ఇస్తే అమెరికా చైనా ఎక్కడెక్కడో దేశాలకు పోయి వందల కోట్లు తెస్తున్నా అనిచెప్పున్న మంథని ఎమ్మెల్యే అందులో ఒక్క రూపాయైనా మంథనికి తీసుకువచ్చాడా అని ప్రశ్నించారు. టీవర్క్స్ కంపెనీ అనేది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొప్పగా ఆలోచన చేసి మాజీ సీఎం, మాజీ మంత్రి ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వరంగ సంస్థలో మంథని ఎమ్మెల్యే అయ్య పోటో ఎందుకు పెట్టినట్లోనని అన్నారు. మీ సొమ్ముతో ఈప్రాంత ప్రజలకు చెంచడు నీళ్లు పోయకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు మీ తండ్రి పేరు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇస్తే మీ కుటుంబం మాత్రమే అమెరికా వెళ్లాలే కానీ ఇక్కడి వాళ్లు ఎవరూ వెళ్లకూడదన్నదే దుద్దిళ్ల ఆలోచన అని అన్నారు. మీ సొంత ఊరు ధన్వాడలోఒక బెంచీ వేయకుండా ఐదురూపాయల సాయం చేయకుండా ఒక్కరికి ఉద్యోగం ఇప్పించలేదన్నారు. తాను మంథని ఎమ్మెల్యేలా హైదరాబాద్‌లో పుట్టలేదని, ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా మేలు చేయాలన్నదే తన తపన అని, ఈ క్రమంలో మీ మెడలు వచ్చి ప్రజలకు పని చేయించడానికే మా పోరాటం అన్నారు. ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి అధికారంలోకి రావచ్చనే అహంకారం మంథని ఎమ్మెల్యేదని, కానీ నీరో చక్రవర్తిలాంటి వాళ్లే మట్టిలో కలిసిపోయారని, ప్రజలు చైతన్యం అవుతున్నారని ఆయన అన్నారు. తమపై ఎన్ని కుట్రలు చేసినా, తమ నాయకులను కొనుగోలు చేసినా, తమను జైలుపాలు చేసినా చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు, కంఠంలో చివరి శ్వాస ఉన్నంత వరకు దుద్దిళ్ల కుటుంబం వేల కోట్ల సంపాదనపై ఉన్న దృష్టి మీద సమాజాన్ని మెల్కొపేలా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు

- భిన్నత్వంలో ఏకత్వంపై విద్యార్థులకు అవగాహన.
- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీత.

ఖానాపురం, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):



మండలంలోని బుధరావుపేట గ్రామ శివారు మోడల్ స్కూల్లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పెరక సునీత తెలిపారు. అనంతరం భిన్నత్వంలో ఏకత్వంపై విద్యార్థులకు అవగాహన అవగాహన కల్పించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న మాజీ మంత్రి

- ఎర్రబెల్లి దయాకర్ రావు

'రాయపర్తి డిసెంబర్ 8(వుదయం ప్రతినిధి):



స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని, రాయపర్తి సర్పంచ్ అభ్యర్థి చందు లక్ష్మి మల్లయ్య లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలిని ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించి, సమావేశం లో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. మండలంలోని అభ్యర్థులు బండి రాజబాబు, పుల్ల కల్పన, జలగం మల్లయ్య, బల్లకారి యాకయ్య, వంగాల యాకమ్మ, గిరికే స్వప్న, మద్దతుగా గ్రామాలలో ప్రచారం చేసి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గుడిపూడి గోపాలరావు మండల చేరికల కమిటీ కన్వీనర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగ కుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, లేత ఆకుల రంగారెడ్డి, మండల నాయకులు అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవగాహన సదస్సు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్, డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :




క్షయ, ఎయిడ్స్‌పై అధికారుల సదస్సు లో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో నేడు ఎంజీఎం అకాడమిక్ హాల్ వరంగల్ నందు డిఏపిసిఓ యూనిట్ మరియు టీబి యూనిట్ వరంగల్ సిబ్బందితో సమన్వయ మీటింగ్ నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ, టీబీ అలర్ట్ ఇండియా, డిఏపిసిఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు ఒకదానికి ఒకటి సంబంధము ఉన్నదనీ ఆయన తెలిపారు.ఒక వ్యాధికి గురి అయిన వారు మరో వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో క్షయ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం పై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తో క్షయ ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు. డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ క్షయ వ్యాధులకు ముందుగా తగిన పరీక్షలు చేయించుకొని డాక్టర్ల ఆదేశాల ప్రకారము క్రమము తప్పకుండా చికిత్సలు తీసుకున్నట్లయితే వ్యాధులు ఎక్కువ శాతం తగ్గే అవకాశం ఉంటుంది. వ్యాధి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని అవగాహన కల్పించుకొని చికిత్సలు తీసుకోవాలని కోరారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, నిరంతర జ్వరము బరువు తగ్గిపోవడం రాత్రి చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం అలసట ఆడుకోవడానికి శక్తి లేకపోవడం కనిపిస్తాయి అని తెలిపినారు.

ఎయిడ్స్ వ్యాధి అపరిచితుల వ్యక్తులతో లైంగిక సంబంధాలు కల్పితమైన సూదులు రక్తమార్పిడి వలన వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ డిఏపిసిఓ యూనిట్ టీవీ యూనిట్లు సమన్వయముతో పనిచేసే అన్ని జిల్లాలలో వ్యాధిగ్రస్తులు విస్తరించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు.డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ టిబి ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ మోహన్ సింగ్ డిప్యూటీ డెమో అనిల్ కుమార్, క్షయ యూనిట్, డిఏపిసిఓ యూనిట్ నియంత్రణ సిబ్బంది, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బోనం సమర్పించిన మంథని

జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి);



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలంలోని బెగులూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జునస్వామి జాతరలో సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు పాల్గొని స్వామివారికి బోనం సమర్పించారు. గ్రామంలో రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తున్న క్రమంలో స్వామివారిని దర్శించుకుని బోనం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతుల ను నిర్వాహకులు, ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఓదెలు,సుంకే మధు,తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సమావేశం



- అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) :

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో పలు జిల్లాల జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకవర్గ సభ్యుల సమక్షంలో రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు.సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రక్తదానం సహా మానవతా సేవల్లో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న విశేష సేవలను కొనియాడారు. అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చే సహాయం అమూల్యమని పేర్కొన్నారు.అంతేకాకుండా,రాష్ట్ర పాలకవర్గానికి చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారులు నియామకాలపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా చైర్మన్లు, పాలకమండలి సభ్యులను త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసేలా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు.రాష్ట్రంలో అవసరమైన చోట్ల రెడ్ క్రాస్ సొసైటీలకు భూ కేటాయింపు, నూతన భవనాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలో వివరించనున్నట్లు తెలిపారు.తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నెలసరి ఆర్థిక సహాయ పథకం అమలు జరగేందుకు ప్రభుత్వం దృష్టికి తప్పక తీసుకువెళ్తానని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రెడ్ క్రాస్ సేవలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సమావేశం ముగింపులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించి, నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, తోట రాజశేఖర్, కె. ప్రసాద్ రావు, జనార్ధన్ రావు, మహేందర్ రెడ్డి, జిల్లా చైర్మన్లు గోలి అమరేందర్ రెడ్డి, ఎం. రాజేశ్వర్ రావు, మామిడి భీమ్ రెడ్డి, సాయి చౌదరి, భాస్కర్ రెడ్డి, వనజ రెడ్డి, వరప్రసాద్, కేశవ రెడ్డి, గంగేశ్వర్, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, రాజన్న, కోటేశ్వరి, రాధాకృష్ణ, విజయ్ , సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పల్లీవేట

- పల్లివేట దాతగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.
- ముఖ్య అతిథిగా జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్.
- అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగిన నర్సంపేట
- కార్యక్రమం నిర్వహణ శబరిమలై దేవాలయ మేల్ శాంతి, తాంత్రికవేత్త శంకరన్ నంబూద్రి

నర్సంపేట ,డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి;



పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం సిల్వర్ జూబ్లీ మండల పూజల మహోత్సవాల్లో భాగంగా సోమవారం అయ్యప్ప స్వామి పల్లి వేట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినారు. పల్లివేట, మహా అన్నదానదాతగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వ్యవహరించగా అయ్యప్ప స్వామి సర్వ సైన్యాధ్యక్షునిగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ వ్యవహరించారు. శ్రీ ధర్మశాస్త అయ్యప్ప దేవాలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ట్రస్ట్ కమిటీ సభ్యులఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పల్లివేట కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమ నిర్వహణ శబరిమలై దేవాలయ మేల్ శాంతి, తాంత్రికవేత్త శ్రీమాన్ బ్రహ్మశ్రీ, శంకరన్ నంబూద్రి, హైదరాబాద్ మహా శాస్త్ర సేవ సంఘం ట్రస్ట్ బాధ్యులు, గురుస్వామి డాక్టర్ సుధగాని రాజుగౌడ్, నర్సంపేట దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో కార్యక్రమాన్ని నిర్వహించినారు. గణపతి హోమం తోపాటు పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరిమలై నుండి హాజరైన వాయిద్య కళాకారులు, మనిషి వివిధ వేషాదారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అయ్యప్పస్వామి ఊరేగింపుగా పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణ పార్క్ వద్ద పూంగివనంలో తాంత్రిక వేత్త మేల్ శాంతి శంకరన్ నంబూత్రి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అయ్యప్ప స్వామి పల్లివేటలో భాగంగా మున్సిపాలిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సెట్టులో అచ్చ దయాకర్ అయ్యప్ప విగ్రహాన్ని తలపై ఎత్తుకొని వేటకు వెళ్లే విధానాన్ని ప్రదర్శించారు. పట్టణం మొత్తం కాషాయ రంగుతో చూడముచ్చటగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలదారులు భక్తులు చేపట్టిన అయ్యప్ప స్వామి శరణు ఘోషతో పట్టణం మారుమ్రోగింది. డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు రైతులు అన్ని వర్గాలు సుఖసంతోషాలతో విలసిల్లాలని స్వామిని వేడుకున్నట్టు తెలిపారు. మనం ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మం మనల్ని కాపాడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని కాపాడుటకై కంకణ బద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ కాట భాస్కర్, పలువురు అధికారులు, ప్రజలు రాజకీయ నాయకులు అన్ని వర్గాల వారు, దేవాలయ గురు స్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప మాలదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న, ఆయిల్ ఫామ్, మిర్చి రైతులకు మాత్రమేయూరియాపంపిణీ

- యాసంగి వరి పంట వేసుకునే రైతులు తొందరపడవద్దు.
- మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్.



ఖానాపురం, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):

ప్రస్తుతం మండలంలోని 21 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి వస్తున్న యూరియా మొక్కజొన్న, ఆయిల్ ఫామ్, మిర్చి పంటలు వేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వము యూరియాను అందజేస్తుందని యాసంగి వరి పంట వేసుకునే రైతులు తొందరపడి యూరియా తీసుకోవద్దని వారికి సంక్రాంతి పండుగ తర్వాత యాసంగి పంట పొలాలకు సరిపోను యూరియాను ప్రభుత్వం సప్లై చేస్తుందని తెలుపుతూ ప్రస్తుతము పైన పేర్కొన్న మూడు పంటలకు సంబంధించిన రైతులు మాత్రమే యూరియాను పంటలకు సంబంధించిన రసీదులు పంటల ఆరోగ్య దీపిక కార్డును తీసుకొని వచ్చి ఆయా కేంద్రాల వద్ద రైతులు యూరియాను తీసుకోవాలని మిగిలిన రైతులు తీసుకోకూడదని రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 4వేల ఎకరాలు మొక్కజొన్న పంటలు సాగవుతున్నాయని, 400 ఎకరాలు ఆయిల్ ఫామ్ పంటలు సాగవుతున్నాయని, 200 ఎకరాలు మిర్చి పంటలు సాగుతున్నాయని పైన పేర్కొన్న పంటలకు ఇప్పటివరకు 4వేల యూరియా బస్తాలను రైతులకు అందజేసినట్లు తెలుపుతూ, యాసంగి వరి పంటలు వేసుకునే రైతులు తొందరపడి ఇప్పుడే యూరియాను తీసుకొని స్టాక్ వేయకూడదని తెలుపుతూ, సంక్రాంతి పండుగ తర్వాత యాసంగి వరి పంటలకు సరిపోను యూరియా ప్రభుత్వం నుండి సరఫరా అవుతుందని మండల రైతులకు ఏవో తెలిపారు.

# మృతదేహానికి శ్రద్ధాంజలి

- కుటుంబానికి ఆర్థిక సహాయం
- స్వతంత్ర అభ్యర్థి అజ్మీర రాజునాయక్

ఖానాపురం, డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి):



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పిండి దూడయ్య(68) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని స్వతంత్ర సర్పంచి అభ్యర్థి అజ్మీర రాజునాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర వార్డు అభ్యర్థులు జంగిలి రాజ్ కుమార్, మహంకాళి నరేష్, జాటోత్ రాజేంద్రప్రసాద్, గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యక్రమాల సమాచారమివ్వాలి

- కార్పొరేటర్ సువర్ణ సురేష్, ఎస్ ఐ నరేష్..

వరంగల్ తూర్పు,(వుదయం ప్రతినిధి);



ఖిలా వరంగల్ తూర్పు కోట పరిధిలో ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు ఆ సమాచారమివ్వాలని మిల్స్ కాలనీ ఎస్సై లావుడ్యా నరేష్, 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అన్నారు. సోమవారం ఖిలావరంగల్ తూర్పు కోట అఖిల పక్షం ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, అనుమతి లేకుండా మద్యం విక్రయించినా, కొన్నా, జూదం తదితర అసాంఘీక కార్యకలాపాల సమాచారాన్నిస్థానిక పోలీసులకు అందించాలనిసూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసై జీవితాలను ఆగం చేసుకోవద్దనిసూచించారు. మత్తు పదార్థాలను అమ్మేవారు, కొనేవారిపై కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. వివరాలను మిల్స్ కాలనీ సీఐ 8712685119, ఎస్సై 8712685092 నంబర్లకు తెలియజేయాలన్నారు. కార్యక్రమం లో తూర్పు కోట అఖిలపక్ష నాయకులు కందిమల్ల మహేష్, సంగరబోయిన విజయ్, బోయిని దూడయ్య, నర్రా ప్రతాప్, గన్నారపు రమేష్, సుంచు జగదీశ్, సంగరబోయిన చందర్, బెడద వీరన్న, అర్షం రాంబాబు, వనపర్తి ధర్మరాజు, అల్లం కేశవరాజు, బోలుగొద్దు శ్రీనివాస్, ఏసిరెడ్డి రమేష్, నలివెల రవీందర్, తగరపు వేణు, బిల్ల రవి, మేకల కుమార్, కలకొట్ల కుమార్, బోలుగొద్దు అమృత్, నంద్రే అమర్, చింతం రమేష్, బిల్ల కిశోర్, సుంచు వీరన్న, రాజమల్లు, ప్రతాప్, బేర వేణు, బండి కృష్ణ, బేర నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి):



అంగరంగ వైభవంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, డీఈ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారు

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- ప్రతి అభ్యర్థి గెలుపు కోసమే పని చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి):



ఇప్పటికి గులాబీ కండువా తోపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు సోమవారం మహాదేవపూర్ మండలంలో పర్యటించిన అయన మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యనాయకుల కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు ఈసందర్భంగా ఆయన మాటాడుతు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని అని అన్నారు.పదేండ్లలో బీఆర్ఎస్ ప్రబుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందని,పల్లె ప్రగతికి బాటలు వేసిందనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు పర్చిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో గులాబీ కండువా వేసుకుంటే ఆదరిస్తూ, ఆశీర్వదిస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఇప్పటికి గులాబీ కండువా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత, నాయకులు శ్రీపతి బాపు, ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, అలీం, సల్మాన్ ఖాన్, తడకల రమేష్, హసీం, కృష్ణ, పోత వెంకటస్వామి, తోట మొగలి,మిన్ను, తోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి):



జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉన్నసందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, సంబంధిత విభాగాల సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై పౌర సరఫరాలు, సహకార, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న సందర్భంగా రైతుల నుండి వరి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వరి రాబడి గరిష్ట స్థాయికి చేరుతున్న ఈ సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ, ఆలస్యం జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కేంద్రాలకు తెస్తున్న వరిలో తేమ శాతం ప్రతిరోజు పరిశీలించి రిజిష్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీలు, తూకాలు, రిజిస్టర్లు ఇతర సామగ్రి సిద్ధంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే 24 గంటల్లో రైతులకు డబ్బులు జమ చేయబడతాయని, ట్యాబ్ ఎంట్రీలో జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. పీక్ సీజన్ సమయంలో ప్రత్యేక నిఘా బృందాలు ఫీల్డ్‌లో నిరంతరం పర్యటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి



మధిర,డిసెంబర్ 9(వుదయం ప్రతినిధి)మధిర మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం మధిర, ఖమ్మంపాడు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయిదీక్షిత్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మ రైతులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గంలో ఎక్కువ సర్పంచ్ స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది లింగాల కమల్ రాజ్



మధిర,డిసెంబర్9(వుదయం ప్రతినిధి)మధిర మండలంలోని అల్లినగరం వంగవీడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ పంచాయతీ సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు గాను స్థానిక నాయకులను కలిసి వారి గెలుపు కొరకు తగు సూచనలు ఇచ్చిన ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ముఖ్య నాయకులు మండల నాయకులు మధిర పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థి మందడపు రాణిని గెలిపించండి: కూనంనేని



మధిర, డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి)మండల పరిధిలోని మల్లారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని మందడపు రాణిని అఖండ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ప్రజలను అభ్యర్థించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు , జిల్లా నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని మందడపు రాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో మల్లారం ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధికి సిపిఐ జిల్లా నాయకులు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు సేవలను కొనియాడారు. కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిస్తేనే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి భర్త అడుగుజాడల్లో నడుస్తూ సర్పంచ్ గా పోటీ చేస్తున్న మందడపు రాణి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,మధిర మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు,ఇతర జిల్లా నాయకులు మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తోట దీపకల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం.. కొణిదెల నాగబాబు సతీమణి పద్మజ



మధిర, డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి)మధిర మండలం మాటూరుపేట జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ సర్పంచ్ అభ్యర్థి తోట దీపకలని గెలిపించాలని కోరుతూ మాటూరు పేటలో కొణిదెల నాగబాబు సతీమణి పద్మజ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా పద్మజ మాట్లాడుతూ ప్రజలకు చేసే సేవలోని చెప్పలేని ఆనందం తృప్తి ఉంటుందని జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ మాటూరుపేట గ్రామ జనసేన పార్టీ బిజెపి బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తోట దీపకలని ప్రజలకు మంచి చేయాలని ముందుకు వచ్చారు వారిని గెలిపించాలని కోరారు.దీపికల మాట్లాడుతూ సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే మాటూరు పేట అభివృద్ధికై ముందుకు నడుస్తానని జనసేన ఆశయాలతో ప్రజలకు చేదోడువాడగా ఉంటానని అనునిత్యం ప్రజల్లో ఉంటానని గ్రామంలో ఉన్న అనేక డ్రైనేజీ సమస్యలే కానీ అన్ని సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్,మండల నాయకులు భద్ర రామకృష్ణ జనసేన పార్టీ, బిఆర్ఎస్, బిజెపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక్కసారి గెలిపించి చూడండి... మీ ఆశయాలను నెరవేర్చుకోండి..




డిసెంబర్ 8/12/ వుదయం పినపాక నియోజకవర్గం ప్రతినిధి ముసలమడుగు గ్రామ పంచాయతీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగుగ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని సర్పంచ్ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి అంటూ సందేళ్ళ రామాపురం గ్రామం నూతనంగా పోటీ చేస్తున్న పూణ్యం సురేందర్ గ్రామంలో ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సందేళ్ల రామాపురం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న పూణెం సురేందర్ ని మీ అమూల్యమైన ఓటు వేస అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా సురేందర్మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులు ఉన్నాయనికాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వారు నన్ను ఆశీర్వదిస్తారని తెలిపారు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యంగా ముందుకువెళ్తానని తెలిపారు గ్రామ ప్రజల విశ్వాసంతో గ్రామస్తుల నమ్మకంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడానికిగ్రామస్తుల సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థిగా సర్పంచ్గా పోటీ చేస్తున్నట్లు పూనం సురేందర్.

## రామన్నపాలెం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జుంజునూరి నిర్మల అశోక్

వేంసూర్ డిసెంబర్8 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని రామన్నపాలెంలో గ్రామ పెద్దలు అభిమానులు మద్దతుదారులు బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జుంజునూరి నిర్మల అశోక్ మద్దతుదారులు గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు కలిసి అడసర్ల పాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ వేశారు. తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాభివృద్ధి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చేస్తానని తెలిపారు.

## ప్రజల మనిషి వీరన్నను గెలిపించండి.. అడ్వకేట్ రాధాకృష్ణ



భద్రాద్రి కొత్తగూడెం (వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికలలో భాగంగా రంగంలో ఉన్న అభ్యర్థులంతా ప్రచారంలో మునిగారు. చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వీరన్న ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజల మనిషిగా ముద్ర వేసుకున్న వీరన్న గెలిపించాలని చుంచుపల్లి తండాకు చెందిన అడ్వకేట్ రాధాకృష్ణ పిలుపునివ్వడంతో పంచాయతీలో చర్చని అంశంగా మారింది. యువ నాయకుడు వీరన్న గత ఐదేళ్లలో గ్రామంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు ప్రజలతో అతడి అనుబంధం ఎనలేనిదిగా ఉందన్నారు. 2019లో పోటీచేసి రెండో స్థానంలో నిలిచిన వీరన్న ప్రజల మధ్యనే ఉండి వారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వీరన్న విజయానికి చాలా దగ్గరగా వచ్చి త్రుటిలో రెండో స్థానంలో నిలిచాడని గుర్తుచేశారు. ఎన్నికల్లో గెలవకపోయినా తన బాధ్యతను వదలలేదని వివరించారు. ప్రజలు సమస్యలతో వస్తే వారికోసం నిలబడ్డ వ్యక్తి వీరన్న అని పేర్కొన్నారు. గ్రామస్తుల కష్టసుఖాల్లో కలిసి నడిచే వ్యక్తిగా వీరన్నకు చుంచుపల్లి తండాలో పేరు ఉందని తెలిపారు. అధికారం లేకపోయినా సేవ చేయగలగడం ఒక నాయకుడి నిజమైన పరీక్ష అన్నారు. ఆ పరీక్షలో వీరన్న నిలబడ్డాడని ఆయనను చుంచుపల్లి తండా వాసులు ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పారదర్శకత, గ్రామంలో అవినీతి రహిత విధానాలపై చర్చలు జరుగుతున్న ఈ దశలో యువ నాయకత్వం అవసరమని పలువురు భావిస్తున్నారని ఆయన అన్నారు.గ్రామంలోని ప్రస్తుత సమస్యలను అర్థం చేసుకుని వాటికి ప్రత్యామ్నాయాలను సూచించే నాయకత్వం అవసరమని రాధాకృష్ణ పేర్కొనడం ప్రత్యేకంగా నిలిచింది.

## లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి



గద్వాల డిసెంబర్ 08 (వుదయం ప్రతినిధి) డిసెంబర్ 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ కాదగిన వీలైననీ ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత గారు పేర్కొన్నారు. సోమవారం గద్వాల కోర్టు ఆవరణలో జాతీయ అదాలత్ నిర్వహణపై పోలీసు అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. ఠాణాలు కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరగకుండా ఇరు వర్గాలను సమన్వయపరచి క్రిమినల్ కేసుల రాజి విషయమై వారిలో అవగాహన కలిగించాలన్నారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు సమయం వృధా కాకుండా రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ టి లక్ష్మి , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.వి.హెచ్ పూజిత, జూనియర్ సివిల్ జడ్జి డి. ఉదయ నాయక్, ఏ.పి.పి సంజన, ఏ.పి.పి భవాని, అడిషనల్ ఎస్పీ కే. శంకర్, సి.ఐ లు, స్టేషన్ ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరుమాల గ్రామ సర్పంచ్ గా ఇంద్రా దేవిని గెలిపించండి



గద్వాల డిసెంబర్ 08 (వు దయం ప్రతినిధి)పరమాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఇంద్ర దేవి ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించించాలని ప్రజలను కోరారు. ఓట్ల కోసం కష్టపడేవాడు కాదు, ఓటేసిన వాడి కోసం కష్టపడేవాడే సర్పంచ్ కావాలి అని తెలిపారు. నడిగడ్డ జోగులాంబ గద్వాల జిల్లాఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆశీస్సులతో పరుమల గ్రామాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసే సర్పంచిని గెలిపిద్దాం అభివృద్ధికి ఓటేద్దాం.ఇతరులు గెలిస్తే అభివృద్ధి జరగదు ఎందుకంటే వాళ్లకి సీఎం సహకారం ఎమ్మెల్యే సహకారం అసలు లేదు మన ఇంద్ర దేవి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారం ఉంది. అందుకని పరుమల గ్రామ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి మన గ్రామానికి ఎమ్మెల్యే సహకారం లేనిదే గ్రామం అభివృద్ధి జరగదు. ఉంగరం గుర్తు కి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం మన పరుమల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.

## పోస్టల్ బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



గద్వాల డిసెంబర్ 8(వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లాలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో బాగంగా మొదటి విడత లో 11వ తేదీన జరగబోయే ఎన్నికలకు సంబంధించి కేటి దొడ్డి గ్రామంలోని పోస్టల్ బ్యాలెట్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ సందర్శించారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## రాజు ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ డిసెంబర్ 8(వు దయం ప్రతినిధి) కర్నూల్ జిల్లా కేంద్రంలోని రేణుక హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజోళి మండలం తుమ్మిళ్ళ గ్రామానికి చెందిన రాజు అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు వెళ్లి పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## జాలముడిలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని రాజేశ్వరి విస్తృత ప్రచారం



మధిర, డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి) జలుముడి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని రాజేశ్వరి విస్తృత ప్రచారం నిర్వహించారు. జాలిముడిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రాజేశ్వరి ఆధిపత్యం తథ్యం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు పల్లపోతు ప్రసాదరావు,చల్లా శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఐలూరి రాజేశ్వరి గెలుపు ఖాయమని అన్నారు. జాలముడి గ్రామ సర్పంచ్ ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి ఐలూరి రాజేశ్వరి ప్రజాదరణ ఊపందుకుంది. గ్రామంలో జరిగిన ప్రచార యాత్రకు వచ్చిన స్పందనను పరిశీలించిన పరిశీలకులు పల్ల పోతు ప్రసాదరావు,చల్లా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. జాలముడి ప్రజల స్పందన చూస్తే రాజేశ్వరి గెలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్న నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాజేశ్వరి ఈసారి ప్రజల మద్దతుతో గెలుస్తుందనే స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి అన్నారు. ప్రచారంలో ప్రతి ఇంటి నుండి లభిస్తున్న మద్దతు, కాంగ్రెస్ క్యాడర్ లో ఉత్సాహం గెలుపు వైపు స్పష్టమైన అడుగులు అని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

## అధికారులు పూర్తి బాధ్యతతో ఎన్నికలు నిర్వహించాలి... కలెక్టర్ ఇలా త్రిపాఠి



తుంగతుర్తి (శాలిగౌరారం) డిసెంబర్ 8,(వుదయం ప్రతినిధి): ఎన్నికల నిర్వహణలో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎటువంటి లోపాలు కనిపించిన వెంటనే సరిదిద్దుకొని పని చేయాలనీ జిల్లా కలెక్టర్ అన్నారు.సోమవారం రోజు నల్లగొండ జిల్లా,శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఎన్నికల పోలింగ్ సామాగ్రిని ,పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు.పోలింగ్ ఏర్పాట్లపై అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతుల్లో ఉండాలన్నారు.పోలింగ్ సిబ్బందికిఅవసరమైన సామాగ్రి పంపిణీ ఆలస్యం లేకుండా నిర్వహించాలని,పోలింగ్ మెటీరియల్ పంపిణీ ,స్వీకరించే ప్రక్రియలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్పష్టమైన మార్గ దర్శకాలు ఇవ్వాలన్నారు.రిసీవింగ్ కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులు స్వీకరణ సమయంలో ఏవైనా గందరగోళాలు ఏర్పడకుండా పటిష్ట నియంత్రణ చర్యలు తప్పనిసరి అని అధికారులకు సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిరంతరం ఉండాలని,ప్రవేశ నిష్కరణ ద్వారాల వద్ద క్యూలైన్ వ్యవస్థను అమలు చేయాలని, సీసీ కెమెరాలు ద్వారా కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించకుండా ప్రతి అధికారి తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. సమన్వయం, శీఘ్ర స్పందన, పారదర్శకత ఇవే ఎన్నికలకు విజయవంతమైన మూలాధారాలని స్పష్టంగా తెలిపారు.అదేవిధంగా తాగునీరు, విశ్రాంతి గదులు, పారిశుద్ధ వసతులు ,వైద్య సౌకర్యాలు ర్యాంపులు, లైటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి వెంకటయ్య, ఆర్డీవో వై అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, శాలిగౌరారం తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మనోపాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ డాక్టర్ జె సంధ్యా కిరణమై



అలంపూర్ డిసెంబర్ 8(వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా మనోపాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమ మానస ఆధ్వర్యంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణమై సందర్శించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి ఆల్ ప్రోగ్రామ్స్ పై రివ్యూ తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ పీహెచ్సీ సాధారణ డెలివరీల యందు, ఓపి సేవలు, ల్యాబ్ , ఫార్మసీ అన్ని సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు అందరూ సమయపాలన పాటించి విధుల యందు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అంతేకాక, మాత శిశు సంరక్షణ సేవలు, గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు , ప్రభుత్వ ఆసుపత్రులకు డెలివరికి వెళ్లేటట్లు మోటివేషన్ చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించవద్దని,అదేవిధంగా ఎన్సీడీ స్క్రీనింగ్ 30 సంవత్సరాల పైబడిన వారందరికీ స్క్రీనింగ్ నిర్వహించి ఆన్లైన్ చేయాలని మిగిలిన నాలుగు నెలలలో ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని తెలిపారు.ఒక్కొక్క సబ్ సెంటర్ యొక్క డెలివరీలను అడిగి తెలుసుకున్నారు. మొదటి ప్రైమ్ మినిస్టర్ నందు టార్గెట్ ప్రకారంగా నమోదు చేయాలని, పిఎన్సి విజిట్లు చేయాలని తెలిపారు. టీబీ,లేప్రోసి, పాలియేటి ఒకేర్ క్యాన్సర్ పేషెంట్ల యొక్క జాబితా నందు ఉన్న వారిని జిల్లా ఆస్పత్రులకు పంపితే అక్కడ ట్రీట్మెంట్ నమోదు చేసుకుని సేవలు అందిస్తారని అన్నారు.అదేవిధంగా జిర్యాట్రిక్ సేవలు, 60 సంవత్సరములు పైబడిన వారు వృద్ధులను జిల్లా ఆసుపత్రిలో 20 పడకల వసతులు ఉన్నాయని ఏ ప్రాబ్లం వచ్చిన అక్కడికి రెఫర్ చేయాలని తెలిపారు. ప్రతి ప్రోగ్రాం నందు 100% లక్ష్యాలను పూర్తి చేసి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం పిహెచ్సి నందు ప్రతి వార్డును సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.ఈ రివ్యూ మీటింగ్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్ హేమ మానస,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సూపర్వైజర్లు, అక్కమ్మ చంద్రన్న , పీహెచ్ఎన్ హెలెన్, ఫార్మసిస్ట్ తిరుమలేష్, స్టాఫ్ నర్సులు, వివిధ సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇటీ మీటింగులో పాల్గొన్నారు.

## నేను బలపరిచిన అభ్యర్థులను సర్పంచులు గా గెలిపించండి..ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల డిసెంబర్ 8(వు దయం ప్రతినిధి) గద్వాల నియోజకవర్గం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ధరూర్ మండల పరిధిలోని నెట్టెంపాడు, నాగర్ దొడ్డి , మాల్ దొడ్డి, గార్లపాడు, ఖమ్మంపాడు గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే మా తరపున బలపరిచిన అభ్యర్థులకు గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి చెందాలంటే గ్రామ సర్పంచులు మనవాళ్లు గెలవాలని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్య వలన ధరూర్ మండల ప్రాంతంలోని ముంపు గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాతనే నాగర్ దొడ్డి, రేలంపాడు, ఆలూరు, ఆర్ అండ్ ఆర్ సెంటర్ గా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ నుండి అన్ని మౌలిక సదుపాయాలు ఇండ్ల పట్టాలను ఇండ్ల నిర్మాణం చేయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలోని మౌలిక సదుపాయాలు సి.సి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం విద్యుత్ పాఠశాలలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందువులకు దేవాలయం దగ్గర ముస్లింలకు మసీదుల దగ్గర క్రిస్టియన్ల కు చర్చి దగ్గర కమిటీ హాల్లను నిర్మాణం చేసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగం గా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు సబ్సిడీ గ్యాస్, సిలిండర్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించి ఇవ్వడం జరి గింది. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం అందిం చడం జరిగింది. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ధార మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం మహిళలకు వివిధ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించారు. అదేవిధంగా మండలానికి బస్సు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ కేంద్రంప్లాంటు ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అం దించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. గార్లపాడు గ్రామంలో ఎన్నికల తర్వాత అర్హులైన ప్రతిఒక్కరికి ఇండ్లపట్టాలను ఇస్తానని అని తెలిపారు. మీ మీ గ్రామాలలో మేము బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటునునెల 11-12-2025 రోజునఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రామి రెడ్డి, మాజీఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణయ్య సార్, నాయకులు కురుమన్న , భీమ్ రెడ్డి, బషీర్, భీమ్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, రాజు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి -జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ డిసెంబర్ 8 (వుదయం ప్రతినిధి)గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. రాజాపూర్, నవాపేట్ మండలాలలోప్రిసైడింగ్ అధికారులకు (పి.ఓ) లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సోమవారం జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.శిక్షణలో పాల్గొన్న పిఓ లను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఎన్నికల సామగ్రి తీసుకునేటప్పుడు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ఇతర ఎన్నికల సామాగ్రి సరిగ్గా ఉందా లేదా అని ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా, బ్యాలెట్ పేపర్లు అన్ని సరిగ్గా ఉన్నాయా, ఏవైనా చినిగి ఉన్నాయా, సీరియల్ నంబర్లు సరిగ్గా ఉన్నాయా లేవా చూసుకోవాలని అన్నారు. పి ఓలు బ్యాలెట్ పేపర్ అకౌంట్ ను సరిగ్గా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంటకు ముగుస్తుంది కనుక, పీ ఓ లు వెంటనే బ్యాలెట్ బాక్స్ ను సరిగ్గా సీల్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించాలని అన్నారు. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు(కౌంటింగ్) ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ముగియగానే గెలిచిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు (సర్టిఫికెట్లు) జారీ చేసి అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహించాలని ఆమె తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు,ఓటములకు ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా పరిగణిస్తారు కాబట్టి పిఓలు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా ఎన్నికల నియమావళిని పాటిస్తూ, ఎటువంటి తప్పులు దొర్లకొండ ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రాజాపూర్,నవాబ్ పేట ఎం.పి.డి.ఓ కార్యాలయంల లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల ను కలెక్టర్ సందర్శించారు.ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని అన్నారు.కలెక్టర్ తో పాటు ఎం.పి.డి.ఓ,తహశీల్దార్,మనల అధికారులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటిన 102 వాహన సిబ్బంది పంజాల సురేష్




ధర్మపురి డిసెంబర్ 08(వుదయం విలేకరి): ధర్మపురి సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి బుగ్గారం గ్రామానికి డెలివరీ పేషెంట్ను తరలించిన 102 అం బులెన్స్ సిబ్బంది తన నిజాయి తీతో ఆదర్శంగా నిలిచారు. డెలివరీ పేషెంట్ను బుగ్గారం గ్రామానికి సురక్షితంగా చేరవేసి తిరిగి ధర్మపురి ఆరోగ్య కేంద్రానికి వచ్చిన అనంతరం, నియమిత వాహన తనిఖీ సందర్భంగా 102 వాహనం క్యాబిన్లో ఒక బ్యాగు గుర్తించారు. వెంటనే సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, ఆ బ్యాగులో రూ.10 వేల నగదు ఉన్నట్లు తెలిసింది. సిబ్బంది ఆ మొత్తాన్ని యథావిధి గా పేషెంట్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా పేషెంట్ తండ్రి, బుగ్గారం మాజీ ఉపసర్పంచ్ పొన్నం సత్తయ్య 102 వాహన సిబ్బంది నిజాయితీని అభినందిస్తూ ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతా ల్లో అత్యవసర సేవలనుఅందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తున్న 102 సిబ్బంది పై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తన నిజాయితీని చాటు కున్న 102 వాహన పైలట్ పంజా ల.సురేష్ ను ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, జిల్లా మేనేజర్ ఐలయ్య లు అభినందించారు.

## ఎన్నికల్లో అధికారుల పోలింగ్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



సిద్దిపేట, 08 డిసెంబర్ (వుదయం ప్రతినిధి) జిల్లాలోని మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో గజ్వేల్ మండలంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన 3 గ్రామాలు శ్రీగిరిపల్లి, సింగాటం, జాలిగామా గ్రామాల పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గజ్వేల్ మండలంలో 3 గ్రామాలు పోలింగ్ స్టేషన్లు శ్రీగిరిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సింగాటం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జాలిగామా గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటి వసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని లైవ్ వెబ్ కాస్టింగ్ కొరకు నెట్ కనెక్షన్ ఉండే విదంగా చూసుకోవాలి. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఎంపిడిఓ లను ఆదేశించారు. ఓటర్ స్లిప్ పంపిణీ 100 శాతం చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 119 ఫిర్యాదులు

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 119 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరిత గతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి.

### వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

– సర్వ శిక్ష అభియాన్ లో ప్రభుత్వ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి రూ. 1 లక్ష తీసుకొని గూడూరు కు చెందిన సుధాకర్ ఫేక్ ఆర్డర్ కాపీ ఇచ్చి 2 నెలలు పని చేయించుకుని మోసం చేశాడని కర్నూలు, శ్రీరామ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు.

– ఇద్దరు కుమారులు ఉన్నారు . నాకు అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటేశారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నాకు అన్నం పెట్టే విధంగా చూడాలని , న్యాయం చేయాలని గూడూరు కు చెందిన అంజనమ్మ ఫిర్యాదు చేశారు.

– కర్నూలు ఆర్మీ ఎన్సీసీ క్యాంటీన్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని కర్నూల్ కు చెందిన కాశీం వలి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన భారతి ఫిర్యాదు చేశారు.

– కర్నూల్ , వెంకాయ పల్లె దగ్గర ఉన్న 1 ఎకర 40 సెంట్ల మా భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్, మిలటరీ కాలనీ కి చంద్రమ్మ ఫిర్యాదు చేశారు.

– కర్నూలుకు చెందిన బొజుగు కిషోర్ రూ. 11 లక్షల 10 వేలు తీసుకొని హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని, ఫేక్ లెటర్ ఇప్పించి మోసం చేశాడని హైదరాబాద్ కు చెందిన దీప ఫిర్యాదు చేశారు.

– పవన్ రెసిడెన్సి ఓనర్స్ వాట్సప్ గ్రూప్ లో నన్ను అవమానిస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూల్ కు చెందిన జ్ఞానేశ్వర గుప్తా ఫిర్యాదు చేశారు.



– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం, శ్రీధర్ లు పాల్గొన్నారు.




## నేడు ఆర్‌సిపి 10 వ ఆవిర్భావ దినోత్సవం

### ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** రాయలసీమ అభివృద్ధి కోసం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిదని, ఈ పది సంవత్సరాలు రాయలసీమ అభివృద్ధి కోసమే పని చేసిందని, భవిష్యత్తు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టనుందని,రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్సిపి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాయలసీమ ప్రాంతం పేరు గొప్ప ఊరు దిబ్బగా అన్నట్టు, గతంలో పనిచేసిన అనేకమంది ముఖ్యమంత్రి రాయలసీమ వారే అయినప్పటికీ రాయలసీమ ఎందుకు ఎడారిగా మారిందో! ఎందుకు నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతుందో! విద్య వైద్యం ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు, దేశాలకు వలసలు వెళ్లటానికి ఎవరు కారకులని ఆయన ప్రశ్నించారు.అధికార దాహం కోసం కూర్చున్న కొమ్మనే నరుక్కున్న గనులు మన నేతలని ఆయన అన్నారు.అందరూ ముఖ్యమంత్రులు రాయలసీమ అభివృద్ధి కోసమే పనిచేసుంటే! ఈరోజు ఎందుకు వెనకబడినదని ఆయన విమర్శించారు.ఆనాడు విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సీమవాసులందరూ వారితో కలిసి పోరు చేసి సాధించుకున్నారని, ఇప్పుడు కడప ఉక్కు రాయలసీమ హక్కు అని నినాదాలు ఇచ్చే వారే కరువయ్యారని ఆయన పెదవి విరిచారు.పాలకులు చేసిన తప్పులనే మళ్లీమళ్లీ చేస్తున్నారని, ఆనాడు హైదరాబాదును అందరూ అభివృద్ధి చేసి వట్టి చేతులతో ఇక్కడికి వచ్చిన సంగతి మరచిపోయి, మళ్లీ ఇప్పుడు అమరావతి పేరుతో ఉన్నవన్నీ అక్కడికే తరలిస్తున్నారని ఇది కూడా ఏదో ఒక రోజు చేతులను జేబులో పెట్టుకుని వచ్చే రోజులు వస్తాయని, దీనిని గుర్తించక ఇలానే చేసుకుంటూ పోతే చివరికి సీమలో మిగిలేది సమాధులేనని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో రాయలసీమ కోసమే పనిచేసే పార్టీలు ఎంతైనా అవసరమని భావించి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేశామని, రాయలసీమ అభివృద్ధి కోసమే పనిచేస్తున్న ఈ పార్టీకి భవిష్యత్తు రోజులలో ప్రజా ఆదరణ మరింత పెరుగుతుందని, ప్రజలందరిని ఐక్యం చేసి రాయలసీమ అభివృద్ధి కోసం ప్రభుత్వాలను నిలదీస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్ది రామయ్య, ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాష, కార్యదర్శి వర్గ సభ్యులు మదగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :**పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ వీకర్ సెక్షన్ కాలనీ లోని "ప్రాథమిక ఆరోగ్యకేంద్రం" ను తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ, నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ జనార్ధన్ ఆచారి,రాష్ట బీసీ సెల్ కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,నాగేశ్వర రావు,ఖాదర్,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ నగరం కోసం అందరూ కృషి చేయాలి

### కమిషనర్ మనోజ్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలంటే అందరు సహకారం అవసరమని కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగర పర్యటనలో భాగంగా ఆయన హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ 30వ డివిజన్ పర్యటించారు. ఈ సందర్భంగా సెవెన్ రోడ్స్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్, గోకుల్ లాడ్జ్ సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లను సందర్శించి, ఆయా ప్రాంతాల్లో సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే ప్రధాన రహదారులన్నీ ఉదయం 6 గంటల లోపు శుభ్రం చేయాలని, వీధులలో చెత్త తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ , సెక్రటరీలు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :** అనంతరం మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల సర్వే పారదర్శకంగా నిర్వహించి రక్తపోటు,షుగర్,క్యాన్సర్ తదితర వ్యాధి లక్షణాలు గుర్తించడంపై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర స్తాయి సిబ్బంది క్షేత్ర స్టయిలో పర్యటించి ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలన్నారు, జీవనశైలి వ్యాధులపై మరియు ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్. నవీన్ కుమార్,, సామజిక ఆరోగ్య అధికారి శ్వేత, సచివాలయ ఆరోగ్య కార్యకర్త భారతి , ఆశా కార్యకర్తల మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి

### కమిషనర్ మనోజ్ రెడ్డి

**కడప, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నగరపాలక అధికారులు త్వరగా పరిష్కరించాలని కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా నగర ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిపై సంబంధిత శాఖాధికారులతో చర్చించారు. ప్రజల సమస్యలు పరిష్కారం పై అలసత్వం వహించవద్దని సంబంధించిన అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ , సూపరింటెండింగ్ ఇంజినీర్ చెన్నకేశవ రెడ్డి , డెప్యూటీ కమిషనర్ రాంబాబు , సిటీ ప్లానర్ శ్రీమతి శైలజ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి :**విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా పిలుపునిచ్చారు, హలో యువత మేలుకో మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో అనే నిదానంతో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లని సోమవారం నాడు పోలీస్ స్పందన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా హుస్సేన్ పీరా మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు పట్టుకునే మత్తు పదార్థాల రవాణా కేసులో అధిక శాతం యువకులే పట్టుబడుతున్నారని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులు యువకులు చిన్న వయసు నుండే డ్రగ్స్, గంజాయి, గుట్కా, మద్యం లాంటివి సేవించడం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా విద్య ఉద్యోగం భవిష్యత్తు దెబ్బతినడంతో పాటు చిన్నచిన్న ఆనందాలు, సమాజశాంతి శాశ్వతంగా దెబ్బతింటుందని ఆయన అన్నారు, విద్యార్థులు యువకుల ప్రవర్తన పైన తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించాడు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో యువకుల్లో మత్తు పదార్థాలు వాడకం వల్ల జరిగే అనర్థాల పైన అవగాహన కల్పించేందుకు పోస్టర్లు కరపత్రాలతో ప్రచారం చేయడం అభినందించదగ్గ విషయమని ఆయన తెలిపారు యువతను తప్పుదోవ పట్టించే గంజాయి మాఫియా, వ్యాపారులు అక్రమ దందాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ప్రతి విద్యార్థి,యువకుడు కుటుంబం, విద్యాసంస్థలు, సమాజం కలిసి పని చేస్తే గంజాయి డ్రగ్స్ రవాణా ను పూర్తిగా అరికట్టవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మాదకద్రవాలు వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విద్యార్థుల్లో యువకుల్లో అవగాహన కలిగించేందుకు జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వరకు ప్రతి స్కూలు, కాలేజీ, వాడ వాడలో మండల లో, ప్రచారం నిర్వహించడంతోపాటు సెమినార్లు, ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు మత్తు పదార్థాల వ్యసనం ఒక వ్యక్తి సమస్య కాదని అది కుటుంబం, సమాజం పైన, ప్రభావం చూపే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున యువకులు ఆలోచించి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చదువు పైన, క్రీడల వైపు దృష్టి సారించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీధర్, చాంద్ బాషా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగరనాయకులు చంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


### గోదావరి పుష్కరాల నాటికి

## కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు పూర్తి

- మంత్రి కందుల దుర్గేష్
- అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల మౌలిక వసతుల కల్పనకు కృషి
- కోటసత్తెమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని సారె సమర్పణ
- పట్టణంలోని నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహణ
- నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని ప్రార్థన



**నిడదవోలు డిసెంబర్ 8 వుదయం ప్రతినిధి** కోట సత్తెమ్మ ఆలయ ఆధునికీకరణ పనులు చేపట్టి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలంలోని తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ్మ తల్లి దేవాలయాన్ని తిరునాళ్ళ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ దర్శించుకున్నారు. శంఖ చక్ర గద అభయ హస్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయంభూ విగ్రహంతో త్రిశక్తి స్వరూపిణిగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి మంత్రి దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు. భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న అమ్మవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యం కోసం కోటసత్తెమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం నిడదవోలు పట్టణంలో వేంచేసి ఉన్న నంగాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పళ్లు సమర్పించారు. ఈ సందర్భంగా మేళతాళాలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య కోటసత్తెమ్మ ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రి దుర్గేష్ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి దుర్గేష్ తో పాటు నిడదవోలు మున్సిపాలిటీ చైర్మన్ భూపతి ఆదినారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా ఆశీర్వదించాలని స్థానికంగా కొలువైన శక్తి స్వరూపిణులు కోటసత్తెమ్మ తల్లి, నంగాలమ్మ తల్లిని మంత్రి దుర్గేష్ ప్రార్థించారు.



## వైసీపీ గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు

**పెండ్లిమర్రి, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, పాత సంగటి పల్లె పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు సమావేశాన్ని వెల్లటూరు ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి స్వగృహ పరిసర ప్రాంతంలో మండల కన్వీనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం విశేషం..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి కడప జిల్లా అధ్యక్షుడు పోచం రెడ్డి వీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నరేన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేయటానికి గ్రామస్థాయి నుంచి కమిటీల రూపంలో బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారని, ఈ కమిటీ నిర్మాణ ప్రక్రియను రాష్ట్రంలో తొలిసారిగా కడప పార్లమెంటు లోని కమలాపురం నియోజకవర్గంలో ప్రారంభించటం గర్వకారణం అని తెలిపారు.. ఏర్పాటు చేసే కమిటీలు రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షిస్తూ ఈనెల 15 వ, తేదీ లోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించినట్లు తెలిపారు.. ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని కోరారు కమిటీల్లో ఉండే కార్యకర్తల డేటా నేరుగా జగనన్న డాష్ బోర్డుకి లింక్ అవుతుందని సంక్రాంతి కల్లా వారికి పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. అలాగే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు ఈ కమిటీలు అవిశ్రాంతంగా పోరాడాలని, పనిచేయాలని పిలుపునిచ్చారు.. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్ర బిందువుగా ఉంటారని రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని నమ్మకంగా చెప్పారు. ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శిస్తూ పేదల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు



## ఎంపీ రమేష్ నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

**రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజకీయ ప్రముఖులు, నాయకులు**

**పోట్లదుర్తి, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలో అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ నాయుడు మాతృమూర్తి రత్నమ్మ పెద్దకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు వైయస్సార్ కడప జిల్లా పోట్లదుర్తి గ్రామం నందు సీఎం రమేష్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఇటీవల రత్నమ్మ అనారోగ్యంతో మృతిచెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ, రత్నమ్మకు సద్గతులు ప్రాప్తించాలని ఆకాంక్షించారు. తన బిడ్డలను వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాలలో రాణింప చేసేలా తల్లి రత్నమ్మ తీర్చిదిద్దారని, వారు రానున్న రోజులలో దేశానికి మహత్తర సేవలు అందించాలని కోరారు. అనంతరం సీఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, మంత్రులు అచ్చెనాయుడు, చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, ఎమ్మెల్సీ గ్రీష్మ, పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



## టీటీడీ కళ్యాణ మండపాలను పరిశీలించిన పులివెందుల బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి

**పులివెందుల, డిసెంబర్ 08, (వుదయం ప్రతినిధి)** పులివెందుల నియోజకవర్గంలోని టీటీడీ కల్యాణ మండపాలను పరిశీలించేందుకు బీజేపీ నేత, టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పులివెందుల టీటీడీ కల్యాణ మండపం వద్ద వారికి కూటమి నాయకులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సాయి కృష్ణా రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీడీ కల్యాణ మండపాలను వెంటనే పూర్తి చేయాలని టీటీడీ కల్యాణ మండపాలు 80% పూర్తి అయ్యినాయి మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కొరడమైనది .దీనివల్ల సామాన్య, మధ్యతరగతి భక్తులు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలు వెచ్చించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేశ్వర రెడ్డి, నవీన్ ,ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆన్ ది జాబ్ ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేత

**కర్నూలు డిసెంబర్ 8 వుదయం న్యూస్ ప్రతినిధి:** కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల కు చెందిన సీజ్ మరియు ఈ ఈ టీ విభాగాల విద్యార్థులు ఒక నెలపాటు నిర్వహించిన ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజెట్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (గ్ఫరేక్), కర్నూలులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించబడింది. ఒక నెల రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో కంప్యూటర్ & ఐటీ ఫండమెంటల్స్, ఎం.ఎస్. ఆఫీస్, టెక్నికల్ స్కిల్స్, వర్క్ ప్లేస్ ప్రాక్టీసెస్ వంటి అంశాలపై విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస రెడ్డి శనివారం నాడు పుల్లారెడ్డి కళాశాల కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించిన కార్యక్రమం లో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనర్ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన లెక్చరర్లు వై.వి. రామకృష్ణ, డి. మల్లికార్జున పార్థ సారధి పటేల్, విద్యార్థుల హాజరు, నేర్చుకున్న నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులను పరిశీలించి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ.. వొకేషనల్ విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సాధించడానికి ఈ తరహా శిక్షణలు ఎంతో సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులు గ్ఫరేక్ మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి కు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త ఏడాదిలో బంగారం ధర ఎలా ఉంటుంది?



బంగారం ధరలు గణనీయంగా తగ్గే అవకాశం తక్కువగానే ఉన్నాయంటున్నారు. ధరలు తగ్గినప్పుడల్లా భారతదేశం, ఆసియా ఆభరణాల మార్కెట్లు, దీర్ఘకాలిక పెట్టుబడిదారులు తమ కొనుగోళ్లను పెంచుకుంటారని, ఇది ధరలకు మద్దతు ఇస్తుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. 2025 ప్రారంభం నుండి, బంగారం ధరలు క్రమంగా పెరిగాయి. వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. 2025 లో అత్యధిక దిగుబడినిచ్చే ఆస్తులలో బంగారం ఒకటి. పెరుగుతున్న బంగారం, వెండి ధరల వల్ల మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ప్రభావిత మయ్యారు. తత్ఫలితంగా, 2026 కొత్త సంవత్సరంలో బంగారం ధరలు ఎలా ఉంటాయో అని అందరూ ఆలోచిస్తున్నారు. ప్రపంచ బంగారు మండలి ఇప్పుడు బంగారం రేటుకు సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది బంగారం ధరలను పెంచడానికి మూడు కీలక అంశాలు దోహదపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికాలో వడ్డీ రేటు కోతలు, అలాగే పెట్టుబడిదారులు సురక్షిత స్వర్గధామాల కోసం వెతుకులాట. ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే బంగారం దాని ప్రస్తుత స్థాయి కంటే 15% నుండి 30% వరకు ఖరీదైనదిగా మారవచ్చు. ఇది సాధారణ కుటుంబాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. వచ్చే ఏడాది పెళ్లిళ్లు ప్లాన్ చేసుకునే కుటుంబాలు నగల కోసం ఎక్కువ బడ్జెట్ చేయాల్సి రావచ్చు. ఇప్పటికే నగలు కొనాలని ఆలోచిస్తున్న వారు ఆలస్యం చేయకూడదు. ఎందుకంటే వారు ఎంత త్వరగా కొనుగోలు చేస్తే అంత ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. బంగారం ధరల తగ్గుదలని పూర్తిగా తోసిపుచ్చలేమని ప్రపంచ బంగారు మండలి చెబుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందితే, డాలర్ బలపడితే, 2026లో అమెరికా బాండ్ దిగుబడి పెరిగితే, బంగారం ధరలు 5% నుండి 20% వరకు తగ్గవచ్చు. అయితే బంగారం ధరలు గణనీయంగా తగ్గే అవకాశం తక్కువగానే ఉన్నాయంటున్నారు.

## రూ.9 లక్షల కోట్లకు ఎస్‌బీఐ గృహ రుణాలు



ఈ ఏడాది నవంబరులో తమ తనఖా (గృహ) రుణాల విలువ రూ.9 లక్షల కోట్లను అధిగమించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ సి.శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. రిటెయిల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ (ఆర్ఏఎం) విభాగంలో జోరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రుణాల వృద్ధి 14 శాతానికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం రుణాల్లో ఆర్ఏఎం వాటా 67% కాగా, సెప్టెంబరులో ఇవి రూ.25 లక్షల కోట్ల మైలురాయిని మించాయి. 'దేశ ఆర్థిక వృద్ధి మెరుగుపడటంతో, 2025–26కు రుణాల వృద్ధి లక్ష్యాన్ని 12% నుంచి 14 శాతానికి పెంచాం. ఆర్ఏఎం విభాగం చూస్తే.. ఎంఎస్ఎంఈ విభాగం 17–18%, వ్యవసాయం, రిటెయిల్ విభాగాలు దాదాపు 14% చొప్పున వృద్ధి సాధిస్తున్నాయి' అని శెట్టి వెల్లడించారు. పసిడి తనఖా రుణాల్లో బ్యాంక్ మంచి వృద్ధి సాధిస్తోందని, వ్యక్తిగత రుణాలు కూడా రెండంకెల వృద్ధి నమోదుచేయొచ్చని అన్నారు. కార్పొరేట్ రుణాలు కూడా దిగువ రెండంకెల వృద్ధిని సాధించొచ్చని తెలిపారు. దీంతో మొత్తంగా రుణాల వృద్ధి 12–14% సాధ్యమేనని ధీమా వ్యక్తం చేశారు. ఆర్‌బీఐ తాజాగా రెపో రేటులో 0.25% కోత విధించినా.. 3% నికర వడ్డీ మార్జిన్ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు.

## మరోసారి రూపాయి విలువ పతనం



మరోసారి రూపాయి విలువ పతనం అయింది. ఈ రోజు ప్రారంభ ట్రేడింగ్‌లో భారత రూపాయికి ఒత్తిడి ఎదురైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 12 పైసలు పడిపోయి.. 90.07 వద్ద ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌కు డిమాం డ్ పెరగడం, దిగుమతిదారులు, కార్పొరేట్‌ల నుండి పెరుగుతున్న డాలర్ కొనుగోళ్లు రూపాయి బలహీనపడటానికి ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులను ఉపసంహరించుకోవడం కూడా రూపాయిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చము రు ధరలు అధిక స్థాయిలో కొనసాగడం రూపాయిపై మరింత ఒత్తిడి పెంచుతుం ది. చమురు దిగుమతులు ఖరీదైనవిగా మారడం వలన దేశ ఆర్థిక భారం పెరుగుతుంది. అంతేకాకుండా, భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందాలపై నెలకొన్న జాప్యం రూపాయి సెంటి మెంట్‌ను దెబ్బతీస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అంశాలన్నీ రూపాయి విలువను మరింత క్షీణించేలా చేశాయని నిపుణులు భావిస్తున్నారు.

## భారీగా విలువ కోల్పోయిన ఇండిగో షేర్లు



వైమానిక సేవల సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్లలో భారీగా పతనం అవుతున్నాయి. ఇప్పటికే గత ఐదు సెషన్లలో 9 శాతానికి పైగా విలువ కోల్పోయాయి. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఒక్కసారిగా 7శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో 3.92 శాతం (రూ.210.50) నష్టంతో రూ.5,160 వద్ద ట్రేడవుతున్నాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందింది. దీంతో గత కొన్ని రోజులుగా ఆ కంపెనీకి చెందిన వందల విమానాలు రద్దయ్యాయి. ఎట్టకేలకు సోమవారం నుంచి సంస్థ కార్యకలాపాలు మెల్లగా సాధారణ స్థితికి చేరుకోవడం మొదలుపెట్టాయి. సోమవారం ఆ కంపెనీ 1,650 విమానాలను నడిపింది. రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ఇప్పటివరకు రిఫండ్ల రూపంలో ఇండిగో.. రూ.610 కోట్లు విడుదల చేసిందని ప్రభుత్వం ఆదివారం వెల్లడించింది. మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని తెలిపింది.

# బిజినెస్

## రూ. 390 నుంచి 8,880 కి పెరిగిన షేర్ ధర
## ఐదేళ్లలోనే లక్షకు రూ. 23 లక్షలు




పెట్టుబడులు పెట్టాలని చాలా మందికి ఉంటుంది. కానీ ఎప్పుడు ఎక్కడ ఎలా ఎంత ఇన్వెస్ట్ చేయాలి.. రిస్క్ ఎలా ఉంటుంది.. రిస్క్ లేకుండా రిటర్న్స్ ఎలా వస్తాయో సరైన అవగాహన లేక చాలా మంది ఆదిలోనే ఆగిపోతుంటారు.స్టాక్ మార్కెట్ విషయానికి వస్తే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇస్తాయని చెప్పొచ్చు. నిపుణులు కూడా ఇదే చెబుతుంటారు. కానీ.. రిస్క్ కూడా ఉంటుంది. రిస్క్‌ను తట్టుకోగలిగిన వారు.. దీర్ఘకాలంలో మెరుగైన రాబడి కోసం వీటిని పరిశీలించొచ్చని చెబుతుంటారు. అయితే అంత మాత్రాన ఏ స్టాక్ పడితే దాంట్లో ఇన్వెస్ట్ చేస్తామంటే కుదరదు. ఇక్కడ స్టాక్ మార్కెట్‌ను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలి. అన్నింటినీ గమనిస్తూ.. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని నిపుణుల నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో మంచి లాభాలు అందుకునేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ దీర్ఘకాలంలో ఊహించని రీతిలో పెరుగుతూ.. ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందిస్తుంటాయి. అలానే కాసుల పంట పండించిన ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కంపెనీ అపార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ కంపెనీ విషయానికి వస్తే.. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ లీడర్‌గా ఉంది. కండక్టర్లు, కేబుల్స్, ఆయిల్స్, పాలీమర్స్, లూబ్రికెంట్స్ తయారీ, సరఫరాదారుగా ఉంది. ఈ స్టాక్ దీర్ఘకాలంలో అద్భుతంగా రాణించింది. శుక్రవారం సెషన్‌లో ఈ స్టాక్ ధర స్వల్పంగా 0.37 శాతం పెరిగి రూ. 8,880 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 35.75 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 11,779 గా ఉండగా.. కనిష్ట ధర రూ. 4,308.05 గా ఉంది. ఇటీవల స్వల్ప కాలంలో కాస్త నిరాశపర్చినప్పటికీ.. దీర్ఘకాలంలో మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. సరిగ్గా ఐదేళ్ల కిందట అంటే 2020 డిసెంబర్ 11న చూస్తే ఈ స్టాక్ ధర రూ. 390 స్థాయిలో కదలాడింది. ఇప్పుడు రూ. 8,880 స్థాయికి చేరింది.

## ప్రయాణికులకు ఇండిగో రూ.610 కోట్లు రిఫండ్



ఇటీవల తలెత్తిన ఇండిగో సంక్షోభం గురించి తెలిసిందే. వందల కొద్దీ ఇండిగో విమానాలు క్యాన్సిల్ అవడమే కాకుండా వందల ఫ్లయిట్స్ గంటల తరబడి ఆలస్యంగా నడిచాయి.దీనిపై ఇండిగో క్షమాపణలు చెప్పినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా స్పందించి, ప్రయాణికులకు తక్షణమే రీఫండ్ చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. కాగా ఇప్పటివరకు రద్దయిన, ఆలస్యమైన ఇండిగో విమానాల టికెట్లకు సంబంధించి రూ.610 కోట్ల మేర రీఫండ్ చేసినట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. అలాగే ఫ్లయిట్స్ రీషెడ్యూల్ చేసేందుకు ఎలాంటి అదనపు ఫీజు వసూలు చేయరాదని సంస్థకు తెలిపింది. ప్రయాణికులకు చెందిన 3,000 లగేజీలను డెలివరీ చేసిందని వెల్లడించింది. సర్వీసులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, లగేజీ పూర్తి స్థాయిలో డెలివరీ చేసేందుకు సంస్థ సీఈవో, గ్రూప్ సభ్యులతో కూడిన ఓ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని కేంద్రం ఇండిగోను ఆదేశించింది.

## రుణ ఆధారిత షేర్లకు గిరాకీ!

దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం తీవ్ర ఆటుపోట్లకు గురయ్యాయి. ఈ క్రమంలోనే సూచీలు మిశ్రమంగా ముగిశాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే..సెన్సెక్స్ 5.70 పాయింట్లు పెరిగి 85,712.37 దగ్గర ఆగింది. అయితే నిఫ్టీ 16.50 పాయింట్లు కోల్పోయి 26,186.45 వద్ద నిలిచింది. నిజానికి వరుస నష్టాల్లో ఉన్న మార్కెట్లకు ఆర్బీఐ రెపోరేటు తగ్గింపు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. చివరిరోజు భారీ లాభాలే నిదర్శనం. ఈ నేపథ్యంలో ఈ వారం లోనూ ఆర్బీఐ జోష్ ట్రేడింగ్‌లో కనిపించవచ్చని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ మాట. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ తదితర ఆర్బీఐ రెపోరేటు ఆధారిత షేర్లు మదుపరులను ఆకట్టుకోవచ్చు. ఇదే జరిగితే సూచీలు ఆల్‌టైమ్ హై రికార్డుల్లోకి వెళ్లడం ఖాయమనే చెప్పాలి. అయితే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు పెద్దపీట వేసే వీలు కూడా లేకపోలేదు. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, ఇతర అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, రూపాయి పతనం కొనసాగుతుండటంతో సెల్లింగ్ ప్రెషర్ సహజంగానే ఉంటుంది. అలాగే రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన నేపథ్యంలో అంతర్జాతీయంగా అమెరికా వేసే ఎత్తులు కూడా సూచీలను ప్రభావితం చేయవచ్చు. ఇక అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,900 పాయింట్ల స్థాయి కీలకం. దీనికి దిగువన ముగిస్తే 25,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల అభిప్రాయం. సూచీలు పరుగందుకుంటే నిఫ్టీ 26,400–26,600 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.




## ఖతార్ షూటింగ్ వరల్డ్ కప్‌లో
## భారత కుర్రాడు సురుచి సింగ్‌కు గోల్డ్ మెడల్



ఖతార్‌లో ఘనంగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ వరల్డ్ కప్ పోటీల్లో భారతదేశానికి మరో మెరుపు. యువ షూటర్ సురుచి సింగ్, తన అద్భుతమైన ప్రదర్శనతో స్వర్ణ పదకాన్ని సొంతం చేసుకున్నారు. విమెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత జెండాను ఆకాశంలో ఎగురవేసిన సురుచి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న షూటింగ్ అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ విజయం భారత షూటింగ్ ఫెడరేషన్‌కు కీర్తి ప్రదం అయింది. ఈ పోటీలు ఖతార్‌లోని ప్రతిష్ఠాత్మక వేదికలపై జరిగి, అంతర్జాతీయ స్థాయిలో భారత యువతకు కొత్త ఆశలు నింపుతున్నాయి. సురుచి ఈ స్వర్ణాన్ని గెలిచి, తన దేశవాసులకు గర్వకారణం అయ్యారు. విమెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో సురుచి సింగ్ 245.1 పాయింట్లతో మొదటి స్థానాన్ని సంపాదించారు. ఈ స్కోర్‌తో ఆమె జూనియర్ వరల్డ్ రికార్డ్‌ను కూడా నెలకొల్పారు, ఇది షూటింగ్ చరిత్రలో మైలురాయిగా నిలిచింది. పోటీలో పాల్గొన్న అన్ని దేశాల యువ షూటర్ల మధ్య తీవ్ర పోటీ జరిగినప్పటికీ, సురుచి శాంతమైన మనస్తత్వంతో, ఖచ్చితమైన షాట్‌లతో ముందంజలో ఉన్నారు. ఫైనల్ రౌండ్‌లో ఆమె ప్రతి షాట్ కూడా సంచలనం సృష్టించింది. ఈ విజయం సురుచి శిక్షణలో గ్రహించిన కష్టపడిన ప్రయత్నాలకు ఫలితం. అంతర్జాతీయ షూటింగ్ సర్కిల్స్‌లో ఈ రికార్డ్ గురించి చర్చలు జోరుగా సాగుతున్నాయి. హర్యానా రాష్ట్రానికి చెందిన సురుచి సింగ్, తన గ్రామీణ ప్రాంతంలోనే షూటింగ్ పట్ల ఆసక్తి పెంచుకున్నారు. చిన్నప్పటి నుంచి కష్టాలను ఎదుర్కొని, స్థానిక కోచింగ్ సెంటర్‌ల్లో ప్రాక్టీస్ చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నారు. భారత షూటింగ్ అకాడమీల పిల్లలతో కలిసి శిక్షణ పొందిన సురుచి, తన కుటుంబ సపోర్ట్‌తో ముందుకు సాగారు. ఆమె ఈ విజయాన్ని తన మార్గదర్శకులకు, దేశానికి అర్పించారు. హర్యానా యువతకు ఇది ఒక ఇన్‌స్పిరేషన్. సురుచి లాంటి యువత దేశ షూటింగ్‌కు కొత్త ఊపు ఇస్తున్నారు. ఆమె కథ గ్రామీణ భారత యువతకు మోటివేషన్‌గా మారింది. ఈ ఏడాది సురుచి సింగ్ అద్భుత ఫామ్‌లో ఉన్నారు. బ్యూనస్ ఐరీస్ వేదికపై జరిగిన పోటీల్లో మొదటి గోల్డ్ మెడల్, తర్వాత లిమా ఈవెంట్‌లో మరో స్వర్ణం.. ఇప్పుడు ఖతార్‌లో మూడో విజయం. ఈ వరుస విజయాలు ఆమెను అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిపెట్టాయి. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో భారతానికి మరో మెడల్ అవకాశాలు పెంచుతున్నాయి. సురుచి ఈ ఫామ్‌ను కొనసాగిస్తే, భారత షూటింగ్‌కు కొత్త అధ్యాయం రాస్తారు. ఈ విజయం దేశవ్యాప్తంగా జ్ఞాపకాల్లో నిలిచిపోతుంది. యువతకు ఇది ఒక గొప్ప ఉదాహరణగా మారింది.

## ఓటమికి ఒక్కరే బాధ్యులు కాదు

దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌ను 2–1 తేడాతో కైవసం చేసుకున్న టీమ్ ఇండియా.. టెస్ట్ సిరీస్‌ను మాత్రం 0–2 తేడాతో కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి.. ఓ యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్య లు చేశాడు. టెస్ట్ సిరీస్ ఓటమికి ఒక్కరినే బాధ్యులను చేయడం సరికాదన్నారు. 'ఇలాంటి ఫలితాలు వచ్చినప్పుడు ఆటగాళ్లది కూడా బాధ్యతే అని ప్రజలు గుర్తించాలి. కేవలం ఒక వ్యక్తిని టార్గెట్ చేయ డం సమంజసం కాదు. నా విషయంలోనూ ఇలాగే జరిగింది. అందుకే నేను ఆ అనుభవంతో మాట్లాడుతున్నా. అందుకే ఓటమికి ఆటగాళ్లు కూడా బాధ్యత తీసుకోవాలి. వైఫల్యాన్ని వారు అంగీకరించాలి' అని రవిశాస్త్రి అన్నాడు. 'టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి ఆట గాళ్ల వరకు ఒక్కరిని మాత్రమే బాధ్యులను చేయకూడదు. దక్షిణాఫ్రికా.. భారత్‌ను ఓడించింది.. అంతేకానీ.. ఏ ఒక్క దక్షిణాఫ్రికా ఆటగాడు, భారత్‌ను ఓడించలేదు. దక్షిణాఫ్రికాజట్టుగా బాగాఆడింది. మనం ఆడామా?' అని రవిశాస్త్రి ప్రశ్నించాడు. దక్షిణాఫ్రికా భారత గడ్డపై దాదాపు 25 సంవత్సరాల తర్వాత టెస్ట్ సిరీస్‌ను నెగ్గింది. 1999–2000 సంవత్సరంలో సౌతాఫ్రికా జట్టు రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2–0తో కైవసం చేసుకుంది. అప్పుడు కూడా టీమ్‌ఇండియా.. సఫారీల చేతిలో వైట్‌వాష్‌కు గురైంది. గౌతమ్ గంభీర్ టీమ్‌ఇండియా కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా చేతిలో టీమ్‌ఇండియా వైట్‌వాష్‌కు గురైంది. ఆస్ట్రేలియా టూర్‌లో సిరీస్ కోల్పోయింది. ఇంగ్లాండ్‌లో సిరీస్‌ను సమం చేసుకోగలిగింది. అయితే వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం టీమ్ ఇండియా తన సత్తా చాటుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ విజేతగా నిలిచింది.



## ఫస్ట్ ప్లేయర్‌గా జస్టిన్ గ్రీవ్స్ రికార్డు



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో వెస్టిండీస్ ఎవ్వరూ ఊహించని విధంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్స్ ఆటతీరుకు క్రికెట్ లోకం ఫిదా అయింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన మొదటి టెస్టులో 531 పరుగుల భారీ లక్ష్యాన్ని ఎదుర్కొన్న కరీబియన్లు 163 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి మ్యాచ్‌ను డ్రా చేసేశారు. గ్రీవ్స్ 388 బంతులు ఆడి 202 పరుగులతో నాటౌట్‌గా నిలిచి టెస్టు క్రికెట్ చరిత్రలోనే అరుదైన రికార్డు నెలకొల్పాడు. టెస్టు మ్యాచ్ నాలుగో ఇన్నింగ్స్‌లో ఆరో స్థానంలో లేదా అంతకన్నా కింద బ్యాటింగ్ చేసిన ఆటగాళ్లలో డబుల్ సెంచరీ చేసిన ఏకైక ఆటగాడిగా గ్రీవ్స్ నిలిచాడు. ప్రపంచంలోనే ఈ రికార్డు నెలకొల్పిన మొదటి బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. గతంలో లార్డ్స్ వేదికగా 2023లో జరిగిన టెస్టులో బెన్ స్టోక్స్ 155 పరుగులతో గతంలో ఈ లిస్ట్‌లో ఉన్నాడు. విండీస్ స్టార్ బ్యాటర్ షై హోప్ 140 పరుగులతో అద్భుతంగా ఆడి ఇన్నింగ్స్‌కు ప్రాణం పోశాడు. ఐదో రోజు ప్రారంభంలోనే హోప్ అవుట్ అయినా, గ్రీవ్స్ మాత్రం ఆఖరి వరకూ నిలబడ్డాడు. అతనికి కిమారీ రోచ్ సహకరించాడు. రోచ్ కూడా 233 బంతులు ఆడి 58 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ – వెస్టిండీస్ మ్యాచ్ అనంతరం టీమిండియా మాజీ స్పిన్నర్ ఆర్ అశ్విన్ ఎక్స్ వేదికగా విండీస్‌ను ఆకాశానికి ఎత్తాడు. '37కి ఆలౌట్ అయ్యే టీమ్.. గబ్బాలో పింక్ బాల్ టెస్ట్ గెలుస్తుంది.. లీడ్స్‌లో 320 ఛేజ్ చేస్తుంది, ఇప్పుడు 530ని తట్టుకుని మ్యాచ్‌ను కాపాడుతుంది. వీళ్లంతా ఎప్పటికప్పుడు షాక్ ఇచ్చే టాలెంటెడ్ నేషన్' అంటూ రాసుకొచ్చాడు.

## ఆసీస్ చేతిలో ఇంగ్లాండ్ చిత్తు

యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతోంది. రెండో టెస్టులోనూ ఇంగ్లాండ్‌ను మట్టికరిపించింది. ఆదివారం ముగిసిన మ్యాచ్‌లో ఆసీస్ 8 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసి.. అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2–0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఓవర్‌నైట్ స్కోరు 134/6తో నాలుగో రోజు ఉదయం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్.. 75.2 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (50బీ 152 బంతుల్లో 4ఐ4), విల్ జాక్స్ (41బీ 92 బంతుల్లో 2ఐ4) పోరాడినా ఫలితం లేకపోయింది. పేసర్ మైకేల్ నీసర్ (5/42) బౌలింగ్‌లో కెప్టెన్ స్టీవ్ స్మిత్ అద్భుతమైన క్యాచ్‌తో విల్ జాక్స్‌ను వెనక్కి పంపాడు. దీంతో స్టోక్స్, జాక్స్‌ల ఏడో వికెట్ భాగస్వామ్యానికి 96 పరుగుల వద్ద తెరపడింది.

# క్రీడలు

## నా వివాహం రద్దయిన మాట వాస్తవమే



భారత మహిళా క్రికెట్ జట్టులో స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన వివాహం రద్దయింది. ఈ విషయాన్ని స్మృతి మంధాన స్వయంగా తన ఇన్ స్టా ద్వారా వెల్లడించింది. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాలంటూ అభిమానులు, మీడియాకు ఆమె విజ్ఞప్తి చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ తో కొంతకాలంగా డేటింగ్ లో ఉన్న స్మృతి మంధాన ఇటీవల పెళ్లిపీటలు ఎక్కేందుకు సిద్ధమైంది. ఈ నెల 23న వివాహానికి ముంబైలో ఏర్పాట్లు కూడా జరిగాయి. సంగీత్, మెహందీ వేడుకలు ఘనంగా జరగగా.. చివరి నిమిషంలో వివాహం ఆగిపోయింది. స్మృతి తండ్రి శ్రీనివాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడంతో పెళ్లిని వాయిదా వేస్తున్నట్లు ఆమె మేనేజర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, శ్రీనివాస్ మంధాన కోలుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న తర్వాత కూడా వివాహానికి సంబంధించి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో స్మృతి, పలాశ్ ల వివాహం రద్దయినట్లేనని ప్రచారం జరిగింది. ఎంగేజ్‌మెంట్ ప్రపోజల్, హల్దీ, మెహందీ వేడుకలకు సంబంధించిన వీడియోలు స్మృతి తన సోషల్ మీడియా ఖాతాల్లోంచి తొలగించడంతో ఈ ప్రచారానికి ఊతమిచ్చింది. అయితే, ఈ వార్తలపై ఇటు స్మృతి కానీ అటు పలాశ్ కానీ స్పందించలేదు. పలాశ్ కుటుంబం మాత్రం వివాహం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేసింది. స్మృతి సందేశం చూస్తే.. 'నా వ్యక్తిగత జీవితాన్ని బయటి ప్రపంచానికి చూపించడానికి నేను ఇష్టపడను. అయితే, కొన్నిరోజులుగా నా జీవితంపై వదంతులు వస్తున్న క్రమంలో స్పందించాల్సి వస్తోంది. పలాశ్ తో నా వివాహం రద్దు అయింది. ఈ విషయాన్ని నేను ఇంతటితో వదిలేస్తున్నా. మీరూ వదిలేయండి.

## విరాట్ కోహ్లీ 100 సెంచరీలు సాధించగలడు



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్‌ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు.దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ''ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు'' అని గవాస్కర్ తెలిపాడు.''2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి అని గవాస్కర్ విశ్లేషించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.

# చక్కని ఆరోగ్యం

## 'మునగాకు పొడి' తో జుట్టు ఆరోగ్యం!

జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే కుదుళ్లు దృఢంగా ఉండాలి. ఇందుకోసం పోషకాహారం తీసుకోవడం, సహజసిద్ధమైన హెయిర్ ప్యాక్స్ వేసుకోవడం మనకు అలవాటే! అయితే ఈ జాబితాలో మునగాకు పొడిని కూడా చేర్చుకోమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో దీన్ని కూరల్లో భాగం చేసుకోవడంతో పాటు.. ఈ పొడితో హెయిర్ ప్యాక్స్/మాస్కులు తయారుచేసుకొని ఉపయోగించడం వల్ల కుదుళ్లు/జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..



మునగాకు పొడిలో ప్రొటీన్, ఫైబర్, విటమిన్ 'సి', విటమిన్ 'బి6', ఐరన్, జింక్, క్యాల్షియం.. వంటి పోషకాలుంటాయి. ఇవి కుదుళ్లలో ఉన్న సమస్యల్ని దూరం చేసి.. జుట్టు ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తాయి. అందుకే వీటిని చర్మ, జుట్టు సౌందర్యోత్పత్తుల తయారీలో విరివిగా వాడుతుంటారు. కుదుళ్లు జిడ్డుగా మారడం వల్ల చుండ్రు, దురద.. వంటి సమస్యలొస్తాయి. ఇవి జుట్టు రాలడానికి కారణమవుతాయి. మునగాకు పొడి వీటికి విరుగుడుగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే జింక్.. కుదుళ్లలోని నూనె గ్రంథులు విడుదల చేసే సీబమ్‌ను క్రమబద్ధీకరిస్తుంది. తద్వారా కుదుళ్లు తేమగా ఉండి.. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయట. ప్రకాశవంతంగానూ కనిపించేలా చేస్తాయంటున్నారు. కొంతమందికి కుదుళ్లలో దురద, పొక్కుల్లా ఏర్పడడం.. వంటి సమస్యలు వస్తుంటాయి. ఇలాంటి వారు మునగాకు పొడితో తయారుచేసిన హెయిర్ మాస్కులు ఉపయోగించడం, ఈ పొడిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. మునగాకు పొడిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కుదుళ్లలోని ఆయా సమస్యల్ని దూరం చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయట. ఫలితంగా కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.. జుట్టూ ఆరోగ్యంగా పెరుగుతుందంటున్నారు.

శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ చర్మ ఆరోగ్యంపైనే కాదు.. కుదుళ్ల పైనా ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. అందుకే వీటితో పోరాడే గుణాలున్న మునగాకు పొడిని మనం తీసుకునే ఆహారం, పాటించే బ్యూటీ రొటీన్‌లో భాగం చేసుకోవాలంటున్నారు. ఈ పొడిలో అత్యధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ 'సి' ఫ్రీరాడికల్స్‌తో పోరాడి ఒత్తిడిని తగ్గిస్తాయట. జుట్టు ఒత్తుగా పెరగడమే కాదు.. పట్టుకుచ్చులా మెత్తగా, ప్రకాశవంతంగా ఉన్నప్పుడే దాని అందం ఇనుమడిస్తుంది. మునగాకులోని బెహెనిక్ ఆమ్లం ఈ పనుల్ని సమర్థంగా నిర్వర్తిస్తుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ ఆమ్లం జుట్టుకు సహజసిద్ధమైన కండిషనర్‌లా పనిచేస్తుంది. తద్వారా ఆశించిన ఫలితాల్ని పొందచ్చంటున్నారు. కుదుళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉన్నప్పుడే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. మునగాకు పొడిలోని ఓలియిక్ ఆమ్లం, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఇందుకు దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. మునగాకు పొడితో కుదుళ్లు, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలంటే.. ఈ హెయిర్ మాస్క్ చక్కగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. టేబుల్‌స్పూన్ చొప్పున మునగాకు పొడి, ఉసిరి పొడి ఒక బౌల్‌లోకి తీసుకొని కలుపుకోవాలి. దీనికి కొద్దికొద్దిగా పెరుగు జత చేస్తూ పేస్ట్‌లాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్లు, జుట్టుకు పట్టించి అరగంట పాటు అలాగే ఉంచుకోవాలి. ఆపై శుభ్రం చేసుకుంటే.. ఆశించిన ఫలితాలు పొందచ్చట. మునగాకు పొడితో సహజసిద్ధమైన కండిషనర్‌ని కూడా తయారుచేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇందుకోసం రెండు కప్పుల నీటిలో టేబుల్‌స్పూన్ మునగాకు పొడి వేసి మరిగించాలి. చల్లారాక ఈ నీటిని వడకట్టి.. తలస్నానం చేశాక కుదుళ్లు, జుట్టు మొత్తం తడిసేలా తలపై నుంచి పోసుకోవాలి. కాసేపయ్యాక గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుందంటున్నారు నిపుణులు.

## ఈ డ్రింక్స్ తాగితే ఆరోగ్యంతోపాటు అందం!

ఈరోజుల్లో తినే ఆహారం నుంచి పీల్చే గాలివరకు ప్రతీది కలుషితంగానే మారుతోంది. మరీ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, కాలుష్యం స్థాయి రోజురోజుకు పెరిగిపోతోంది. మనం పీల్చే గాలి, తినే ఆహారం ద్వారా అనేక విషపూరిత పదార్థాలు మన శరీరంలోకి చేరుతున్నాయి . ఈరోజుల్లో తినే ఆహారం నుంచి పీల్చే గాలివరకు ప్రతీది కలుషితంగానే మారుతోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, కాలుష్యం స్థాయి రోజురోజుకు పెరిగిపోతోంది. మనం పీల్చే గాలి, తినే ఆహారం ద్వారా అనేక విషపూరిత పదార్థాలు మన శరీరంలోకి చేరుతున్నాయి. కాలుష్యం కేవలం ఊపిరితిత్తులకే కాదు, మొత్తం శరీరంపై, ముఖ్యంగా చర్మం, జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ విష పదార్థాల ప్రభావాన్ని తగ్గించడానికి, మన శరీరాన్ని అంతర్గతంగా శుద్ధి చేసుకోవడం చాలా అవసరం. అందుకు సరైన మార్గం, కొన్ని ప్రత్యేకమైన డిటాక్స్ పానీయాలు. ఇది అత్యంత ప్రాచుర్యం పొందిన డిటాక్స్ పానీయం. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, కొద్దిగా తేనె కలిపి తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రపడుతుంది. నిమ్మలో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసి, కాలుష్యం వల్ల కలిగే ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తుంది. పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణం ఉంటుంది, ఇది కాలుష్యం వల్ల కలిగే అలర్జీలను తగ్గిస్తుంది. అల్లం జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. ఈ టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కీరదోసకాయలో నీటి శాతం అధికంగా ఉంటుంది, ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. పుదీనా జీర్ణశక్తిని పెంచి, శరీరంలోని విషాన్ని మూత్రం ద్వారా బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఈ పానీయం చర్మాన్ని కూడా కాంతివంతంగా ఉంచుతుంది.

ఉదయాన్నే ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం వల్ల శరీరంలోని పిహెచ్



స్థాయి సమతుల్యమవుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాక, కాలుష్యం వల్ల ఏర్పడిన టాక్సిన్స్‌ను విచ్ఛిన్నం చేయ డంలో సహాయపడుతుంది. గ్రీన్ టీలో ఉండే కాటె చిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలో పేతం చేస్తాయి. ఇది ముఖ్యంగా కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై పడే ఒత్తిడిని, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడానికి సహాయపడుతుంది. ఈ డిటాక్స్ డ్రింక్స్‌ను క్రమం తప్పకుండా తాగడం ద్వారా, శరీరాన్ని కాలుష్యం బారి నుండి కాపాడుకోవచ్చు. ఇవి కేవలం విషాన్ని తొలగించడమే కాక, శక్తిని పెంచి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి.

## శీతాకాలంలో రోజూ ఓ స్పూన్ నువ్వులు తింటే..

దానమిస్తే దోషాలు పోతాయంటారు. అదే పంటవేస్తే క్షేత్రం బాగుపడుతుందని చెబుతారు. ఆ నువ్వులే వంటల్లో వాడితే.. కొత్త రుచులు రువ్వుతాయి. జిహ్వాకు రుచినిస్తాయి. ఒంటికి వేడినిస్తాయి. జఠరాగ్నిని ఉత్తేజపరుస్తాయి. కీళ్లకు సత్తువనిస్తాయి. అందుకే మన పెద్దోళ్లు నువ్వుల పొడిని వంటల్లో తప్పనిసరి చేశారు. దానమిస్తే దోషాలు పోతాయంటారు. అదే పంటవేస్తే క్షేత్రం బాగుపడుతుందని చెబుతారు. ఆ నువ్వులే వంటల్లో వాడితే.. కొత్త రుచులు రువ్వుతాయి. జిహ్వాకు రుచినిస్తాయి. ఒంటికి వేడినిస్తాయి. జఠరాగ్నిని ఉత్తేజపరుస్తాయి. కీళ్లకు సత్తువనిస్తాయి. మన పెద్దోళ్లు వంటల్లో తప్పనిసరి చేశారు.



అందుకే నువ్వుల పొడిని కాయగూరల్లో.. మాంసాహారంలో.. తియ్యటి చక్కీల్లో.. ఇలా ఎందెందు వెదికినా అందందే కనిపించేలా నువ్వులు ఇనియోగిస్తారు.ముఖ్యంగా శీతాకాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. అందుకు రోజువారీ ఆహారంలో కాసిన్ని నువ్వులను చేర్చుకోవడం అవసరం. శీతాకాలంలో నువ్వులు తినడం వల్ల శరీరం లోపలి నుంచి వేడిగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందుకే ఈ కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం మంచిది. ముఖ్యంగా రోజూ ఓ స్పూన్ నువ్వులు తింటే చలి నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ కాలంలో ప్రతిరోజూ నువ్వుల లడ్డులు లేదా సాధారణ నువ్వుల చట్నీ కూడా తినవచ్చు. నువ్వులు ఆరోగ్యానికి మేలు చేసే కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం పెద్ద మొత్తంలో కలిగి ఉంటాయి. నులు చర్మానికి కూడా మేలు చేస్తాయి. శీతాకాలంలో నువ్వుల పొడిని తయారు చేసుకుని ముఖానికి రాసుకుంటే చర్మ సమస్యలు తొలగిపోతాయి. నువ్వులు తింటే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

## చెన్నంగి ఆకులతో చెప్పలేనన్నీ లాభాలు

మన చుట్టూ ఉండే ప్రకృతిలో లభించే ఔషధ గుణాలు కలిగిన ఆకు కూరలు ఉన్నాయి. వాటిలో కసివింద చెట్టు కూడ ఒకటి. దీనిలో చిన్న కసివింద, పెద్ద కసివింద అని రెండు రకాల చెట్లు ఉంటాయి. దీనిని చిన్న చెన్నంగి, పెద్ద చెన్నంగి అని కూడా పిలుస్తారు. చిన్న చెన్నంగిని ఉపయోగించి కడుపులో ఉండే వ్యర్థాలను బయటకు పంపించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ చెట్టు ప్రతిభాగం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉండి మనకు వచ్చే అనేక రకాల వ్యాధులను నయం చేయడంలో ఉపయోగపడుతుంది. చిన్న చెన్నంగిని ఉపయోగించి కడుపులో ఉండే వ్యర్థాలను బయటకు పంపించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కసివింద చెట్టు రసం చేదుగా ఉండి వేడిని కలిగిస్తుంది. దీనిలోని గుణాలు వాతాన్ని, విషాన్ని హరించే శక్తి ఈ కసివింద చెట్టుకు ఉంది. గాయాలను, వ్రణాలను, చర్మ రోగాలను నయం చేయడంలో ఈ మొక్క ఎంతగానో ఉపయోగపడుతుంది. కసివింద చెట్టు ఆకులను వెన్నతో నూరి చచ్చుబడిన పక్షవాత భాగాలపైన ప్రతిరోజూ మర్దనా చేయడం వల్ల అవి పూర్వ స్థితికి చేరుకుంటాయి. కసివింద ఆకులను, వేరు బెరడును ఎండబెట్టి పొడిలా చేసుకుని నిల్వ చేసుకోవాలి. ఈ పొడికి తేనెను కలిపి లేపనంగా రాసుకోవడం వల్ల అనేక రకాల చర్మ వ్యాధులు, గాయాలు, వ్రణాలు తగ్గుతాయి. కసివింద గింజలను దోరగా వేయించి పొడిలా చేసుకోవాలి. ఈ పొడిని కషాయంలా చేసుకుని అందులో తగినన్ని పాలు, కండచక్కెర కలిపి కాఫీ లా తాగుతూ ఉంటే సమస్త మూత్ర రోగాలు తగ్గుతాయి. రక్తం కూడా శుద్ధి అవుతుంది. కసివింద గింజల పొడిని అర టీ స్పూన్ లేదా ఒక టీ స్పూన్ పరిమాణంలో తీసుకుని దానికి ఒక టీ స్పూన్ తేనెను కలిపి రెండు పూటలా భోజనానికి గంట ముందు తీసుకుంటూ ఉండడం వల్ల అతిమూత్ర వ్యాధి తగ్గుతుంది. కసివింద వేర్ల బెరడును పొడిగా చేసి జల్లించి నిల్వ చేసుకోవాలి.



తీవ్రతను బట్టి 2 గ్రా. నుండి 5 గ్రా. మోతాదులో ఈ పొడిని తీసుకుని 2 టీ స్పూన్ల ఆవు పాలతో కలిపి రెండు పూటలా భోజనానికి గంట ముందు తీసుకుంటూ ఉండడం వల్ల బోద వాపులు తగ్గుతాయి. ఈ చిట్కాను పాటించేటప్పుడు విరేచనాలు అయ్యే అవకాశం ఉంటుంది . కనుక మొదటిగా కొద్ది మోతాదులో తీసుకుని తరువాత మోతాదును పెంచాలి. ఉబ్బు రోగాన్ని తగ్గించడంలో కూడా కసివింద చెట్టు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పొడిని 2 నుండి 3 గ్రాముల మోతాదులో తీసుకుని దానికి ఒక టీ స్పూన్ తేనెను కలిపి రెండు పూటలా భోజనానికి గంట ముందు తీసుకుంటూ ఉండడం వల్ల శరీరంలో ఉండే చెడు నీరు అంతా పోయి ఉబ్బు రోగం తగ్గుతుంది. గాయాల నుండి ఆగకుండా రక్తం కారుతూ ఉంటే, ఈ చెట్టు ఆకులను దంచి కట్టుగా కట్టడం వల్ల గాయాల నుండి రక్తం కారడం తగ్గుతుంది. ఈ మొక్క పువ్వులను దంచి వస్త్రంలో వేసి రసాన్ని తీయాలి. ఈ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల పరిమాణంలో కంటిలో వేసుకుంటూ ఉంటే ఏడు రోజులల్లో రేచీకటి తగ్గుతుంది. పచ్చి కసివింద ఆకులు 20 గ్రా. చొప్పున తీసుకుని వాటిని 12 మిరియాలతో కలిపి మెత్తగా నూరి రసాన్ని తీయాలి. ఈ రసానికి కొద్దిగా నీటిని కలిపి పాము కరిచిన వారికి తాగించాలి. అలాగే ఈ మొక్క ఆకులను నూరి పాము కరిచిన చోట ఉంచి కట్టుగా కట్టాలి. ఇలా చేయడం వల్ల పాము విషం హరించుకుపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా కసివింద చెట్టుతో మనం బోలెడు ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ మొక్క ఎక్కడ కనిపించినా వదలకుండా ఇంటికి తెచ్చుకోండి.

## రాత్రివేళ ఈ పండ్లు తినొచ్చా?

పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ అధికంగా ఉంటాయి. అందుకే వైద్యులు, పోషకాహార నిపుణులు రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తారు. పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ అధికంగా ఉంటాయి. అందుకే వైద్యులు, పోషకాహార నిపుణులు రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తారు. అయితే, ఆయుర్వేదం, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన ఆధునిక ఆరోగ్య సూత్రాలు ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతున్నాయి. పండ్లను ఎప్పుడు తినాలి? రాత్రి వేళల్లో కొన్ని రకాల పండ్లు తినడం వల్ల జీర్ణ సమస్యలు, నిద్రలేమి, బరువు పెరగడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అరటిపండ్లు పోషకాలు అధికంగా



ఉన్నప్పటికీ, రాత్రిపూట తినడానికి అంతగా మంచిది కాదు. ముఖ్యంగా ఆస్తమా లేదా జలుబు సమస్యలు ఉన్నవారు రాత్రిపూట అరటిపండు తినడం వల్ల కఫం, శ్లేష్మం పెరిగే అవకాశం ఉంది. అలాగే, అరటిపండ్లు జీర్ణం కావడానికి కొంత సమయం తీసుకుంటాయి, ఇది రాత్రిపూట జీర్ణ వ్యవస్థపై భారం మోపుతుంది. నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లు విటమిన్ సి తో నిండి ఉన్నా, వాటిలో సహజ ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట ఇవి తింటే ఎసిడిటీ లేదా గుండెల్లో మంట వచ్చే అవకాశం ఉంది. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. పుచ్చకాయ, కీరదోస, మస్క్ మెలన్ వంటి పండ్లలో నీటి శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట వీటిని అధికంగా తీసుకుంటే, మూత్ర విసర్జన ఎక్కువగా అవుతుంది. దీనివల్ల రాత్రి మధ్యలో నిద్ర లేవాల్సి వస్తుంది, ఇది నిద్ర నాణ్యతను తగ్గిస్తుంది. అంతేకాక, రాత్రిపూట జీర్ణక్రియ మందగిస్తుంది కాబట్టి, అధిక చక్కెర ఉన్న ఈ పండ్లు బరువు పెరగడానికి కూడా దారితీయవచ్చు. పండ్లను సాధారణంగా ఉదయం లేదా మధ్యాహ్నం వేళల్లో, భోజనానికి ముందు లేదా తర్వాత తీసుకోవడం ఉత్తమం. రాత్రిపూట ఏదైనా పండు తినాల్సి వస్తే, ఆకుపచ్చని ఆపిల్ లేదా తక్కువ చక్కెర, నీటి శాతం ఉన్న పండ్లను కొద్ది మొత్తంలో తీసుకోవడం మంచిది.

## రాత్రిళ్లు మీకూ నిద్రపట్టడం లేదా?



ప్రతి రాత్రి మంచి నిద్ర మనల్ని ఆరోగ్యంగా, చురుగ్గా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని కోసం రోజుకు కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ప్రతి రాత్రి మంచి నిద్ర మనల్ని ఆరోగ్యంగా, చురుగ్గా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని కోసం రోజుకు కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. మంచి నిద్ర పొందడానికి, కొంతమంది ధ్యానం, నిద్రపోతున్నప్పుడు కళ్ల మాస్క్ ధరించడం వంటి పద్ధతులను అనుసరిస్తుంటారు. దీనితో పాటు సాక్స్ ధరించడం కూడా మంచి నిద్ర పొందడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. పడుకునే ముందు మీ పాదాలకు సాక్స్ ధరించడం వల్ల పాదాలు వెచ్చగా మారుతాయి. తద్వారా హాయిగా నిద్రపడుతుందట.

వర్జీనియాలోని నేషనల్ స్లీప్ ఫౌండేషన్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం.. సాక్స్ ధరించి నిద్రపోయే వారు త్వరగా నిద్రపోతారు, ఎక్కువసేపు నిద్ర పోతారని వెల్లడించింది. శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన బయోమెడికల్ శాస్త్రవేత్త డాక్టర్ బీకిన్ లువో ప్రకారం నిద్రపోతున్నప్పుడు మీ పాదాలను వెచ్చగా ఉంచుకోవడం నిద్రపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. మొత్తంమీద సాక్స్ ధరించడం వల్ల బాగా నిద్రపోతారన్నమాట. ఇందుకోసం, రాత్రి పడుకునే ముందు మీ పాదాలను బాగా శుభ్రం చేసుకుని, వాటిని పూర్తిగా ఆరబెట్టి మంచి మాయిశ్చరైజర్ రాసుకుని, ఆపై పడుకునే ముందు సాక్స్ ధరిస్తే మంచి నిద్ర వస్తుందని చెబుతారు. పడుకునే ముందు సాక్స్ ధరించడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. పాదాలు వెచ్చగా ఉన్నప్పుడు రక్త నాళాలు విస్తరిస్తాయి. ఇది మెరుగైన రక్త ప్రసరణ, విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. అందువల్ల పడుకునే ముందు పాదాలకు సాక్స్ ధరించినట్లయితే మంచి నిద్ర వస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అంతే కాదు దీని వల్ల ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయట. సాక్స్ ధరించడం వల్ల మడమల పగుళ్ల సమస్య రాకుండా ఉంటుంది. సాక్స్ ధరించడం వల్ల పాదాల వాపు, నొప్పి తగ్గుతాయి. క్రమం తప్పకుండా సాక్స్ ధరించడం వల్ల మీ పాదాలు అందంగా కనిపిస్తాయి. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీ పాదాలను వెచ్చగా ఉంచుకోవడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. కానీ గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. సాక్స్ చాలా గట్టిగా లేదా మురికిగా ఉంటే చెమట పేరుకుపోతుంది. ఇది దురద, చర్మంపై దద్దుర్లు, ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. అలాగే బిగుతుగా ఉండే సాక్స్ ధరించడం వల్ల రక్త ప్రసరణకు అంతరాయం కలుగుతుంది. దీనివల్ల పాదాలు తిమ్మిరి అనుభూతి చెందుతాయి. కాబట్టి మీరు పడుకునే ముందు సాక్స్ ధరించాలనుకుంటే తేలికపాటి కాటన్ సాక్స్ ధరించాలి.

## గుమ్మడి గింజలు ఎక్కువ తింటే ఇంత డేంజరా?

గుమ్మడికాయ గింజలు పోషక శక్తి కేంద్రం. పోషకమైనవి, ఆరోగ్యకరమైనవి. గుమ్మడికాయ గింజలలో జింక్, మెగ్నీషియం, భాస్వరం, రాగి, నియాసిన్, ట్రిప్టోఫాన్, ప్రోటీన్ ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి సహాయపడే ముఖ్యమైన కొవ్వు ఆమ్లాల అద్భుతమైన మూలం కూడా. కానీ కొంతమంది వాటిని తినకూడదని అంటారు. కొంతమందికి గుమ్మడి గింజలు తినటం వల్ల అలెర్ సమస్యలు తలెత్తుతాయి. గుమ్మడి గింజలు అలెర్జీలను కలిగిస్తాయి. గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. అలాంటి వ్యక్తులు గుమ్మడి గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి.గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. గుమ్మడి గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా తింటే కడుపు నొప్పి, విరేచనాలు వస్తాయి. గుమ్మడి గింజలు కొంతమందిలో బరువు పెరగడానికి కారణం అవుతాయి. గుమ్మడికాయ గింజల్లో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి అధిక రక్తపోటుకు హానికరం. అందువల్ల, అధిక రక్తపోటు ఉన్నవారు గుమ్మడికాయ గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి. గుమ్మడికాయ గింజల్లో నూనె ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారికి మంచిది కాకపోవచ్చు. సెలియాక్ వ్యాధి ఉన్న కొంతమంది గ్లూటెన్ ద్వారా ప్రభావితమవుతారు. గుమ్మడికాయ గింజలలో కూడా గ్లూటెన్ ఉండవచ్చు. కాబట్టి సెలియాక్ వ్యాధి ఉన్నవారు గుమ్మడికాయ గింజలకు దూరంగా ఉండాలి. మీరు గుమ్మడికాయ గింజలను ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే ఈ గింజలు కేలరీలు అధికంగా ఉంటాయి. ఎక్కువ మొత్తంలో తింటే వేగంగా బరువు పెరగడానికి దారితీస్తుంది. గుమ్మడి గింజలు అధికంగా తీసుకుంటే అవి విరేచనాలకు కారణమవుతాయి. అవి కడుపు నొప్పి, తిమ్మిర్లు, ఉబ్బరం కూడా కలిగిస్తాయి. అంతేకాకుండా, అవి కడుపు నొప్పిని కూడా కలిగిస్తాయి.



# బాలయ్య ఫ్యాన్స్ మరో షాక్..



నందమూరి బాలకృష్ణ నటించిన లేటెస్ట్ మూవీ అఖండ 2.నంద మూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో ఇప్పటికే అఖండ సినిమా వచ్చి ప్రభంజనం సృష్టించింది. దీంతో ఈ అఖండ 2 మూవీపై అంచనాలు అమాంతం పెరిగి పోయాయి. దానికి తగ్గట్టుగానే బాలీవుడ్ లో కూడా మంచి ప్రమోషన్స్ చేశారు. కానీ రిలీజ్ సమయానికి ప్లాన్ బెడిసి కొట్టింది. కొన్ని ఫైనాన్షియల్ కారణాల వల్ల అఖండ 2 మూవీ వాయిదా వేసుకో వాల్సి వచ్చింది. దీంతో కొత్త రిలీజ్ డేట్ పై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ రాలేదు. డిసెంబర్ 12వ తేదీన ఈ అఖండ 2 సినిమాను రిలీజ్ చేస్తారని కొంతమంది ప్రచారం చేస్తుంటే, క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న రిలీజ్ అవు తుందని మరి కొంతమంది అంటున్నారు. అయితే అభిమానులు మాత్రం డిసెంబర్ 12వ తేదీన అఖండ 2 మూవీ రిలీజ్ చేయాలని డిమాండ్లు చేస్తున్నారట. కానీ మేకర్స్ మాత్రం దానికి అస్సలు ఒప్పుకో వడం లేదని తెలుస్తోంది. డిసెంబర్ 25వ తేదీన రిలీజ్ చేస్తే, మంచి కలెక్షన్స్ వస్తాయని అంచనా వేస్తోందట చిత్ర బృందం. దీంతో ఈ రెండు తేదీలపైన తర్జనభర్జన పడుతు న్నారు. మరి ఏ రోజున ఈ సినిమా రిలీజ్ అవుతుందో చూడాలి.

## వెక్కి వెక్కి ఏడ్చిన సల్మాన్..

### షాకైన అభిమానులు




బాలీవుడ్ కండల వీరుడు కంటతడి పెట్టు కున్నారు. చిన్న పిల్లోడి మాదిరిగా వెక్కి వెక్కి ఏడవడంతో ఆయన అభిమానులు అంతా షాక్ అయ్యారు. ఎప్పుడు నవ్వుతూ కనిపించే సల్మాన్ ఖాన్ తను హోస్ట్ చేస్తున్న హిందీ బిగ్ బాస్ షోలో ఒక్కసా రిగా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇటీవల మర ణించిన బాలీవుడ్ లెజెండ్ నటుడు ధర్మేంద్ర మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం గతంలో ధర్మేంద్ర బిగ్ బాస్ షో కి వచ్చిన వీడియోను ప్లే చేసినపుడు సల్మాన్ బోరున ఏడ్చేశాడు. ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకుంటూ... '' మనం హీ మ్యాన్ ను కోల్పోయాం. ఆయనకంటే గొప్ప నటుడు లేడు అనుకుంటున్న. మిస్ యూ ధర్మేంద్ర.. నా పుట్టిన రోజు నాడే మీరు ఈ లోకాన్ని వదిలి వెళ్ళడం మరింత బాధ కలిగించింది..'' అంటూ తీవ్ర భావోద్వేగా నికి గురయ్యారు. కాగా కండల వీరున్ని బిగ్ షోలో సరదాగ నవ్వుతూ.. కొప్పడ టమో చూసాం గాని.. ఇలా చిన్న పిల్లోడి మాదిరిగా కన్నీళ్లు పెట్టుకోవడం ఎన్నడూ చూడలేదంటూ సల్మాన్ అభిమానులు కూడా వర్రీ అవుతున్నారు.

## సినిమా

# సీక్వెల్ ఇక రాకపోవచ్చు !

కొన్ని సినిమాలు రిలీజ్ అయిన వెంటనే మేకర్స్ 'హిట్' అని ఘనంగా ప్రకటిస్తారు. కలెక్షన్స్ పోస్టర్లు కూడా విడుదల చేస్తారు. అభిమానులు కూడా 'మా హీరో హిట్ కొట్టేశాడు!' అని హడావుడి చేస్తారు.కానీ కొన్నిరోజుల తర్వాత నిజమైన ఫలితం వెలికి వస్తుంది. ఇప్పుడు విజయ్ దేవరకొండ విషయం



లోనూ ఈ పరిస్థితే ఎదురవుతున్నట్లు కనిపిస్తోంది. పరిస్థితి ఏమిటంటే: 'పెళ్లి చూపులు', 'అర్జున్ రెడ్డి', 'గీతగోవిందం' వంటి హిట్స్ ఇచ్చిన విజయ్ దేవరకొండ టాలీవుడ్‌లో క్రేజీ హీరోగా గుర్తింపు తెచ్చుకు న్నాడు. కానీ తరువాత చేసిన సినిమాల్లో ఒకటి కూడా బాక్సాఫీస్ వద్ద బాగా రన్ కాలేదు. యాక్టింగ్ పరంగా విజయ్‌కు కొరిక ఏమీ లేరు, కానీ సినిమాల్లో సరైన కంటెంట్ లేక పోవడం వల్ల చాలా మంది ప్రాజెక్టస్ ఫ్లాప్ అయ్యాయి. ఈ ఏడాది విజయ్ నుంచి వచ్చిన చిత్రం 'కింగ్డమ్', మే చివరలో థియేటర్లలో విడుదలైంది. విడు దల రోజు రష్మిక ఫ్యాన్స్ కోసం పోస్టు పెట్టి 'విజయ్ హిట్ కొట్టే శాడు' అని చెప్పారు. తొలిరోజు ప్రేక్షకులు కూడా 'బాగుంది' అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ రెండో రోజు నుండి యావరేజ్ టాక్ రావడం మొద లైంది.ఈ సినిమాకు రూ.130 కోట్ల బడ్జెట్ పెట్టారు. రెండు భాగాలుగా తీసుకునే ప్లాన్ తొలి భాగం పెట్టిన బడ్జెట్‌కు సరిపడా వసూళ్లను రాబట్ట లేదు. ఫలితంగా సీక్వెల్ ప్రాజెక్ట్ పక్కన పెట్టబడిందని సమాచారం.ప్రస్తుతం విజయ్ దేవరకొండ దిల్ రాజు నిర్మాణంలో 'రౌడీ జనార్ధన్' సినిమాలో, అలాగే రాహుల్ సంక్రిత్యాన్ దర్శక త్వంలో ఓ పీరియాడిక్ మూవీ చేస్తూ బిజీగా ఉన్నాడు.

# ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోన్న షాలిని పాండే హాట్ ఫొటోలు



తొలి సినిమా తోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారి పోయింది.అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయ కత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి తోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది. ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొన సాగించలేకపోయింది.అర్జున్ రెడ్డి తర్వాత కీర్తి సురేష్ ప్రధానపా త్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశిం చినంతగా క్రేజ్ రాలేదు. ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే తో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.

# ఉస్తాద్.. స్టెప్పేస్తే..



'ఉస్తాద్ భగత్ సింగ్'గా పవన్ కల్యాణ్ తన స్టెప్పులతో భూకంపం పుట్టిస్తారంటున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేప థ్యంలోనే పాటలతో ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమ య్యారు. దీనిలో భాగంగా ఈ చిత్ర తొలి పాట ప్రోమోను ఈ నెల 9న విడుదల చేయనున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈమేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. అందులో పవన్ స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకు న్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యమం దించగా.. విశాల్ దద్లాని ఆలపించారు. పూర్తి పాటను ఈనెల మూడో వారం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# సినిమా చూసి ఎవరూ మారరు




శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బింధు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న దండోరా చిత్రం డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర దర్శకుడు మురళీకాంత్ ప్రమోషన్స్‌లో వేగం పెంచారు. తాజాగా ఈ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినిమా చూసి ఎవరో మారిపోతా రని నేను నమ్మను. ఒక అనుభవాన్ని చెప్పటమే సినిమా. అమెరికాలో ఉన్న వాడికి ఊర్లల్లో ఏం జరుగుతుందో తెలిసే అవకాశం ఉండదు.. అలాగే హైద రాబాద్‌లోనే పుట్టి పెరిగినోడికి ఊర్లలో ఫంక్షన్స్ ఎలా జరుగుతాయనేది కూడా తెలిసి ఉండదు.. ఈ లైఫ్ స్టైల్‌ను వాళ్ల ఎక్స్‌పీరియెన్స్‌లో ఫేస్ చేయకపోవచ్చు. ఈ సినిమాను థియేటర్‌లోకి వచ్చి చూసినప్పుడు 'ఓహో ఊరు ఇలా ఉంటుందా? ' అనే చిన్న ఎక్స్‌పీరియెన్స్ కచ్చితంగా వస్తుంది. అలా ప్రతీ అభిమాని ఒక కొత్త విషయం తెలుసుకుంటే చాలు అని దర్శకుడు మురళీకాంత్ చెప్పు కొచ్చారు.

# ఆ రెండూ బాగా కుదిరాయి



శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఈషా'. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ ఈ చిత్రాన్ని ఈనెల 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్, త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేవీల్ దామోదర ప్రసాద్ సమర్ప ణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. శనివారం సమర్పకుడు దామోదర ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ,'ఈ సినిమాని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ప్రతీది తనే దగ్గరుండి చూసుకు న్నారు. ఈ సినిమాను బాగా తెరకె క్కించాడు. నేను పోస్ట్ ప్రొడక్షన్ టైమ్‌లో రెండు, మూడు సార్లు చూశాను. చాలా బాగుంది. ప్రేక్షకు లకు తప్పకుండా కనెక్ట్ అవుతుందనే నమ్మకం కలిగింది. హర్రర్ థ్రిల్లర్ మూవీస్‌లో డ్రామా ఎక్కువగా ఉంటుంది. సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటాం. ఈ సినిమాలోనూ సినిమాటిక్ లిబర్టీ ఉంటుంది. అయితే సినిమా చివరకు వచ్చేసరికి ఒక పర్సనల్ ఫీల్ కలుగుతుంది. ఈ సినిమా చూసి థియేటర్స్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకులు ఒక రియ లిస్టిక్ ఫీల్‌తో బయటకు వస్తారు. హర్రర్ థ్రిల్లర్ మూవీస్‌కు విజువల్స్, సౌండింగ్ క్వాలిటీ బాగుండాలి. ఈ సినిమాలో ఆ రెండూ బాగా కుదిరాయి. శ్రేయా ఘోషల్, శంకర్ మహదే వన్ పాడిన రెండు పాటలు ఆకట్టు కుంటాయి' అని అన్నారు.

# వెంకీమామతో నేషనల్ క్రష్ రొమాన్స్?



సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాతో విక్టరీ వెంకటేశ్ ఇండస్ట్రీ హిట్ కొట్టాడు. ప్రస్తుతం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేస్తున్నాడు. *వఅ** 77' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ కథ – మాటలు అందించారు. ఇవి రెండూ మంచి విజయం సాధించాయి. చాలా ఏళ్ల తర్వాత వీరిద్దరు కలిసి సినిమా చేస్తుండటంతో మంచి క్రేజ్ ఏర్పడింది. ఈసారి ఎలాంటి సినిమాతో వస్తారో అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు.. మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తోన్న మన శంకర వరప్రసాద్‌గారు చిత్రంలో వెంకటేశ్ అతిథి పాత్రలో చేస్తున్నారు. ఇద్దరు అగ్ర హీరోలు కలిసి నటిస్తుండటంతో ఈ చిత్రంపైనా అభిమానులు అంచనాలు పెట్టుకున్నారు. వినిపిస్తు న్నాయి. త్రివిక్రమ్‌తో వెంకటేశ్.. విశ్వక్‌సేన్‌తో అనుదీప్ సినిమాలు పూర్తయిన వెంటనే.. వీరి కాంబో మొదలు కానున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా నటిస్తుందని సమాచారం. ఇప్పటికే రష్మికకు అనుదీప్ స్టోరీ వినిపించారని.. ఆమె కూడా సానుకూ లంగా స్పందిం చిందని తెలుస్తోంది. ఇందులో ఎంతవరకు నిజముందో తెలియాలి అంటే అధికా రిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి.

# హోటల్ గదిలో నేను ఆత్మను చూశాను



'ఉప్పెనబీ మూవీతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ రేంజ్‌కి మారి పోయిన కృతి శెట్టి గురించి మనం ఎంత చెప్పినా తక్కువే. ఫస్ట్ మూవీతోనే తెలుగు ప్రేక్షకుల మనసుల్ని కొల్లగొట్టేసింది. దీంతో ఈ భామ గ్రాఫ్ చేంజ్ అయిపో తుంది అని అందరూ అనుకున్నారు. అయితే అవకాశాలు బానే వచ్చిన ప్పటికీ ఆ సినిమాలు అంతగా మెప్పించలేక పోయాయి. దీంతో ఈ భామ రేంజ్ ఒక్కసారిగా కిందకు పడిపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది 'వా వాతియార్' సినిమాలో యాక్ట్ చేస్తుంది. ఇక ఇందులో కార్తి హీరోగా నటిస్తున్నాడు. నలన్ కుమారస్వామి దర్శక త్వంలో రాబోతున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన ఈ చిన్నది వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ అక్కడ తన గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో కృతి శెట్టి తనకు జరిగిన ఓ వింత అనుభవం గురించి షేర్ చేసింది. ఆమె మాట్లాడుతూ.. '''కార్తీ వా వాతియర్ (అన్న గారు వస్తారు) షూటింగ్ స్టార్ట్ కావడానికి ముందు రోజు రాత్రి మా అమ్మతో కలిసి ఓ హోటల్ గదిలో ఉన్నాను. అప్పుడు అక్కడే ఓ ఆత్మను చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద సౌండ్ వచ్చింది. ఆ తర్వాత ఆత్మ కనిపించలేదు. మరి అది నాకు సాయం చేయడానికి వచ్చిందో లేదా నేను చేస్తున్న ప్రాక్టీస్ వల్ల వచ్చిందో తెలియదు. నాకు ముందు నుంచి ఆత్మలపై నమ్మకం ఉంది. నేను తుళు జాతికి చెందిన అమ్మాయిని. మా పూర్వీకులను దేవత లుగా పూజిస్తాం. వాళ్లు మమ్మల్ని ఎప్పుడు కాపాడు తుంటారు'' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

# సినిమా

# జపాన్ అభిమానుల కోరిక నెరవేరింది




ప్రభాస్ కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' రెండు భాగాల్ని కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో రూపొందించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఇండియాలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఈ నెల 12న జపాన్ ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే జపాన్‌లో సందడి చేస్తూ.. అక్కడి అభిమానులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు ప్రభాస్. ఈ సందర్భంగా జపాన్ అభిమానుల కోరిక ఇప్పుడు నెరవేరిందంటూ ఆయనకు ఓ లేఖ రాశారు రాజమౌళి. దీన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు ప్రభాస్. ''జపాన్‌లో అభిమానులకు నువ్వంటే ఎంత ఇష్టమో ఇప్పటికే నీకు అర్థమై ఉంటుంది. నీకు వారి అభిమానం చూసి ఆనందబాష్పాలు వస్తాయని నాకు తెలుసు. నేను జపాన్‌కి నాలుగు సార్లు వెళ్లాను. వెళ్లిన ప్రతిసారీ అందరూ నన్ను 'ప్రభాస్ ఎప్పుడు వస్తారు?' అని ఒక్కటే ప్రశ్న అడిగేవారు. ఇన్ని రోజులకు నా బాహుబలి అక్కడ సందడి చేస్తున్నాడు. జపాన్‌లోని మా అభిమానుందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నా'' అంటూ ఆ లేఖలో రాసుకొచ్చారు రాజమౌళి. ప్రస్తుతం ఈ లెటర్ సోషల్ మీడియాలో సందడి చేస్తుంది.

# పవర్ లిఫ్టింగ్‌లో మెడల్స్ సాధించిన నటి ప్రగతి




క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ప్రగతి. కొంత కాలం సినిమాలకు విరామం ప్రకటించిన ఆమె జిమ్‌లో కసరత్తులు చేస్తూ కనిపించారు. ముఖ్యంగా పవర్ లిఫ్టింగ్ సాధన చేయడమే కాదు, దేశ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలోనూ అదరగొట్టారు. టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాజా గేమ్స్‌లో ఓవరాల్‌గా సిల్వర్ మెడల్ సాధించగా, డెడ్ లిఫ్ట్‌నకు గోల్డ్ మెడల్ దక్కింది. ఇక బెంచ్, స్క్వాట్ లిఫ్టింగ్‌లో మరో రెండు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు ప్రగతి తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆమెను అభినందిస్తూ పలువురు శుభాకాంక్షలు చెబుతున్నారు. 49ఏళ్ల ప్రగతి వెండితెరపై ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో మెరిశారు. భార్యగా, తల్లిగా, సోదరిగా ఎన్నో చిత్రాల్లో సహాయపాత్రల్లో మెప్పించారు. ఏపీలోని నెల్లూరు జిల్లా ఉలవపాడులో జన్మించిన ఆమె డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. తమిళ దర్శకుడు కె.భాగ్యరాజా 'వీట్ల విశేషంగా' చిత్రంలో హీరోయిన్ అవకాశం అందుకున్నారు. ఆ తర్వాత తమిళ, మలయాళ చిత్రాల్లో నటించి మెప్పించారు. ఇక తెలుగు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రాణించారు. నటనతో పాటు ఫిట్‌నెస్‌కూ ప్రగతి ప్రాధాన్యమిచ్చేవారు. జిమ్‌లో కసరత్తులు చేయడం మొదలు పెట్టిన ఆమె, నెమ్మదిగా పవర్ లిఫ్టింగ్‌వైపు వెళ్లారు. ఈ ఏడాది హైదరాబాద్ జిల్లా స్థాయి, తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ గెల్చుకున్న ప్రగతి, కేరళలో జరిగిన నేషనల్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లోనూ బంగారు పతకం సొంతం చేసుకున్నారు. 2023లో పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించిన ప్రగతి.. గత రెండేళ్లుగా హైదరాబాద్, తెలంగాణ, ఏపీతో పాటు జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్‌లో వరుసగా గోల్డ్ మెడల్స్ గెల్చుకుంటూ సత్తా చాటారు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో మెరిశారు.

# 'అఖండ 2' వాయిదా.. 'ది రాజాసాబ్'పై రూమర్స్.. స్పందించిన నిర్మాత

బాలకృష్ణ హీరోగా నటించిన 'అఖండ 2' విడుదల చివరి క్షణంలో వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితి తనను బాధించిందంటూ నిర్మాత విశ్వ ప్రసాద్ తాజాగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తాను నిర్మిస్తున్న 'ది రాజాసాబ్' (The Rajasaab) రిలీజ్‌పై వచ్చిన రూమర్స్‌పైనా ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. పవర్ లిఫ్టింగ్‌లో నాలుగు మెడల్స్ సాధించిన నటి ప్రగతి ''విడుదలకు సిద్ధమైన సినిమాలు కొన్ని గంటల ముందు వాయిదా పడుతుండటం దురదృష్టకరం. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాలి. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మా తలు, సాంకేతిక నిపుణులు.. ఇలా ఎంతోమందిపై అది ప్రభా వం చూపుతుంది. థర్డ్ పార్టీలు చివరి క్షణంలో సినిమా విడుదలకు అంతరాయం కలిగించకుండా చట్టపరమైన మార్గదర్శకాలు రూపొందించడం చాలా ముఖ్యం. 'ది రాజాసాబ్' రిలీజ్‌పై రూమర్స్ వచ్చాయి. ఈ సినిమా కోసం సేకరించిన పెట్టుబడులను మేం క్లియర్ చేశాం. వడ్డీని కూడా త్వరలోనే చెల్లిస్తాం. 'అఖండ 2'తోపాటు డిసెంబరులో విడుదల కానున్న చిత్రాలు, 2026 సంక్రాంతికి రానున్న 'ది రాజాసాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి', 'జన నాయగన్', 'పరాశక్తి' తదితర సినిమాల కోసం ఎదురుచూస్తున్నా. అన్నీ విజయాలు అందుకోవాలని ఆశిస్తున్నా'' అని పేర్కొన్నారు. ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న చిత్రమే 'ది రాజాసాబ్'. ఈ మూవీ జనవరి 9న విడుదల కానుంది. బాలకృష్ణ హీరోగా బోయపాటి తెరకెక్కించిన 'అఖండ 2' ఈ నెల 5న విడుదల కావాల్సి ఉండగా.. ఆర్థిక పరమైన సమస్యల కారణంగా వాయిదా పడింది. ఈ సినిమాని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట–గోపి ఆచంట నిర్మించారు. త్వరలోనే మరో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



# మలయాళ దర్శకుడితో సూర్య మూవీ.. ప్రారంభోత్సవ ఫొటోలు వైరల్

ఇప్పటికే రెండు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న సూర్య మరో సినిమాని పట్టాలెక్కించారు. #సూర్య47 వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ డైరెక్షన్‌లో సూర్య నటించనుండటం విశేషం. ఈ సినిమాలో నజ్రియా (Naz-riya Nazim) హీరోయిన్. 'ప్రేమలు' ఫేమ్ నస్లేన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. 'రోమాంచమ్'తో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని సొంతం చేసుకున్న జీతూ మాధవన్.. గతేడాది 'ఆవేశం'తో మరో హిట్ అందుకున్నారు. దీంతో, ఈ కొత్త మూవీపై సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం సూర్య నటిస్తున్న 'కరప్పు' విడుదలకు సిద్ధమవుతోంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో త్రిష హీరోయిన్. మరోవైపు, తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య నటిస్తున్నారు. ఇది సూర్యకు 46వ సినిమా.



# మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాలి: దగ్గుబాటి రానా

మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాల్సిందేనని నటుడు రానా దగ్గుబాటి అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందని పేర్కొన్నారు. ముంబయిలో ఒక ఈవెంట్‌లో ఎదురైన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రొడక్ట్ క్వాలిటీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే దేనికైనా తాను ప్రచారం చేస్తానని మరో ప్రశ్నకు బదులిచ్చారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ప్రముఖులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. అందులో రానా కూడా ఉన్నారు. సీఐడీ సిట్ విచారణకు ఆయన నవంబరులో హాజరయ్యారు. చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్నాకే ప్రచారం చేసినట్లు విచారణ అనంతరం మీడియాకు తెలిపారు. ఈ పరిణామాలనుద్దేశించి ముంబయి ఈవెంట్‌లో ప్రశ్నించగా.. రానా రియాక్ట్ అయ్యారు. నిర్మాతగానూ రానా బిజీగా ఉన్నారు. దుల్కర్ సల్మాన్ హీరోగా ఆయన నిర్మించిన 'కాంత' నవంబరులో విడుదలైంది. అందులో ఓ కీలక పాత్ర కూడా పోషించారు. మరోవైపు, శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న 'పరాశక్తి'లో కీలక రోల్ ప్లే చేశారు. ఈ మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# ఆమిర్- లోకేశ్ మూవీ రద్దు అయినట్లు రూమర్స్.. స్పందించిన నటుడు

బాలీవుడ్ హీరో ఆమిర్‌ఖాన్ కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో ఓ సినిమా ఖరారైన సంగతి తెలిసిందే. కానీ, ఈ కాంబోలో సినిమా రద్దు అయినట్లు ఇటీవల రూమర్స్ వచ్చాయి. అదే కథను మరో నటుడితో తెరకెక్కించేందుకు లోకేశ్ సన్నాహాలు చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో వాటిపై ఆమిర్ స్పందించారు. తన తదుపరి సినిమా లోకేశ్‌తోనే అని స్పష్టం చేశారు. లోకేశ్ ఇటీవల తనతో ఫోన్‌లో మాట్లాడారని, త్వరలో ముంబయి వచ్చి పూర్తి స్క్రిప్ట్ వినిపిస్తానని చెప్పారని తెలిపారు. ఏడాదికో సినిమా చేసేందుకు ప్రయత్నిస్తున్నానని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అందుకే.. సమంత పక్కన కూర్చోవాలంటే సిగ్గేసింది: శోభారాజు తన వ్యక్తిగత జీవితంపై ఎదురైన ప్రశ్నలపైనా ఆమిర్ రియాక్ట్ అయ్యారు. తన మాజీ భార్యలు రీనా, కిరణ్ రావులను కొనియాడారు. వారిద్దరూ మంచి వ్యక్తులని, తామంతా ఒకే కుటుంబంలా ఉంటామని పేర్కొన్నారు. తాను 60 ఏళ్ల వయసులో మళ్లీ ప్రేమలో పడతానని అనుకోలేదని, అలాంటి పరిస్థితుల్లో గౌరీ స్ప్రాట్ లాంటి వ్యక్తి పరిచయమవ్వడం అదృష్టమన్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ 'కూలీ'లో ఆమిర్ నటించిన విషయం విదితమే. రజనీకాంత్– కమల్‌హాసన్‌లతో లోకేశ్ మల్టీస్టారర్ ప్లాన్ చేసినట్లూ వార్తలొచ్చాయి. మరోవైపు, 'ఖైదీ 2'ని ఎప్పుడో ప్రకటించారు. దీంతో, 'కూలీ' తర్వాత లోకేశ్ ఏ సినిమాని తెరకెక్కిస్తారోనన్న ప్రశ్నకు తాజాగా సమాధానం లభించింది. ఆమిర్‌తో సినిమా పవర్‌ఫుల్ యాక్షన్‌తో ఉంటుం దని లోకేశ్ కొన్ని నెలల క్రితం తెలిపారు. అది కొన్నాళ్ల క్రితమే రాసిన కథ అని చెప్పారు. నటుడిగానూ లోకేశ్ ప్రస్తుతం బిజీగా ఉన్నారు. ఆయన హీరోగా తెరకెక్కుతున్న తొలి చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. ఈ చిత్రానికి అరుణ్ మాథేశ్వరన్ దర్శకుడు.



# 'వన్ కంట్రీ - మెనీ సినిమాస్'.. గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ జరగనుంది. సినీ రంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తెలంగాణను మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం.. ఈ నెల 9న జరిగే సదస్సులో 'వన్ కంట్రీ – మెనీ సినిమాస్' పేరుతో ప్యానల్ డిస్కషన్స్ చేయాలని నిర్ణయించింది. ఈ చర్చలో ప్రముఖ దర్శకుడు సుకుమార్‌తో పాటు బాలీవుడ్ నటీనటులు జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ దంపతులు, అర్జున్ కపూర్, అనిరుధ్ రాయ్, పార్వతీ గోయెల్, అసిఫ్ అలీ, ప్రియదర్శన్‌లు పాల్గొంటారు. పలువురు నిర్మాతలు, దర్శకులు, ఓటీటీ సంస్థల ప్రతినిధులు, ఇతర సినీ ప్రముఖులు హాజరై తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుంటారు. ఫిల్మ్ ఇన్ తెలంగాణ పేరుతో సినిమాల నిర్మాణం, చిత్రీకరణ లొకేషన్లు సహా సదుపాయల కల్పనపై చర్చించనున్నారు.



# గ్లోబల్ ఫ్యూచర్ తెలంగాణ

**మొదటి పేజీ తరవాత..**



కోసం రోడ్ మ్యాప్ పొందించబోతున్నామని వివరించారు. ఇందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందామని తెలిపారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. 2014లో సోనియా గాంధీ, ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పాటు కల సాకారమైంది. భారతదేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం. దేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి మనమేం సాధించగమో చెప్పాలని నిపుణులను కోరినట్టు సీఎం వివరించారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్–2047 దార్శనికతకు బీజం పడిందని తెలిపారు.

మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం... ప్రజల మద్దతు కోరుతామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామని పేర్కొన్నారు. అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నాం. ఈ విజన్ రూపొందించడంలో సహాయపడిన వారందరికీ ధన్యవాదాలు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నాం. వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు. ఈ సమ్మిట్ లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం తెలిపారు. ఇక్కడ మంచి సానుకూల వాతావరణం ఉందని తెలిపారు. అందువల్ల 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. దేశంలో తెలంగాణ దాదాపు 2.9% జనాభా కలిగి ఉంది. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి భారతదేశ జీడీపీలో 10% వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం... ఇలా తెలంగాణను స్పష్టమైన 3 భాగాలుగా విభజించామని చెప్పారు. మూడు భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం. ఇందుకోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ నిర్దేశించాం. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్) అనే విభాగాలుగా విభజించాం. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్–డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి ప్రస్తావించదలచుకున్నా. గ్వాంగ్‌డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ప్రావిన్స్‌కైనా అతిపెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించారు. తెలంగాణలో కూడా మేము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నాం. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి మేమెంతో ప్రేరణ పొందాం. ఇప్పుడు మేం ఆ దేశాలతో పోటీ పడాలనుకుంటున్నాం. మా ఈ తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి, మాకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ మీఅందరినీ ఆహ్వానించాం. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు... కానీ ఆ విజన్ ను సాధించగలం. ఈ విషయంలో మా టీమ్ కు నేను చెప్పే దొక్కటే. " కష్టంగా ఉంటే, వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తా. ఇవాళ నేను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నా. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక.. ఇవాళ మీరందరూ మాతో చేరారు. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆకాంక్షించారు. అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# వికసిత్ భారత్ దిశగా తెలంగాణ అడుగులు

- నిర్ణీత లక్ష్యాలతో తెలంగాణ ముందుకెళ్తోంది
- మహిళా రైతులను, సంఘాలను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నాం

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరణ నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకొని తెలంగాణ రాష్ట్రం ముందుకెళ్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలన్నదే లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినీనటుడు నాగార్జున తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ.. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు. " బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చాం. వికసిత్ భారత్ దిశగా వేగంగా తెలంగాణ అడుగులు వేస్తోంది. మాది.. స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం. ఆవిష్కరణల్లో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నాం, విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. అన్ని రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం'' అని గవర్నర్ పేర్కొన్నారు.

# ఇది తెలంగాణ ప్రజల పత్రం

**మొదటి పేజీ తరవాత..**

గుర్తింపు అని అన్నారు. తాము అతిథిని చూసి చిరునవ్వు చిందించడం మాత్రమే కాదు వేడి వేడి బిర్యానీ, ఖుబానీ కా మీఠా, మరచిపోలేని రుచుల విందు పెట్టడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. అదే ఆత్మీయత ఈరోజు మనందరినీ ఇక్కడికి తీసుకువచ్చింది అన్నారు. పెద్ద, ధైర్యవంతమైన, కొత్త ప్రపంచంలో భాగస్వాములు కావడానికి వచ్చిన అందరికీ డిప్యూటీ సీఎం హృదయపూర్వక ఆహ్వానం పలికారు. తెలంగాణకు ఆశయాల కొరత ఎప్పుడూ లేదు. కానీ ఎంతో కాలంగా ప్రజల శక్తిని, వారి ఆశలను, సామర్థ్యాన్ని ఒకే దారిలో నడిపించే సమగ్ర దృష్టి మాత్రమే కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ సమగ్ర డాక్యుమెంటును ఆవిష్కరిస్తున్నామని తెలిపారు.



ఒక సంవత్సరం కోసం కాదు, ఒక ఎన్నికల కాలం కోసం కాదు, 2047 వరకూ ఉన్న దీర్ఘకాల లక్ష్యంతో నిర్మించిన విజన్ ఇది అన్నారు. తమ విజన్ నాలుగు స్తంభాలపై నిలబడి ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. అందులో మొదటిది $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఇది కేవలం నినాదం కాదనీ, రంగాలవారీగా, జిల్లాల వారీగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అని విశదీకరించారు. సమగ్ర అభివృద్ధిపై అచంచల కట్టుబాటు, సస్టైనబిలిటీనీ ఆవిష్కరణాత్మకంగా సహకారం చేయడం అన్నారు. 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఇది సంఖ్య కాదు,ఇది తెలంగాణ వాస్తవాన్ని మార్చే శక్తి అని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలకు, ప్రతి ఆవిష్కరణకు, ప్రతి గ్రీన్ ఇనిషియేటివ్‌కు కావాల్సిన ఆర్థిక బలం, ఇది మూలధనంపై నమ్మకం మాత్రమే కాదు సృజనాత్మకత, సామర్థ్యం, ధైర్యంపై. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడి అన్ని డిప్యూటీ సీఎం వివరించారు.

## కేంద్రం పారదర్శకత వల్లే పెట్టుబడులు

- పెరిగిన మెట్రో రైల్ నెట్‌వర్క్
- సెల్‌ఫోన్ల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం రెండో స్థానం
- గ్లోబల్ కంపెనీలకు డెస్టినేషన్ హబ్‌గా భారత్
- కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**



దశాబ్ద కాలంగా భారత్‌కు విదేశీ పెట్టుబడులు భారీగా పెరిగాయని కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం పాటిస్తున్న పారదర్శకత, జవాబుదారీతనం వల్లే పెట్టుబడులు పెరిగాయన్నారు. ప్రపంచ కంపెనీలకు వేదికగా భారత్ మారిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. "సెల్‌ఫోన్ల ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం రెండో స్థానంలో ఉంది. గత దశాబ్దకాలంగా భారత్‌లో ఎన్‌హెచ్‌ల నిర్మాణం 70శాతం పెరిగింది. పదేళ్ల క్రితం 240కి.మీ ఉన్న మెట్రో రైల్ నెట్‌వర్క్ ఇప్పుడు 1013 కి.మీకి పెరిగింది'' అని పేర్కొన్నారు.

## తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యం

- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- గ్లోబల్ సమ్మిట్‌లో పర్యాటక శాఖ స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**



తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ పర్యాటక రంగాన్ని సరికొత్తగా ప్రపంచానికి పరిచయం చేస్తామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను సోమవారం జూపల్లి ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రతినిధులను ఆకర్షించేలా తెలంగాణ పర్యాటక అందాలు, చారిత్రక ప్రదేశాల ఛాయచిత్రాలను డిజిటల్ స్క్రీన్‌లో (కాగితపు రహిత– పేపర్ లెస్) పర్యాటక శాఖ ప్రదర్శించింది. రాష్టంలో ఎక్కడెక్కడ ఏయే పర్యాటక ప్రాంతాలున్నాయో తెలుసుకునేలా టచ్ కియోస్క్ ను ఏర్పాటు చేశారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన మీ జ్ఞానాన్ని పరీక్షించుకోండి. అద్భుతమైన బహుమతులను గెలుచుకోండి! అని మంత్రి వ్యాఖ్యానించారు. నూతన పర్యాటక విధానం 2025–2030తో పునరుత్తేజాన్ని ఇచ్చిందని వివరించారు. నూతన పర్యాటక పాలసీపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. త్వరలోనే పర్యాటక రంగం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ట్రంప్‌మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు

తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు.

***తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధం: సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్***

ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.


***రూ.25వేల కోట్లతో గ్రీన్ డేటా సెంటర్ కరణ్ అదానీ***


తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. " గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోంది. డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. దేశంలో తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూవీలను సైన్యానికి అందిస్తాం. ప్రపంచమార్కెట్‌లోనూ విక్రయిస్తాం. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. రూ.4వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నాం. రాష్ట్రంలో జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.2వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసింది'' అని కరణ్ అదానీ పేర్కొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ

**కైలాస్ సత్యార్థి**

తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి అన్నారు. 20 లక్షల మంది రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా ఈ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్‌రెడ్డి పాలన నడుస్తోందని కితాబిచ్చారు.





## ఫ్యూచర్ సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు ఒప్పందం

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 'వన్యప్రాణులకు సేవ' అనే నినాదంలో వంతారా పని చేస్తోంది. రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ దీనిని నిర్వహిస్తున్నారు.

## పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం

**మంత్రి శ్రీధర్‌బాబు**



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు రెండేళ్లు పూర్తయిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఉత్పత్తి, నిర్మాణ రంగాల్లో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. "అనేక విభాగాల్లో తెలంగాణ దూసుకెళ్తోంది. మౌలిక వసతుల కల్పనలో మనమే ముందున్నాం. వచ్చే పదేళ్లపాటు త్వరగా అభివృద్ధి చెందాలనే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలోనే తొలిసారిగా ఏఐ విలేజ్ నిర్మిస్తున్నాం. స్పష్టమైన లక్ష్యంతో.. ధైర్యంగా, వేగంగా అడుగులు వేస్తున్నాం. క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. మాకు విజన్ ఉంది. తగిన ప్రణాళిక ఉంది'' అని శ్రీధర్‌బాబు అన్నారు.



## బెంగళూరుతో హైదరాబాద్ పోటీ

**డీకే శివకుమార్**

అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీపడుతోందని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలూ ప్రపంచంతో పోటీ పడుతున్నాయన్నారు. ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. తర్వాత తరానికి ఏం కావాలో ఈ ప్రభుత్వం ఆలోచించిందని అన్నారు. తెలంగాణ, సౌత్ ఇండియా అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందన్నారు. "దేశ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం కలిగి ఉంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటా కలిగి ఉంది. కాలిఫోర్నియా వంటి నగరాల్లో 13 లక్షల భారత ఇంజినీర్లు పని చేస్తున్నారు'' అని శివకుమార్ తెలిపారు.

## ఏజీఐడీసీ, విన్ గ్రూప్ సంస్థలతో కీలక ఒప్పందాలు

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70 వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు.



విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి వాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వయంగా ఆయన కారు నడిపారు.

## ఐఏఎస్ ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. దాన్ని ఆమె క్యాట్‌లో సవాల్ చేశారు. దీంతో ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలు జారీచేసింది. ఆ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలి తరఫు న్యాయవాదికి ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది.

## గ్రామకంఠ భూములను ప్రైవేటీకరించొద్దు

- తక్షణమే లీజు ఒప్పందాన్ని రద్దు చేయాలి
- సీపీఐ (ఎం) డిమాండ్

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 12వేల గ్రామ పంచాయితీలకు చెందిన గ్రామకంఠం భూములను 30 ఏళ్ళ పాటు ఐవోఆర్‌ఏ ఎకోలాజికల్ సొల్యూషన్ ప్రయివేటు సంస్థకు అప్పజెప్పడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్తిర◌ేకించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. పాలక మండళ్ళు లేని సమయంలో అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వం నిరభ్యంతర పత్రాలను తీసుకోవాలనడం అప్రజాస్వామికమని తెలిపారు. వేలాది కోట్ల ఆస్తులను ఒకే ప్రయివేటు సంస్థకు కట్టబెట్టడం వెనుక భారీ కుంభకోణం వున్నట్లు సందేహాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగంలోని 73వ సవరణ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. అందువల్ల తక్షణమే దాన్నివిరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, హరిత సౌభాగ్యం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రంలోని గ్రామకంఠం భూములను ఢిల్లీకి చెందిన ఒక ప్రయివేటు కంపెనీకి కట్టబెడితే గ్రామపంచాయితీలు తమ హక్కులు కోల్పోతాయి. గ్రామాలకు రావాల్సిన ఆదాయం కోల్పోతుంది. దీని వల్ల భవిష్యత్ తరాల కోసం ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, స్మశానవాటికలు, పేదల పునరావాసం, తదితర ప్రజా అవసరాలకు భూములు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూముల విలువ ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకుని, గ్రామ పంచాయితీలకే పూర్తి హక్కులను ఉండేలా చూడాలని వెస్లీ ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.

## డాక్టర్ వీఎస్వీకే శాస్త్రి మరణం గిరిజనోద్యమానికి తీరనిలోటు

**తెలంగాణ గిరిజన సంఘం నివాళి**

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

దశాబ్దాల పాటు గిరిజన తెగల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సేవలందించడంతో పాటు గిరిజనుల స్థితిగతులపై అనేక విలువైన పుస్తకాలు రాసిన గొప్ప సామాజికవేత్త డాక్టర్ వీఎస్వీకే శాస్త్రి అకాల మరణం గిరిజన ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ అన్నారు. సోమవారం హైదరాబాదులోని మెహిదీపట్నం,టోలిచౌకిలోని ఆయన భౌతికాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాం నాయక్ మాట్లాడుతూ 1975 నుండి ఆదిలాబాద్, భద్రాచలం, మన్ననూర్ ఐటీడీఏలలో అధికారిగా పనిచేస్తూ1990 లో గిరిజన సంక్షేమ శాఖ సాంస్కృతిక,అధ్యయన సంస్థ డైరెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేశారని అన్నారు. దశాబ్దాల పాటు గిరిజనుల్లో పనిచేస్తూ వారి జీవన విధానం, సామాజిక, ఆర్థిక,సాంస్కృతిక రంగాల్లో లోతైన అధ్యయనం చేసిన గొప్ప సామాజిక వేత్త శాస్త్రిని కొనియాడారు. గోండులు, కోలాం, కోయ, చెంచు, లంబాడి గిరిజనుల చరిత్ర పై అనేక వ్యాసాలు, పుస్తకాలు రాసి గిరిజనుల్లో చైతన్యం నింపిన గొప్ప మానవతావాదని అన్నారు. గిరిజన సంఘానికి గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రం నుంచి అనేక సూచనలు, సలహాలు ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో జరిగిన సదస్సులు, సెమినార్లలో పాల్గొని సేవలందించారని గుర్తుచేశారు. అలాంటి గొప్ప సామాజికవేత్త కలం, గళం ఆగిపోవడం గిరిజన ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. శాస్త్రి ఆలోచనలు, స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ గిరిజన సంఘం శాయశక్తులా కృషి చేస్తుందని తెలిపారు.

## గురుకుల ఉపాధ్యాయులను మనుషులుగా గుర్తించాలి

**సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి**

**టీఎస్‌యూటీఎఫ్**

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై మోపిన బోధనేతర పనుల అదనపు భారాన్ని తగ్గించాలని, ఉపాధ్యాయులను మనుషులుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టిఎస్ యుటిఎఫ్) డిమాండ్ చేసింది. సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో ప్రతిరోజూ ముగ్గురు ఉపాధ్యాయులు పాఠశాలలో రాత్రి బస చేయాలని, ఆదివారాలు, సెలవు రోజుల్లో నలుగురు ఉపాధ్యాయులు డ్యూటీ చేయాలని ఇచ్చిన ఆదేశాలు ఉపసంహరించాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ డిమాండ్ చేశారు.

ప్రతిరోజూ ముగ్గురు ఉపాధ్యాయులు రాత్రి బస చేయాలని, రాత్రి 11.00 గంటలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల కాపలా కోసం ఇద్దరు వాచ్మెన్లు ఉంటారు. ఒక ఉపాధ్యాయుడు కేర్ టేకర్ గా ఉంటారు. ఇప్పుడు ముగ్గురు ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీ వేయడం ద్వారా వారి స్థాయిని వాచ్మెన్ స్థాయికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సెలవు రోజుల్లో పని చేసిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ ఇవ్వడం లేదని, పదిహేను రోజులపాటు వరుసగా డ్యూటీలో ఉంటారని, వారంలో కనీసం రెండు రోజులు రాత్రి కాపలా ఉండాల్సివస్తుందని, వారు మరుసటి రోజు మధ్యాహ్నం వరకు విధుల్లో కొనసాగాల్సి ఉంటుందని తెలిపారు.

గురుకుల ఉపాధ్యాయులు రోబోలు కాదని, వారికీ కుటుంబాలు ఉన్నాయని, మానవ హక్కులు కూడా ఉంటాయని సొసైటీ అధికారులు గుర్తించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్పష్టం చేశారు. సొసైటీ కార్యదర్శిని కలిసి సమస్యలను వివరించే ప్రయత్నం చేద్దామంటే అవకాశమే ఇవ్వడం లేదన్నారు. ఉపాధ్యాయులకు అదనపు విధుల కేటాయింపు ఆదేశాలను తక్షణమే ఉపసంహరించాలని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. **RNI No.: TELTEL/2000/00272.** E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.